


బిల్‌గేట్స్ పర్యటనపై
జగన్ విష ప్రచారం

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



పారదర్శకంగా
ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తాం

ప్రచురణ : కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 364 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజీలు : 08 గురువారం 19-02-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

### ఇందాపూర్ డెయిరీతో

# హెరిటేజ్ చీకటి ఒప్పందం

**మేం కూడా లడ్డూపై చర్చిద్దామనే కోరుతున్నాం**

తిరుమల లడ్డూపై శాసనమండలిలో చర్చించాలన్న బొత్స సత్యనారాయణ

ఇందాపూర్, హెరిటేజ్‌పై చర్చించాల్సిందే అని డిమాండ్

వాస్తవాలను తేల్చడానికి చర్చకు రావాలన్న బొత్స

ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వంపై ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ తీవ్ర విమర్శలు గుప్పించారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వంపై ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ తీవ్ర విమర్శలు గుప్పించారు. మిగతా 2లో

### చైనా రోబోను మనదిగా చూపించి అవమానించారు..



చైనా మీడియా ఎగతాళి చేస్తోంది

ఏఐ ఇంపాక్ట్ సదస్సులో గల్గోటియాస్ వర్సిటీ స్టాల్ ఏర్పాటు

చైనా అభివృద్ధి చేసిన రోబోను తమదిగా పేర్కొంటూ స్టాల్‌లో ప్రదర్శన

కేంద్రం పీఆర్ స్టంట్స్ చేస్తోందని రాహుల్ గాంధీ ఆగ్రహం

చైనా అభివృద్ధి చేసిన రోబోను మనదిగా చూపించారని ఆగ్రహం మిగతా 2లో

## సాక్షిలో రాసే విషయాలనే
# వైసీపీ నేతలు మాట్లాడుతుంటారు

**గంజాయికి అలవాటు పడే కులవర్ధన్ ఈ ఘాతుకం**

కల్తీ నెయ్యి అంశంపై చర్చకు సిద్ధం... ఆధారాలు ఉంటే అసెంబ్లీలో చర్చకు రండి: అనిత

రసాయనాలతో నెయ్యి తయారు చేశారని సిట్ రిపోర్ట్ ఇచ్చిందన్న అనిత

పింక్ డైమండ్ పేరుతో గతంలో సభా సమయం వృథా చేశారని మండిపాటు



తిరుమల లడ్డూలోని కల్తీ నెయ్యి వ్యవహారంపై సభలో చర్చించాలని వైసీపీ పట్టుబడుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హోం మంత్రి అనిత మాట్లాడుతూ మిగతా 2లో

### రాష్ట్రంలోని రైతు సోదరులకు శుభవార్త!



- నేటి నుంచే రాష్ట్రవ్యాప్తంగా శనగల కొనుగోళ్ల ప్రారంభం
- 94,500 మెట్రిక్ టన్నుల శనగల సేకరణకు నిర్ణయం
- రైతు సేవా కేంద్రాల ద్వారా పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ
- కొనుగోలు చేసిన 15 రోజుల్లోనే రైతు ఖాతాల్లోకి నగదు జమ

ఆంధ్రప్రదేశ్‌లోని శనగ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా 2025-26 రబీ సీజన్‌కు సంబంధించి శనగల కొనుగోలు ప్రక్రియను నేటి నుంచే రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభిస్తున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. మిగతా 2లో

### నా దుడ్లతోనే మ్యాచ్ చూస్తిని..

# నీవేమైనా ఇచ్చావా జగన్?

**బొత్స సత్యనారాయణ పట్టు కోల్పోయారు: నారా లోకేశ్**

**పుష్ప స్టైల్లో ఎక్స్ వేదికగా వైసీపీకి మంత్రి కౌంటర్**

**"ఫ్లైట్ టికెట్టూ నాదే! మ్యాచ్ టికెట్టూ నాదే!**

**నీ దుడ్లు ఏమైనా ఖర్చు చేస్తినా జగన్?"**

**ఎవరు పైచేయి సాధిస్తారో చూడాలి"**

కొలంబోలో జరిగిన భారత్-పాక్ క్రికెట్ మ్యాచ్ కు హాజరైన మంత్రి

ప్రభుత్వ సొమ్ముతో కొలంబో వెళ్లారన్న ప్రచారాన్ని ఖండించిన లోకేశ్

తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంపై మండలిలో చర్చకు పట్టుబట్టిన వైసీపీ

కొలంబోలో భారత్ - పాక్ జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ కు ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ హాజరైన విషయం తెలిసిందే. అయితే, ఈ పర్యటనకు మంత్రి లోకేశ్ ప్రభుత్వ నిధులు వాడారంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.

ఈ ఆరోపణలపై మంత్రి సెటైర్ వేశారు.

పుష్ప సినిమా స్టైల్లో జవాబిచ్చారు.

భారత్-పాక్ క్రికెట్ మ్యాచ్‌కు తాను ప్రభుత్వ ఖర్చుతో వెళ్లలేదని, సొంత డబ్బులతోనే వెళ్లానని స్పష్టం చేస్తూ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు.

వైసీపీ అనుకూల మీడియాలో వస్తున్న వార్తలను ఖండిస్తూ లోకేశ్ 'ఎక్స్' వేదికగా ఘాటు రిప్లై ఇచ్చారు."ఫ్లైట్ టికెట్టూ నాదే! మ్యాచ్ టికెట్టూ నాదే! నా దుడ్లతో నేను మ్యాచ్ చూస్తిని.. నీ దుడ్లు ఏమైనా ఖర్చు చేస్తినా జగన్?" అంటూ లోకేశ్ ఎద్దేవా చేశారు.

ప్రభుత్వ సొమ్ముతో విదేశీ ప్రయాణాలు చేశానన్న ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.



"శాసనమండలిలో ఉన్న వైసీపీ సభ్యులపై బొత్స సత్యనారాయణ పట్టు కోల్పోయారు. వైసీపీ నుంచి ఇద్దరు ఎమ్మెల్సీలు వేర్వేరుగా వాయిదా తీర్మానాలు ఇచ్చారు. ఒకరు లడ్డూ కల్తీపై చర్చించాలని, మరొకరు ఇందాపూర్ డెయిరీపై చర్చించాలని అడిగారు. ఈ ఇద్దరు ఎమ్మెల్సీల్లో ఎవరు పైచేయి సాధిస్తారో చూడాలి" అని వ్యాఖ్యానించారు.

కొలంబోలో భారత్ - పాక్ జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ కు ఆంధ్రప్రదేశ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ హాజరైన విషయం తెలిసిందే. అయితే, ఈ పర్యటనకు మంత్రి లోకేశ్ ప్రభుత్వ నిధులు వాడారంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ ఆరోపణలపై మిగతా 2లో

### ముక్కుపచ్చలారని పసిబిడ్డపై గంజాయి మత్తులో జరిగిన పైశాచికం ఇది



- మదనపల్లిలో బాలికపై జరిగిన అఘాయిత్యంపై వైఎస్ షర్మిల తీవ్ర విచారం
- గంజాయి మత్తులోనే ఈ దారుణం జరిగిందని ఆరోపణ
- డ్రగ్స్‌ను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శ
- గంజాయిపై ఉక్కుపాదం మోపాలని సీఎం చంద్రబాబుకు డిమాండ్
- బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి

మదనపల్లెలో ఏడేళ్ల బాలికపై జరిగిన హత్యాచారం అత్యంత దారుణమని, గంజాయి మత్తులో ముక్కుపచ్చలారని పసిబిడ్డపై జరిగిన ఈ పైశాచిక ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని మిగతా 2లో

### రాహుల్ గాంధీ దేశ భద్రతకు అతి ప్రమాదకరం



కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు కాంగ్రెస్ నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై తీవ్ర ఆరోపణలు చేశారు.

కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు కాంగ్రెస్ నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై తీవ్ర ఆరోపణలు చేశారు. ANIతో మాట్లాడిన రిజిజు, మిగతా 2లో

### భారత ఏఐ ప్రయాణంలో గూగుల్ భాగస్వామి కావాలనుకుంటోంది




భారత్‌తో గూగుల్ భవిష్యత్ భాగస్వామ్యం గురించి స్పష్టమైన సంకేతాలు ఇచ్చిన సుందర్ పిచాయ్

భారత్ లో జరుగుతున్న ఏఐ సమ్మిట్ కోసం విచ్చేసిన గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్

గూగుల్, ఆల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ భారత్ లో జరుగుతున్న మిగతా 2లో

### ఇస్లామిక్ రిపబ్లిక్‌ను కూలదోయడంలో అమెరికా ఎప్పటికీ విజయం సాధించలేదు



ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన సైన్యం ఉన్నవారికైనా తీవ్ర ఎదురుదెబ్బ తగలవచ్చని హెచ్చరిక

అమెరికా - ఇరాన్‌ల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో మిగతా 2లో

### అసెంబ్లీలో జరిగే చర్చలు ఎలా ఉన్నాయ్.. విద్యార్థులతో అయ్యన్న మాటామంతి



- అసెంబ్లీ సమావేశాలు వీక్షించడానికి విద్యార్థులు వచ్చారు.
- ఈ క్రమంలో అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు విద్యార్థులతో మాటామంతి నిర్వహించారు.
- అసెంబ్లీలో జరిగే చర్చలు ఎలా ఉన్నాయని విద్యార్థులను ప్రశ్నించారు.

అసెంబ్లీ సమావేశాలు వీక్షించడానికి విద్యార్థులు వచ్చారు. ఈ క్రమంలో అసెంబ్లీ స్పీకర్ చింతకాయల మిగతా 2లో

### చంద్రబాబు గారూ

# ఇకనైనా మేలుకోండి

**తలశిల రఘురామ్ తండ్రి కన్నుమూత**

**గొల్లపూడిలోని రఘురామ్ నివాసానికి వెళ్లిన జగన్**

**చంద్రశేఖరరావు భౌతికకాయానికి నివాళి అర్పించిన వైసీపీ అధినేత**

**చంద్రబాబు ప్రభుత్వం మొద్దునిద్రపోతోంది**

గొల్లపూడిలోని రఘురామ్ నివాసానికి వెళ్లిన జగన్

చంద్రశేఖరరావు భౌతికకాయానికి నివాళి అర్పించిన వైసీపీ అధినేత

వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ ను ఆ పార్టీ అధినేత జగన్ పరామర్శించారు.

ఈ ఉదయం తలశిల రఘురామ్ తండ్రి చంద్రశేఖరరావు కన్నుమూశారు.

ఈ నేపథ్యంలో విజయవాడ గొల్లపూడిలోని రఘురామ్ నివాసానికి జగన్ వెళ్లారు.

అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం నీరుగట్టువారిపల్లిలో ఏడేళ్ల బాలికపై జరిగిన హత్యాచార ఘటన రాష్ట్రంలో తీవ్ర కలకలం రేపింది.

మిస్సింగ్ కంప్లైంట్ ఇచ్చినా పోలీసులు ఆ చిన్నారిని ఎందుకు కాపాడలేకపోయారు? అని ప్రశ్నించారు.

"నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం కొత్త ముచ్చుమర్రి గ్రామంలో తొమ్మిదేళ్ల గిరిజన బాలికపై అత్యాచారం, ఆపై హత్య.వైయస్ఆర్ కడప జిల్లా మైలవరం మండలంలోని ఏ.కంబాలదిన్నెలో మూడేళ్ల బాలికపై యువకుడి అత్యాచారం.

మిస్సింగ్ కంప్లైంట్ ఇచ్చినా పోలీసులు ఆ చిన్నారిని ఎందుకు కాపాడలేకపోయారు? అని ప్రశ్నించారు.

వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ ను ఆ పార్టీ అధినేత జగన్ పరామర్శించారు. ఈ ఉదయం తలశిల రఘురామ్ తండ్రి చంద్రశేఖరరావు కన్నుమూశారు. ఈ నేపథ్యంలో విజయవాడ మిగతా 2లో

రాష్ట్రంలో బాలికలపై వరుసగా హత్యాచారాలు జరుగుతుంటే.. చంద్రబాబు ప్రభుత్వం మొద్దునిద్రపోతోందని ఎక్స్ వేదికగా మండిపడ్డారు. నీరుగట్టువారిపల్లి ఘటన ప్రభుత్వానికి సిగ్గుచేటు కాదా అని ప్రశ్నించారు. మిస్సింగ్ కంప్లైంట్ ఇచ్చినా పోలీసులు ఆ చిన్నారిని ఎందుకు కాపాడలేకపోయారు?



### 'టీటీడీని ఎవరూ ప్రశ్నించలేదు.. టీడీపీని మాత్రమే ప్రశ్నించాం'



- టీటీడీని ఎవరు ప్రశ్నించలేదు.. టీడీపీని మాత్రమే ప్రశ్నిస్తున్నామని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి స్పష్టం చేశారు.
- బుధవారం తిరుపతి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఇందాపూర్ డైయిరీ వ్యవహారంపై ఆయన మీడియాతో మాట్లాడారు.
- నెయ్యి సరఫరాకి నందిని డెయిరీకి సింగిల్ టెండర్‌కే ఇచ్చారు. ఇందాపూర్ డెయిరీకి L3 టెండర్‌కే ఇచ్చారు.

## రాహుల్ గాంధీ దేశ భద్రతకు అతి ప్రమాదకరం

రాహుల్ గాంధీ భారత వ్యతిరేక శక్తులతో సంబంధాలు కలిగి ఉన్నారని, ఆయన దేశ భద్రతకు అత్యంత ప్రమాదకరమైన వ్యక్తిగా మారారని మండిపడ్డారు.ఆయన దేశంలోనూ విదేశాల్లోనూ నక్సలైట్లు, తీవ్రవాదులు, కొందరు భావజాలవేత్తలు, జార్జ్ సొరోస్ వంటి వ్యక్తులను కలుస్తున్నారని ఆరోపించారు.రిజిజు ప్రకారం, రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల సమయంలో జార్జ్ సొరోస్ వంటి వ్యక్తులతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఇలాంటి సంబంధాలు దేశ భద్రతను దెబ్బతీసేలా ఉన్నాయని, రాహుల్ భారత వ్యతిరేక శక్తులతో కలిసి పనిచేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి కార్యకలాపాలు దేశాన్ని బలహీనపరచే ప్రయత్నాలుగా భావిస్తున్నట్లు రిజిజు స్పష్టం చేశారు.ఈ ఆరోపణలు రాజకీయ వేడిని మరింత పెంచాయి. రాహుల్ గాంధీపై లోక్‌సభలో ఒక తీర్మానం కూడా ప్రవేశపెట్టినట్లు రిజిజు పేర్కొన్నారు.

## భారత ఏఐ ప్రయాణంలో గూగుల్ భాగస్వామి కావాలనుకుంటోంది

అంతర్జాతీయ ఏఐ సదస్సు సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఏఐ సమ్మిట్ సందర్భంగా మన జాతీయ మీడియాతో ఆయన కాలిఫోర్నియా నుంచి వర్చువల్ గా మాట్లాడుతూ... భారత్ తో గూగుల్ భవిష్యత్ భాగస్వామ్యం గురించి స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు.భారత ఏఐ ప్రయాణంలో గూగుల్ భాగస్వామి కావాలనుకుంటోంది. ఏఐ వినియోగంతో మరికొన్నేళ్లలో భారత్ మరింత ముందుకు వెళ్తుందని నేను నమ్ముతున్నాను. అందుకే ఇండియాతో భాగస్వామిగా ఉండాలనే స్పష్టమైన ఆశయంతో ఉన్నాం.భారత్ లో మౌలిక సదుపాయాలు, స్థిరమైన పెట్టుబడులు, డేటా సెంటర్ల ఏర్పాటు, స్థానిక భాగస్వాములతో పరిశోధనలు, యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించడంపై గూగుల్ దృష్టి సారిస్తోంది.భారత్ లో క్లౌడ్ రీజియన్ స్థాపన కోసం రిలయన్స్ జియోతో కలిసి పనిచేస్తున్నాం. రాజస్థాన్ లో 150 మెగావాట్ల పునరుత్పాదక ఎనర్జీ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నాం.

## ఇస్లామిక్ రిపబ్లిక్‌ను కూలదోయడంలో అమెరికా ఎప్పటికీ విజయం సాధించలేదు

ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇస్లామిక్ రిపబ్లిక్‌ను కూలదోయడంలో అమెరికా ఎప్పటికీ విజయం సాధించలేదని, భవిష్యత్తులోనూ సాధించలేదని స్పష్టం చేశారు. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన సైన్యం ఉన్నవారికైనా తీవ్ర ఎదురుదెబ్బ తగలవచ్చని హెచ్చరించారు. ఇరాన్‌లో పాలన మార్పు, యుద్ధ నౌకల మోహరింపు అంశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న ప్రకటనల నేపథ్యంలో ఖమేనీ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అదే సమయంలో జెనీవా వేదికగా ఇరాన్ – అమెరికాల మధ్య పరోక్ష అణు చర్చలు కొనసాగుతుండటం ఈ పరిణామానికి మరింత ప్రాధాన్యం తెచ్చింది. ఖమేనీ చేసిన వరుస ట్వీట్లలో .. తమ సైన్యం ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైనదని అమెరికా అధ్యక్షుడు చెబుతున్నారు. కానీ, కొన్ని సందర్భాల్లో అది కోలుకోలేనంత దెబ్బతినే అవకాశమూ ఉంది.

## రాష్ట్రంలోని రైతు సోదరులకు శుభవార్త!

కేంద్ర ప్రభుత్వ ధరల మద్దతు పథకం కింద మొత్తం 94,500 మెట్రిక్ టన్నుల శనగలను సేకరించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ నుంచి ఆదేశాలు అందాయని, నాఫెడ్, ఎన్‌సీసీఎఫ్ సంస్థల ద్వారా ఈ కొనుగోళ్లు జరుగుతాయని వివరించారు.కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేసేందుకు అన్ని జిల్లాల్లో సీఎం యాప్ ద్వారా పర్యవేక్షణ ఉంటుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ప్రతి జిల్లాలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటైన జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీలు ఈ సేకరణను పర్యవేక్షిస్తాయని తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన, మార్కెటింగ్, ఏపీ మార్క్‌ఫెడ్ వంటి అన్ని శాఖల సమన్వయంతో నేరుగా రైతు సేవా కేంద్రాల్లోనే కొనుగోళ్లను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## ముక్కుపచ్చలారని పసిబిడ్డపై గంజాయి మత్తులో జరిగిన పైశాచికం ఇది

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. ఈ దారుణ ఘటన పట్ల కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నామని, బాలిక కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్రంలో మాదకద్రవ్యాలు ఏరులై పారుతున్నాయనడానికి మదనపల్లె ఘటనే నిదర్శనమని షర్మిల ఆరోపించారు. డ్రగ్స్, గంజాయిపై డేగ కన్ను పెట్టామని, ఉక్కుపాదం మోపుతామని కూటమి ప్రభుత్వం చెప్పుకోవడమంతా ఆర్భాటమేనని విమర్శించారు. మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రభుత్వం చేస్తున్న ప్రచారమంతా తూతూ మంత్రంగానే మిగిలిపోయిందని ఆమె దుయ్యబట్టారు. ప్రభుత్వ వైఫల్యం కారణంగానే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయని విమర్శించారు.బాధిత బాలిక కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పైశాచిక ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంలో వ్యక్తిగతంగా దృష్టి సారించాలని, గంజాయి, డ్రగ్స్ సరఫరాపై ఉక్కుపాదం మోపడంతో పాటు నిరంతరం నిఘా వ్యవస్థను పటిష్ఠం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి రాష్ట్రాన్ని కాపాడటంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని షర్మిల స్పష్టం చేశారు.

## అసెంబ్లీలో జరిగే చర్చలు ఎలా ఉన్నాయ్.. విద్యార్థులతో అయ్యన్న మాటామంతి

అయ్యన్న పాత్రుడు విద్యార్థులతో మాటామంతి నిర్వహించారు. అసెంబ్లీలో జరిగే చర్చలు ఎలా ఉన్నాయని విద్యార్థులను ప్రశ్నించారు. చర్చలు బాగా జరుగుతున్నాయని విద్యార్థులు చెప్పారు. సీఎం చంద్రబాబును చూడాలని ఉందని చెప్పారు విద్యార్థులు.రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశాఖపట్నం రావడంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అక్కడికి వెళ్లారని చెప్పారు అధికారులు. అసెంబ్లీ సమావేశాలు చూసిన పలువురు విద్యార్థులు తమకు పోలవరం ప్రాజెక్టు కూడా చూడాలని ఉందన్నారు. ఈసారి నుంచి విద్యార్థులకు పోలవరం ప్రాజెక్టుని కూడా సందర్శించే అవకాశం కల్పిస్తామని స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాటిచ్చారు. తమకు అసెంబ్లీ సమావేశాలు నేరుగా చూడటం కొత్త అనుభూతి కలిగిందని విద్యార్థులు పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు ఈరోజు గంట ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. దీనిపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు మీడియాతో మాట్లాడుతూ... సాఫ్ట్ వేర్ సమస్యే దీనికి కారణమని చెప్పారు. టెక్నికల్ సమస్య వచ్చినప్పుడు ఎవరూ ఏమీ చేయలేరని అన్నారు. వైసీపీ వాళు ఎలాంటి రాజకీయమైనా చేస్తారని... గతంలో ఫేస్ టు ఫేస్ రాజకీయాలు ఉండేవని... ఇప్పుడు వైసీపీ వాళ్లు వెనక నుంచి గుంతలు తవ్వే రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.

## 'టీటీడీని ఎవరూ ప్రశ్నించలేదు.. టీడీపీని మాత్రమే ప్రశ్నించాం'

టీటీడీని ఎవరు ప్రశ్నించలేదు.. టీడీపీని మాత్రమే ప్రశ్నిస్తున్నామని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం తిరుపతి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఇందాపూర్ డైయిరీ వ్యవహారంపై ఆయన మీడియాతో మాట్లాడారు. నెయ్యి సరఫరాకి నందిని డెయిరీకి సింగిల్ టెండర్‌కే ఇచ్చారు. ఇందాపూర్ డెయిరీకి ౹౩ టెండర్‌కే ఇచ్చారు. మదర్ డెయిరీ,ఇందాపూర్ డెయిరీ 130కోట్లకు టెండర్ దక్కించుకుంది. నిబంధనలు కఠిన తరం చేశామని టీటీడీ చెబుతోంది. 1500కిలోమీటర్ల నిబంధన 800కి కుదించారు. మేం పెట్టిన నిబంధనలనే ఎక్స్‌పర్ట్ కమిటీ కూడా కొనసాగించింది. అయితే, నిబంధనలు తుంగలో తొక్కి 900 కిలోమీటర్ల దూరంలో ఉన్నా ఇందాపూర్ డెయిరీకి టెండర్ ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. గుమ్మడికాయల దొంగ ఎవరంటే.. తడుముకున్నట్లుగా ఉందని వ్యాఖ్యానించారు.

## బిల్‌గేట్స్ పర్యటనపై జగన్ విష ప్రచారం

గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్‌గేట్స్ అమరావతిలో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై మాజీ సీఎం జగన్ అసత్య ప్రచారం చేస్తోందని ఏపీ రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బిల్ గేట్స్ పర్యటనపై జగన్ విష ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధికి బిల్‌గేట్స్ అందిస్తున్న తోడ్పాటును చూసి జగన్ అండ్ కో ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు సాధిస్తున్న అభివృద్ధిని అడ్డుకునేందుకు వైసీపీ నేతలు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు.అప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బిల్‌గేట్స్ సహకారంతోనే హైదరాబాద్‌లో ×ు హబ్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇప్పుడు ఆరోగ్య, వ్యవసాయ, విద్యా రంగాల్లో.. ఏపీకి వెన్నుదన్నుగా ఉన్నారని మంత్రి అనగాని తెలిపారు. ఏపీకి బిల్‌గేట్స్ రాకను బ్లూ మీడియా బ్యాచ్ జీర్ణించుకోలేకవట్లేదని విమర్శించారు.

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తాం

హైదరాబాద్ జిల్లాలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా కల్పించారు. సచివాలయంలో హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ ) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ౹1 కింద 4,800 మందికి రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణానికి నిధులు ఇచ్చామని స్పష్టం చేశారు. L2 కింద హైదరాబాద్ నుంచి 4.22 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. భాగ్యనగరంలో స్థలాల సేకరణతో +ం5 నుంచి +ం10 వరకు ఇళ్ల నిర్మాణ ప్లాన్ చేస్తున్నామన్నారు. ఈ క్రమంలో పెండింగ్ డబుల్ బెడ్ రూం ఇళ్ల పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే, మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీల ఏర్పాటుపై మంత్రులు సమీక్షించారు.

# నా దుడ్లతోనే మ్యాచ్ చూస్తిని.. నీవేమైనా ఇచ్చావా జగన్?

మంత్రి సెటైర్ వేశారు. పుష్ప సినిమా స్టైల్లో జవాబిచ్చారు.భారత్-పాక్ క్రికెట్ మ్యాచ్‌కు తాను ప్రభుత్వ ఖర్చుతో వెళ్లలేదని, సొంత డబ్బులతోనే వెళ్లానని స్పష్టం చేస్తూ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. వైసీపీ అనుకూల మీడియాలో వస్తున్న వార్తలను ఖండిస్తూ లోకేశ్ 'ఎక్స్' వేదికగా ఘాటు రిప్లై ఇచ్చారు."ఫ్లైట్ టికెట్టూ నాదే! మ్యాచ్ టికెట్టూ నాదే! నా దుడ్లతో నేను మ్యాచ్ చూస్తిని.. నీ దుడ్లు ఏమైనా ఖర్చు చేస్తినా జగన్?" అంటూ లోకేశ్ ఎద్దేవా చేశారు. ప్రభుత్వ సొమ్ముతో విదేశీ ప్రయాణాలు చేశానన్న ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో తిరుమల నెయ్యి కల్తీ వ్యవహారంపై చర్చకు వైసీపీ మళ్లీ పట్టుబడుతోంది. నిన్న ఈ విషయమై వైసీపీ తీర్మానం ఇవ్వగా మండలి ఛైర్మన్ మోషేన్ రాజు తిరస్కరించారు. నేడు కూడా అదే సీన్ రిపీట్ అయింది. ఇందాపూర్, హెరిటేజ్ నెయ్యి సరఫరాపై చర్చకు తీర్మానాన్ని ఇవ్వగా మోషేన్ రాజు డిస్మిస్ చేశారు.దీంతో మండలి విపక్ష నేత, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. "టీటీడీలో ఇందాపూర్, హెరిటేజ్ నెయ్యి సరఫరాపై చర్చించాల్సిన అవసరం ఉంది. అసెంబ్లీలో ఈ వ్యవహారంపై చంద్రబాబు అబద్ధాలు చెబుతున్నారు. అందుకే మండలిలో చర్చకు మేము డిమాండ్ చేస్తున్నాం" అన్నారు.బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేశ్ అసెంబ్లీ లాబీలో నిర్వహించిన చిట్ చాట్‌లో స్పందించారు. "శాసనమండలిలో ఉన్న వైసీపీ సభ్యులపై బొత్స సత్యనారాయణ పట్టు కోల్పోయారు. వైసీపీ నుంచి ఇద్దరు ఎమ్మెల్సీలు వేర్వేరుగా వాయిదా తీర్మానాలు ఇచ్చారు. ఒకరు లడ్డూ కల్తీపై చర్చించాలని, మరొకరు ఇందాపూర్ డెయిరీపై చర్చించాలని అడిగారు. ఈ ఇద్దరు ఎమ్మెల్సీల్లో ఎవరు పైచేయి సాధిస్తారో చూడాలి" అని వ్యాఖ్యానించారు.సంపద లేదా హోదా వల్ల కాకుండా, జీవితానికి మరణానికి మధ్య నిలబడి ప్రాణదాతలుగా సేవలందించడం వల్లే వైద్యులకు సమాజంలో అత్యున్నత గౌరవం లభిస్తుందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. లాభాపేక్షతో కాకుండా మానవత్వంతో సేవలందించాలని, రోగుల నమ్మకాన్ని కూడా తమ విధి నిర్వహణలో భాగంగా మార్చుకోవాలని ఆయన యువ వైద్యులకు పిలుపునిచ్చారు. మంగళగిరిలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో జరిగిన స్నాతకోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "ప్రతి ఆసుపత్రి ఆవరణలో ఆందోళన, భయం, బాధ ఉంటాయి. అత్యవసర వార్డులోకి వచ్చే రోగి మీ కళ్లలోకి ఎంతో ఆర్తిగా చూస్తాడు. వారు మీ నుంచి కేవలం మందులనే కాదు, నమ్మకాన్ని, భరోసాను ఆశిస్తారు. మీరు ఇచ్చేది కేవలం ప్రిస్క్రిప్షన్ కాదు, వారిలో చిగురింపజేసే ఆశ. కోవిడ్-19 సమయంలో ప్రపంచమంతా ఇళ్లకే పరిమితమైతే, ప్రాణాలను పణంగా పెట్టి వైద్యులు సేవలందించారు. అందుకే సమాజం మిమ్మల్ని దేవుడి తర్వాత అంతటి వారిగా చూస్తుంది" అని అన్నారు.ఈ స్నాతకోత్సవం కేవలం ఒక వేడుక కాదని, విద్యార్థులుగా ప్రవేశించి జీవన సంరక్షకులుగా బాధ్యతలు స్వీకరిస్తున్న పరివర్తన అని లోకేశ్ అభివర్ణించారు. "ప్రాంతీయ అసమతుల్యతలను సరిదిద్దే జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థగా ఎయిమ్స్ భావించబడుతోంది. 2015లో అతి సామాన్యంగా ప్రారంభమైన మంగళగిరి ఎయిమ్స్, నేడు అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, సూపర్ స్పెషాలిటీ కోర్సులతో 1,300 మందికి పైగా విద్యార్థులతో ఒక సమగ్ర సంస్థగా ఎదిగింది. కొన్ని పడకల నుంచి నేడు దాదాపు 650 పడకలకు విస్తరించింది. ఓపెన్-హార్ట్ సర్జరీలు, కిడ్నీ మార్పిడి, రోబోటిక్ మోకాళ్ల మార్పిడి వంటి అధునాతన సేవలను అందిస్తోంది. ఈ సంస్థ బోధన, పరిశోధన, రోగి సంరక్షణ అనే మూడు స్తంభాలపై నిలిచి ఉంది. వీటికి 'నమ్మకం' అనే నాలుగో స్తంభాన్ని కూడా మీరు జోడించాలి" అని ఆయన సూచించారు.యువ వైద్యులను ఉద్దేశించి లోకేశ్ మాట్లాడుతూ, "మీరే ఈ దేశపు నిజమైన హీరోలు. సాంకేతికత ఎంత మారినా, కృత్రిమ మేధస్సు (ఏఐ) మీ నైపుణ్యానికి సహాయ పడినా.. వైద్యుడి స్పర్శలోని స్వస్థత శక్తికి సాటిలేదు. ఒక్కోసారి మందుల కన్నా మీరిచ్చే భరోసాయే రోగాన్ని నయం చేస్తుంది. డబ్బు చెల్లించలేని రోగిని ఎలా చూస్తారు, నిరక్షరాస్యులకు ఎలా వివరిస్తారనే దానిపై మీ మానవత్వం ఆధారపడి ఉంటుంది".

# చంద్రబాబు గారూ ఇకనైనా మేలుకోండి

గొల్లపూడిలోని రఘురామ్ నివాసానికి జగన్ వెళ్లారు. చంద్రశేఖరరావు భౌతికకాయానికి ఆయన నివాళి అర్పించారు. అనంతరం రఘురామ్ కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా జగన్ తో పాటు జోగి రమేశ్, దేవినేని అవినాశ్, విడదల రజని, పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం నీరుగట్టువారిపల్లిలో ఏడేళ్ల బాలికపై జరిగిన హత్యాచార ఘటన రాష్ట్రంలో తీవ్ర కలకలం రేపింది. దీనిపై వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ ధ్వజమెత్తారు.రాష్ట్రంలో బాలికలపై వరుసగా హత్యాచారాలు జరుగుతుంటే.. చంద్రబాబు ప్రభుత్వం మొద్దునిద్రపోతోందని ఎక్స్ వేదికగా మండిపడ్డారు. నీరుగట్టువారిపల్లి ఘటన ప్రభుత్వానికి సిగ్గుచేటు కాదా అని ప్రశ్నించారు. మిస్సింగ్ కంప్లైంట్ ఇచ్చినా పోలీసులు ఆ చిన్నారిని ఎందుకు కాపాడలేకపోయారు? అని ప్రశ్నించారు."నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం కొత్త ముచ్చుమర్రి గ్రామంలో తొమ్మిదేళ్ల గిరిజన బాలికపై అత్యాచారం, ఆపై హత్య.వైయస్ఆర్ కడప జిల్లా మైలవరం మండలంలోని ఏ.కంబాలదిన్నెలో మూడేళ్ల బాలికపై యువకుడి అత్యాచారం. ఆపై హత్య.తిరుపతి జిల్లా వడమాలపేటలో మూడున్నరేళ్ల చిన్నారిపై యువకుడు అత్యాచారం. ఆపై హత్య."చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఉన్న బాలికలు, మహిళలపై ఇలాంటి దారుణాలు ఎన్నో జరిగాయని, అయినా చర్యలు చేపట్టకుండా తేలికగా తీసుకుంటున్నారని యద్దేవా చేశారు. ఎల్లోమీడియాను వాడుకుని హడావిడి ప్రకటనలు చేయడం ఆ తర్వాత ఆ విషయాన్ని వదిలేయడం షరా మామూలైపోయిందని విమర్శించారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారు మాజీ మంత్రులు అయిన వారి ఇళ్లమీద పోలీసులను వాడుకుని ఒక వ్యూహంతో దాడులు చేయించడం, వారి ఆస్తులను ధ్వంసం చేయడం, వారిపై హత్యాయత్నాలు చేయించడంపై మీకు ఉన్న శ్రద్ధ రాష్ట్రంలో బాలికలు, మహిళలకు రక్షణ కల్పించడంపై లేదని మండిపడ్డారు."మీ ప్రభుత్వంలో హోంమంత్రిగారు లా అండ్ ఆర్డర్‌కు బాధ్యత వహించరు. మీ కుమారుడు ఆయన శాఖలను నీరుగారుస్తూ, అందరి శాఖల్లో వేలుపెడతాడు. ఏ మంత్రీ దేనికీ బాధ్యత వహించరు. ముఖ్యమంత్రిగా మీకు ప్రచారం తప్ప మరేమీ పట్టదు. ప్రభుత్వంలో ఉన్నవారికి ఇప్పుడు ఒకటే పని.. సొంత జేబులు నింపుకోవడం, పబ్లిసిటీ చేసుకోవడమే. మరి ఇలాంటి దారుణాలపై ఎవరు దృష్టిపెడతారు మీరు సృష్టించిన పొలిటికల్ గవర్నెన్స్‌తో, రెడ్‌బుక్ రాజ్యాంగంతో పోలీసు సహా వ్యవస్థలను కలుషితం చేస్తే ఇక లా అండ్ ఆర్డర్ ఎలా ఉంటుంది? ఎలా బతుకుతుంది? చిన్నారులకు, మహిళలకు రక్షణ ఎక్కడ నుంచి లభిస్తుంది? మీ పాలనా వైఫల్యాలకు, అసమర్థతకు అభం శుభం తెలియని బాలికలు, మహిళలు బలైపోవాలా? ప్రతిరోజూ భయంతో బతకాలా?పైగా అన్యాయం జరిగిందని ఎవరైనా పోలీస్‌స్టేషన్‌కు వెళ్తే, బాధితులపైనే ఎదురుకేసులు పెట్టి, అన్యాయంగా జైళ్లకు పంపుతున్నారు. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం రంగాపురంలో ఒక టీడీపీ నాయకడు మైనర్ బాలికపై అత్యాచారయత్నం చేస్తే, కేసు కట్టి, అరెస్టు చేయాల్సిన పోలీసులు, 3 రోజులు స్టేషన్ చుట్టూ తిప్పి, చివరకు టీడీపీ నేతల ఒత్తిడితో తమపైనే హత్యాయత్నం కేసు పెట్టి, జైళ్లకు పంపారని ఆ బాలిక కుటుంబ సభ్యులు వాపోతున్నారు. మరి ఇక రాష్ట్రంలో ఎవరికి న్యాయం జరుగుతుంది? చంద్రబాబుగారూ ఇకనైనా మేలుకోండి.., తక్షణం లా అండ్ ఆర్డర్‌పైన, మహిళలకు చిన్నారులకు రక్షణ కల్పించడంపైన, వారి ప్రాణాలు కాపాడడంపైన దృష్టిపెట్టండి." అని జగన్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.పోలీసులు కూడా అధికార పార్టీకి పూర్తిగా సహకరిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక చర్యలను అడ్డుకున్నందుకు దళిత నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను అరెస్టు చేసి నిర్బంధించడాన్ని ఖండిస్తున్నామని హరీశ్ రావు పేర్కొన్నారు. "జనగాంలో దళిత మహిళా కౌన్సిలర్ బీఆర్ఎస్ కు మద్దతుగా చెయ్యి ఎత్తితే రిటర్నింగ్ ఆఫీసర్ సాక్షిగా కాంగ్రెస్ గూండాలు దాడి చేశారు. అధికారులు, పోలీసులు కళ్లప్పగించి చోద్యం చూశారే తప్ప అడ్డుకోలేదు" అని ఆయన మండిపడ్డారు.

# ఇందాపూర్ డెయిరీతో హెరిటేజ్ చీకటి ఒప్పందం

మండలి మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ... తిరుమల లడ్డూ తయారీకి వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని అసత్య ప్రచారం చేస్తున్నారని, సీబీఐ దర్యాప్తులో ఎలాంటి కొవ్వు లేదని తేలిందని ఆయన అన్నారు."ఇందాపూర్ ద్వారా దోచుకోవాలనేది చంద్రబాబు దుర్బుద్ధి. హోంమంత్రి వచ్చి ఏదేదో మాట్లాడుతున్నారు. మేం కూడా వాస్తవాలు తేల్చాలనే తిరుమల లడ్డూపై మండలిలో చర్చిద్దామని కోరుతున్నాం. ఇందాపూర్‌తో హెరిటేజ్ సంస్థ చీకటి ఒప్పందం చేసుకుంది. సభలో బడ్జెట్‌తో పాటు ఇందాపూర్, హెరిటేజ్‌పై చర్చించాల్సిందే" అని బొత్స అన్నారు.తాము చెబుతున్న దాంట్లో అవాస్తవాలు ఉంటే వాస్తవాలను తేల్చడానికి చర్చకు రావాలని బొత్స సవాల్ విసిరారు. ఆధారాలతో సహా తాము నిరూపిస్తామని చెప్పారు. రూ.320కి కొనుగోలు చేసే నెయ్యిని రూ.700కి పెంచడం వెనుక ఉన్న కారణం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు చిత్తశుద్ధి ఉంటే చర్చకు రావాలని అన్నారు. వీళ్ల చేస్తున్న దోపిడీని బీజేపీ నేతలు సమర్థిస్తారా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వానికి అధికారంలో ఉండే నైతికత లేదని అన్నారు. గతంలో తిరుమల లడ్డూ ఇస్తే భక్తులు కళ్లకు అద్దుకుని తినేవారని, ఇప్పుడు లడ్డూ ఇస్తే పరిశీలించి చూసి తింటున్నారని బొత్స చెప్పారు. మంత్రి నారా లోకేశ్ తెలిసీ తెలియక మాట్లాడుతున్నారని విమర్శించారు. తాము పట్టుకోల్పోయామనే భావనలో ఆయన ఉంటే ఉండనివ్వాలని... తమకు ఎలాంటి నష్టం లేదని అన్నారు.జంతువుల కొవ్వు కలిసిందని దేవదేవుడి ప్రసాదంపై అసత్యాలు ప్రచారం చేశారని.. ఎలాంటి కొవ్వు లేదని సీబీఐ తేల్చిందని శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ అన్నారు. బుధవారం ఆయన శాసనమండలి మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ... ఇందాపూర్ ద్వారా దోచుకోవాలని చంద్రబాబు దుర్బుద్ధి అంటూ దుయ్యబట్టారు. హోంమంత్రి వచ్చి ఏదోదో మాట్లాడుతున్నారు. మేం కూడా వాస్తవాలు తేల్చాలనే సభలో చర్చించమని కోరుతున్నామని బొత్స అన్నారు."సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేక డొల్ల బడ్జెట్ పెట్టారు. హెరిటేజ్ సంస్థ ఇందాపూర్‌తో చీకటి ఒప్పందం చేసుకుంది. దోచుకోవడమే హెరిటేజ్ ఆలోచన. ఎందుకు సభలో చర్చించడానికి ఈ ప్రభుత్వానికి భయం. సభలో బడ్జెట్‌తో పాటు ఇందాపూర్, హెరిటేజ్‌పై చర్చించాల్సిందే. ఏ వర్గం అవసరాలు తీర్చలేని బడ్జెట్ ఇది. మేం చర్చించాలని కోరితే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. మేం చెప్పిన దాంట్లో అవాస్తవాలుంటే వాస్తవాలు తేల్చడానికి చర్చకు రండి. మేం ఆధారాలతో సహా నిరూపిస్తాం" అంటూ బొత్స సవాల్ విసిరారు."వివరణలు ఇచ్చే బదులు చర్చకు రావొచ్చు కదా. దోచుకోవడమే మీ ఏకైక లక్ష్యం. 320కి కొనుగోలు చేసే నెయ్యి 700 కి పెంచడం వెనుక కారణం తెలియాలి. పాల రేటు అప్పట్లో తక్కువ ఇప్పుడు పెరిగిందంటున్నారు. ఏ సంవత్సరంలో పాల రేటు ఎంతో చర్చపెట్టండి. టీడీపీ నేతల మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయి. చంద్రబాబు, పవన్‌కు చిత్తశుద్ధి ఉంటే చర్చకు రావాలి. ఈ దోపిడీని బీజేపీ నేతలు సమర్థిస్తారా?. చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి ఒక్కరోజు కూడా అధికారంలో కొనసాగే హక్కు లేదు. రేపటిరోజైనా చర్చించేందుకు రండి..రైతులు గిట్టుబాటు ధరల కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు.

# సాక్షిలో రాసే విషయాలనే వైసీపీ నేతలు మాట్లాడుతుంటారు

కల్తీ నెయ్యి వ్యవహారంపై అసెంబ్లీలో చర్చకు తాము సిద్ధమని అన్నారు. చర్చకు ఆధారాలతో రావాలని వైసీపీకి సవాల్ విసిరారు. ప్రజాహితం కోసం ఎలాంటి చర్చలకైనా తాము సిద్ధమని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ ఆమె ఈ మేరకు సవాల్ విసిరారు. అది నెయ్యి కాదు, రసాయనాల మిశ్రమమని సిట్ రిపోర్ట్ తేల్చిందని తెలిపారు. చర్చకు సిద్ధమని సభలోనే మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారని గుర్తుచేశారు.దేవుడంటే వైసీపీ సభ్యులకు భక్తిభావం లేదని... పాల సేకరణ కూడా లేని సంస్థకు నెయ్యి సరఫరా కాంట్రాక్టును ఇచ్చారని అనిత మండిపడ్డారు. ఆ నెయ్యిలో ఎలాంటి రసాయనాలు కలిపారో కూడా సభలో చర్చిద్దామని అన్నారు. గతంలో పింక్ డైమండ్ పేరుతో సభా సమయాన్ని వృథా చేశారని... అధికారుల విచారణలో అసలు పింక్ డైమండే లేదని తేలిందని చెప్పారు. వేంకటేశ్వరస్వామితో పెట్టుకోవద్దని హెచ్చరించారు. సాక్షి పేపర్ రాసే విషయాలనే వైసీపీ నేతలు మాట్లాడుతుంటారని అనిత దుయ్యబట్టారు. వైసీపీ హయాంలో యాడ్స్ రూపంలో సాక్షికి రూ. 600 కోట్ల ప్రజాధనాన్ని చెల్లించారని విమర్శించారు. మదనపల్లి చిన్నారి హత్య కేసు నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నాడని... తప్పు చేశాడు కాబట్టే మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారుగంజాయి కి అలవాటుపడి కులవర్ధన్ బాలికపై ఘాతుకానికి పాల్పడ్డారని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు.మదనపల్లి ఘటనపై ఆమె స్పందించారు. బాలికపై పాల్పడిన దారుణానికి కులవర్ధన్ మనస్థాపం చెందారని, అందుకే ఆత్మహత్య చేసుకున్నారని హోంమంత్రి అనిత వ్యాఖ్యానించారు. మదనపల్లె మండల నీరుగట్టు వారపల్లిలో హత్యాచారణాకి గురైన విషయం తెలిసిందే. అయితే ఈ కేసు కీలక నిందితుడు కురవర్ధన్ చెరువులో దూకి ఆత్మహత్ చేసుకున్నారు. పోలీసులు అరెస్ట్ చేసి పీఎస్ కు తీసుకెళ్తున్న సమయంలో తప్పించుకున్నారు. అనంతరం చెరువులో మృతదేహం లభ్యమైంది. అయితే బాలికపై అత్యాచారం చేసి హత్య చేశారు. మృతదేహాన్ని తన ఇంట్లోని నీళ్ల డబ్బులో ఉంచారు. అనంతరం ఇంటి గడి పెట్టుకుని నిందితుడు అలానే ఉండిపోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సమయంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. నిందితుడి ఇంటిపై బాలిక కుటుంబసభ్యులు దాడి చేసే ప్రయత్నం చేశారు. దీంతో నిందితుడిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలిస్తుండగా నిందితుడు తప్పించుకుని ఆత్మహత్య చేసుకున్నారని పోలీసులు తెలిపారు. ఈ మేరకు హోంమంత్రి అనిత స్పందించారు.ఎలా ఉంటుందో చూపిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. రాబోయే పదేళ్లలో నల్గొండను ఒక పెద్ద ఇండస్ట్రియల్ హబ్‌గా మారుస్తానని ధీమా వ్యక్తం చేశారు. పట్టణంలో శాంతి సామరస్యాలు నెలకొల్పడమే తన లక్ష్యమని, గంజాయి, రౌడీయిజం వంటి అసాంఘిక కార్యకలా పాలను ఉక్కుపాదంతో అణచివేస్తామని అన్నారు. నల్లగొండలో రూ.900 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్డు పనులు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి కొమటిరెడ్డి తెలిపారు. లతీఫ్ సాబ్ గుట్ట, బ్రహ్మంగారి గుట్టలకు ఘాట్ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని స్పష్టం చేశారు. పట్టణంలో లో-వోల్టేజ్ సమస్య లేకుండా 8 సబ్ స్టేషన్ల నిర్మాణం, పాత లైన్ల మార్పిడి జరుగుతోందని పేర్కొన్నారు. 24 గంటల పాటు నీటి సరఫరా అందించేలా కొత్త ట్యాంకుల నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను 'బొట్టు గూడ'పాఠశాల తరహాలో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. రూ.20 కోట్లతో న్యాక్ (చీూజ) భవనం, రూ.84 కోట్లతో అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రం పనులు పూర్తయ్యాయని మంత్రి వివరించారు.పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, శానిటేషన్, పార్కుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు తమ డివిజన్ల సమస్యలను పరిష్కరించాలని, తాను స్వయంగా ఆకస్మిక తనిఖీలు చేస్తానని స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా పనులే ముఖ్యమని భావించి పనిచేయాలని ఆయన సూచించారు. పట్టణంలోని పద్మావతి కాలనీలో రూ.80 లక్షల వ్యయంతో, శివాజీ నగర్‌లో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న పార్కు పనులకు మంత్రి భూమి పూజ చేశారు.

## చైనా రోబోను మనదిగా చూపించి అవమానించారు..

దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్' సదస్సులో గ్రేటర్ నోయిడాకు చెందిన గల్గోటియాస్ విశ్వవిద్యాలయం చైనా రోబోడాగ్‌ను తాము అభివృద్ధి చేసినట్లుగా పేర్కొంటూ ఒక స్టాల్‌ను ఏర్పాటు చేసింది. ఈ వివాదం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సదస్సులో నుంచి గల్గోటియాస్ విశ్వవిద్యాలయానికి ఉద్వాసన పలికింది. ఈ వివాదంపై లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ఏఐ ఇంపాక్ట్ సదస్సును అధ్వానంగా నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.భారత్ ప్రతిభను ప్రపంచానికి చూపకుండా పీఆర్ స్టంట్ చేస్తున్నారని ఆరోపించారు. భారతీయుల డేటాను అమ్మకానికి పెట్టి చైనా ఉత్పత్తులతో షో చేస్తున్నారని విమర్శించారు. చైనా అభివృద్ధి చేసిన రోబోలను మనవిగా చూపించి అవమానాలకు గురి చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ సమ్మిట్‌ను ఒక జోక్‌గా మార్చారని మండిపడ్డారు. భారతదేశం ప్రతిభను కనబర్చాల్సిన చోట ఈ తీరు దారుణమని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఏఐ సదస్సు ద్వారా ప్రపంచవ్యాప్తంగా దేశాన్ని నవ్వులపాలు చేసిందని అన్నారు. చైనా రోబోలను మనవిగా ప్రదర్శించినందుకు ఆ దేశ మీడియా మనల్ని ఎగతాళి చేస్తోందని అన్నారు. ఇది దేశానికి నిజంగా ఇబ్బందికరమైన పరిణామమని అన్నారు.క్యాతనపల్లిలో మంత్రి వివేక్ నేరుగా ఎన్నికల ప్రక్రియను శాసిస్తూ అధికారులపై ఒత్తిడి తెస్తున్నాడని కేటీఆర్ అన్నారు.బాల్క సుమన్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఒక దళిత నాయకుడిని, ముందస్తు నోటీసులు లేకుండా బందిపోట్ల మాదిరిగా అరెస్టు చేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ పిరికిపంద చర్యకు నిదర్శనం అంటూ మండిపడ్డారు.పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయిందని విమర్శించారు. నిష్పక్షపాతంగా ఉండాల్సిన రిటర్నింగ్ ఆఫీసర్లు, పోలీసులు కాంగ్రెస్ నాయకుల కళ్లసైగలకు తలొగ్గి పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాల్క సుమన్‌తో పాటు పార్టీ సీనియర్ నేతలను, కార్యకర్తలను పోలీసులు వేధించడం ఆపాలని కేటీఆర్ అన్నారు. లేదంటే ఇప్పుడు అధికార పార్టీకి, మంత్రికి అడుగులకు మడుగులొత్తుతూ, అక్రమాలకు పాల్పడుతున్న ప్రతి ఒక్క పోలీస్ అధికారి భవిష్యత్తులో తగిన ప్రతిఫలం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.' కొంతమంది ఆనవాళ్లు చెరిపేస్తామని మాట్లాడుతున్నారు. జాతి మీద, జాతి గౌరవం మీద ఎవరు పడితే వాళ్లు మాట్లాడుతున్నారు. కానీ కేసీఆర్ ఒక శిఖరం. తెలంగాణనే కేసీఆర్ ఆనవాలు. ఈ రాష్ట్రమే కేసీఆర్ ఆనవాలు. దాన్ని ఎట్లా చెరిపేస్తావు? తెలంగాణ మట్టితో మమేకమైన వాడికి, ఉద్యమాల ఉగ్గుపాలు తాగిన వాడికి, ఆత్మగౌరవ పోరాటంలో కలిసి నడిచిన వాళ్లకి మాత్రమే జాతి అంటే ఏంటో, జాతి గౌరవం అంటే ఏంటో తెలుస్తుంది. సకల జనులు స్వరాష్ట్ర సమరంలో తెగించి కొట్లాడుతున్నప్పుడు, ప్రాణాలకు తెగించి మన నాయకుడు నిరాహార దీక్ష చేస్తున్నప్పుడు, సమైక్యాంధ్ర వాదుల సంచులు మోసిన సన్నాసులకు జాతి తెలవదు, నీతి తెలవదు. ఆ రోజు తుపాకులు తీసుకుని ఉద్యమకారుల మీద దాడికి వెళ్లిన ద్రోహులకు జాతి నిర్వచనం ఎట్లా తెలుస్తది? రక్తంలో పౌరుషం ఉంటే, డీఎన్ఏలో ఉద్యమం ఉంటే, ఆత్మాభిమానం అనేది ఎక్కడన్నా నీ శరీరంలో ఉంటే నీకు జాతి అంటే ఏందో, జాతి చరిత్ర అంటే ఏందో తెలుస్తది..'అంటూ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 'కేసీఆర్.. ఏ జాతికి నువ్వు జాతి పిత? ఏ జాతి నీది అని మాట్లాడుతున్నాడు? రాజ్యతంత్రం నడిపిన రాణి రుద్రమ్మ జాతి మాది. జల్, జంగల్, జమీన్ అని కొట్లాడిన కొమురం భీమ్, అస్తిత్వం కోసం అమరులైన సమ్మక్క సారలమ్మ, పరాయి పాలనపై పోరాడి తెలంగాణ అస్తిత్వాన్ని నిలిపిన సర్వాయి పాపన్న, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, భాగ్యరెడ్డి వర్మ, తుర్రేబాజ్ ఖాన్, కాళోజీ, దాశరథి వంటి మహనీయుల జాతి మాది. 1952లో 'గైర్ ముల్కీ గో బ్యాక్' అని నెత్తుటి త్యాగాలు చేసిన విద్యార్థి అమరవీరుల జాతి మాది. 69లో కర్కశ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పోరాటంలో అసువులు బాసిన 369 మంది యువ కిశోరాల జాతి మాది. మలిదశ ఉద్యమంలో ఢిల్లీ మెడలు వంచిన తెలంగాణ జాతి మాది. మేము మీలా ఢిల్లీకి సలాం కొట్టి బతికే సామంతులం కాదు. మాది సామంతుల జాతి కాదు..స్వతంత్రుల జాతి. గిరి గీసి కొట్లాడే తెగువ ఉన్న కేసీఆర్ జాతి మాది. కేసీఆర్ తాను జాతి పితనని ఎన్నడూ చెప్పుకోలేదు. ప్రజలే ఆయన్నలా పిలుచుకున్నారు. నా తండ్రి తెలంగాణకు హీరో, తెలంగాణ జాతి మొత్తానికి హీరో..'అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.సవాల్ విసిరారు. చర్చా వేదికను ఆయనే నిర్ణయించుకోవచ్చన్నారు. మన రైతులు, డెయిరీ ఉత్ప త్తులకు కేంద్రం పూర్తి రక్షణ కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. "వాణిజ్య ఒప్పందాలు మన రైతులకు హాని చేస్తాయన్న కాంగ్రెస్ ఆరోపణలు హాస్యాస్పదం.

## ప్రజల ఇబ్బందులు తొలగించడమే ధ్యేయంగా పనిచేస్తా



మున్సిపల్ చైర్మన్ బాలమణి....

**ఆలేరు ఫిబ్రవరి 18. (అఖండభూమి న్యూస్):** గత మున్సిపల్ ఎన్నికలలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఇచ్చిన హామీ మేరకు బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని మార్కండేయ ఆలయం సమీపంలో కంపచెట్లు, పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం ఉండడం వలన విషపు, కొని కీటకాలు నివాసాలలోకి వస్తున్నాయని ప్రజలు చెప్పిన విషయాన్ని చైర్మన్గా పదవీ బాధ్యతలు స్వీకరించిన మరుసటిరోజే చేపట్టడం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత మున్సిపల్ ఎన్నికలకు ముందు ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చడం సంతోషకరమని కాలనీవాసులు అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు ప్రారంభమైన పనులు నిరంతరం కొనసాగుతాయని హామీ ఇచ్చారు. పట్టణంలోని అన్ని కాలనీలలో పేరుకుపోయిన మౌలిక సమస్యల పరిష్కారమే తన ప్రథమ కర్తవ్యం అని చెప్పారు. ప్రజలు ఎలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు చింతకింది సిద్ధులు, రేగోటి వెంకటేష్, బేతి వెంకటేష్, చింతకింది గిరి, ఎలగందుల యాదగిరి, బేతి సత్యనారాయణ, నాగరాజు, మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ బహుమతిని అందుకున్న నాగినేనిపల్లి జట్టు





**బొమ్మలరామారం ఫిబ్రవరి 18. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం, తుర్కపల్లి మండలాల స్థాయి క్రికెట్ పోటీలను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పోటీలలో బొమ్మలరామారం మండలంలోని నాగినేనిపల్లి గ్రామానికి చెందిన జట్టు ప్రథమ స్థానం చేరుకోగా గ్రామ మాజీ సర్పంచ్, జట్టు కెప్టెన్ బట్కిరి బీరప్ప బహుమతిని స్వీకరించారు. ద్వితీయ స్థానానికి తుర్కపల్లి జట్టు ఎంపికగా, తృతీయ స్థానాన్ని బొమ్మలరామారం జట్టు కైవసం చేసుకుంది. ముందుగా కేసీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కల్లూరు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ యువత సమీప గ్రామాలతో కలిసిమెలిసి ఉండేందుకు ఈ పోటీలు దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడలు నిర్వహించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, క్రీడా అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

మండల పశు వైద్యాధికారి డాక్టర్ నరేష్



**కోయిలకొండ ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ నరేష్, అభంగపట్నం పశు వైద్యశాఖ లైవ్ స్టాక్ ఆఫీసర్ జయప్రద లు అన్నారు. బుధవారం కోయిలకొండ మండలంలోని ఆచార్య పూర్ గ్రామ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం దగ్గర గల గోశాలలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని వీరభద్ర స్వామి దేవాలయ ధర్మకర్త, ఆలయ పూజారి తమ్మలి విజయ్ కుమార్ వేద మంత్రోక్షణాలు గావించి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పశు వైద్యాధికారులు డాక్టర్ నరేష్, లైవ్ స్టాక్ ఆఫీసర్ జయప్రద లు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో పశువులకు ప్రబలే వ్యాధుల గురించి రైతులకు అవగాహన కలిగించారు. అనంతరం కృత్రిమ గర్భాధారణ చేసిన పశువులకు చూడి పరీక్షలు నిర్వహించారు. ఆవులకు, గేదెలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. దూడలకు నట్టల మందులను తాపారు. వివిధ వ్యాధులకు సంబంధించిన మందులను రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ విజయ్, గోపాల మిత్రులు బి వెంకట్ నారాయణ, రామకృష్ణ, వెంకోజీ, రామకృష్ణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌన్సిలరును సన్మానించిన నాయకులు



**ఆలేరు ఫిబ్రవరి 18.(అఖండభూమి న్యూస్):** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా విజయం సాధించిన బీజని కళ్యాణి మధును బుధవారం నాడు పేరపు రాములు, ఎగ్గిడి రవిలు ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు....

## మృతుని కుటుంబానికి బియ్యం, ఆర్థిక సహాయం అందజేసిన బీర్ల



**ఆలేరు ఫిబ్రవరి 18. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామానికి చెందిన జోగు ఆంధ్రయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత బుధవారం నాడు ఆంధ్రయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, బియ్యం, ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అంద్రయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అంద్రయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం అండదండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జూకంటి బాబు, జాలపు సురేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బండి శ్రీనివాసులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## యధావిధిగా ప్రత్యేక గ్రీవెన్స్ ఉద్యోగవాని నిర్వహణ



**భువనగిరి ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** ప్రతి గురువారం నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రీవెన్స్ ఉద్యోగవాని యధావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. బుధవారం నాడు ఆయన అఖండ భూమి నియోజకవర్గంలో మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో జిల్లా పరిపాలన, ఉద్యోగ సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# పూర్తిస్థాయిలో అధ్యాపకులను నియమించాలి

సిపిఎం కార్యదర్శి ఏదునూరి డిమాండ్....



**భువనగిరి ఫిబ్రవరి 18. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఆరుగురు ఉపాధ్యాయులకు గాను ముగ్గురిని డిప్యూటేషన్ పై వివిధ ప్రాంతాలకు పంపడంతో విద్యార్థులకు విద్యఅంధకా ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి ఎదునూరి వెంకటేశం అన్నారు. బుధవారం నాడు ఆయన అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ ఆరుగురు ఉపాధ్యాయులు బోధించాల్సిన పాటాలను ముగ్గురే బోధించడంతో విద్యార్థులకు విద్య అంధక అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై అధికారులు వెంటనే స్పందించి, ఆరుగురు ఉపాధ్యాయులను నియమించి, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ, కార్పొరేట్ తరహాలో విద్యను అందిస్తానని చెబుతుండగా పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేకపోవడం వలన ఏ రకంగా ప్రభుత్వ విద్య వ్యవస్థ బలోపేతం అవుతుందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో ఎన్నికల సందర్భంగా ఉపాధ్యాయులకు ఎన్నిక విధులకు వెళ్లినప్పుడు అధ్యాపకులు లేకపోవడంతో అటెండర్ చేత పాఠశాలలను నడిపించారని ఆరోపించారు. ఉన్న ముగ్గురూ ఉపాధ్యాయులు కూడా ఎవరు, ఎప్పుడు సెలవు పెట్టిన పాఠశాలకు సమస్య వస్తుందని చెప్పారు. ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు లేకుండా వచ్చే నూతన విద్యా సంవత్సరం ఏరకంగా నిర్వహిస్తారని ప్రశ్నించారు. ప్రాథమిక పాఠశాలకు విద్యార్థులు రాకపోతే ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగదని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి డిప్యూటేషన్ పై ఉన్న ఉపాధ్యాయులను వెంటనే పాఠశాలకు రప్పించి, ప్రభుత్వ విద్యా విధానం బలోపేతం అయ్యేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు.

# అమెరికాతో నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసుకున్న ట్రేడ్ డీల్ వ్యాపార ఒప్పందంను రద్దు చేసుకోవాలి

చమురు దిగుమతులు,వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులు పాడి దిగుమతులు దేశ రైతాంగానికి ప్రజలకు ధరలు పెంచేది నష్టకరమైనది.

సింగరేణి గని కార్మిక సంఘం కార్యాలయ ఆవరణలో కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశం



**బెల్లంపల్లి ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** బెల్లంపల్లి పట్టణ సింగరేణిగని కార్మిక సంఘం కార్యాలయంలో బుధవారం ట్రేడ్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ..అమెరికాతో నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసుకుంటున్నాడని,అమెరికా సామ్రాజ్యవాదం, ప్రపంచాన్ని తన గుప్పిట్లో పెట్టుకునే విధానాల్లో భాగంగా ఇప్పటికే వర్ధమాన దేశాలపై యుద్ధాలకు దిగడం లేదా తన రహస్య ఏజెంట్ల ద్వారా ఆయా దేశాల్లో అలజడులు సృష్టించి అంతర్యుద్ధాలకు పురికొల్పటం, క్రమంగా ఆదేశాలను ఆక్రమించడం, బలహీనపరచడం,ఖనిజ సంపదను దోచుకునే విధానాలను అనుసరిస్తున్నది ఉదాహరణకు వెనిజులా తీసుకోవచ్చన్నారు.అక్కడ తన కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి అక్కడి చమురు నిలువలపై తన పెత్తనాన్ని కొనసాగిస్తున్నదని,రష్యా నుంచి కారు చౌకగా మన భారతదేశం కొనుగోలు చేస్తున్న చమురుపై ఆంక్షలు విధించడమే కాకుండా ఎగుమతులపై తన ఇష్టారీతిన 50% 100% శుంకాలు విధించడం,రష్యా నుంచి దిగుమతి చేసుకుంటున్న విషయంలో కూడా ఆంక్షలు విధించి కేవలం తను చెప్పినట్టుగా వెనిజులా నుంచి దిగుమతి చేసుకోవాలని బెదిరించడం,మన దేశం దిగుమతి చేసుకుంటున్నా సరుకులపై దాదాపు సున్నా శాతానికి సుంకాన్ని దిగజార్చడం మన దేశ సార్వభౌమాధికారాన్ని దెబ్బకొట్టే ఒక విధానమని దీనికి ముందు అమెరికా కు భారతదేశం నరేంద్ర మోడీ ప్రభుత్వం లొంగదని గప్పాలు కొట్టుకున్న, అకస్మాత్తుగా అమెరికా చెప్పినట్టు తలాడించి ట్రేడ్ డీల్ (వ్యాపార ఒప్పందానికి) అంగీకరించడం అమెరికా వ్యాపార ఒప్పందం కోసం చర్చలు జరుపుతామని ప్రజలను పక్కదారి పట్టించే విధానాలు అనుసరించడం దేశ ప్రజలని దేశసార్వభౌమాధికారాన్ని అమెరికా సామ్రాజ్యవాదానికి తాకట్టు పెట్టడమే అన్నారు.మాటల్లో దేశభక్తి, చేతుల్లో బానిసత్వం దేశపు ప్రయోజనాలను తాకట్టు పెట్టిన నరేంద్ర మోడీ ప్రజావ్యతిరేక విధానాలక వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిస్తున్నామన్నారు.అమెరికా అగ్రరాజ్యంతో చేసుకున్న వ్యాపార ఒప్పందం వెంటనే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యూ,రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఎండి చాంద్ పాషా,టీ ఎన్ టి యూ సీ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.మని రామ్ సింగ్,ఎస్జీకేఎస్,సింగరేణి గణి కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఏ.మహేందర్,టీఎస్యూఎస్, కార్యనిర్వాక అధ్యక్షులు నీరటి రాజన్న, టీయూసీఐ,కన్వీనర్,గోకర్ల శంకర్,అలాగే రాజ్ కుమార్,ఎన్నం శంకర్,గైని తిరుపతి,పుల్లూరి పోశం,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులుగృహనిర్బంధాలను ఖండిస్తున్నాం

కొంకుల రాజేష్ అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు




**బెల్లంపల్లి ఫిబ్రవరి 18(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ 22 వార్డులకు ఎన్నికలు జరగగా పొత్తులో భాగంగా బీఆర్ఎస్ అలాగే సిపిఐ 14 వార్డులు గెలవగా కాంగ్రెస్ 7వార్డులు అలాగే ఒక స్వతంత్ర అభ్యర్థి గెలవడం జరిగింది.మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికకు బీఆర్ఎస్ సిపిఐ కి తగిన మెజారిటీ ఉన్న అధికారంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ మంత్రి ఎంపీలు ఈ ఎన్నిక ను వాయిదా వేయటానికి కుటిల ప్రయత్నాలు చేస్తున్నారు.నిన్న కేతనపల్లి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ అలాగే సిపిఐ కౌన్సిలర్ల మీద జరిగినటువంటి దాడి వైఖరిని చూస్తే ప్రజాస్వామ్యం అపహాస్యం పాలవుతుందని కళ్లకు కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుంది.నిన్న జరిగినటువంటి దురాగాతానికి బుధవారం కేతనపల్లి బంద్ కి సిపిఐ బిఆర్ఎస్ బందు పిలుపు ఇవ్వడం జరిగింది.ప్రభుత్వం ఈ బందు కొనసాగకుండా పోలీస్ బలగాలను పట్టణంలోని మోహరించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వనం సత్యనారాయణ నీ అరెస్టు చేసి జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్,మిగతా కామ్రేడ్స్ అందరి ఇంటి వద్ద బీఆర్ఎస్ నాయకుల ఇంటి వద్ద పోలీస్ బలగాలను పెట్టి వారిని ఇంట్లోనే నిర్బంధించి హౌస్ అరెస్టులను చేయడాన్ని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ మంచిర్యాల జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తోందని వారన్నార,మంత్రివర్యులు ఇప్పటికైనా ప్రజల తీర్పును గౌరవించి క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్,ఎన్నికను సజావుగా జరగనివ్వాలని నిర్బంధాలతో తెలంగాణ ప్రజలను అణిచివేయలేరని గ్రహించాల్సిందిగా కోరుతున్నాం...

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్



**ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం తిర్మన్ పల్లి పరిధిలో భూగర్భ జలాల సంరక్షణ లక్ష్యంగా ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న కాంటూరు కందకాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం . పరిశీలించారు. గ్రామ శివారులో సాగుతున్న కాంటూరు కందకాల తవ్వకాలు భూగర్భ జలాల నిల్వలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. పనుల నాణ్యత, కొలతలు, సాంకేతిక ప్రమాణాల అమలు వంటి అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. నిర్దేశిత ప్రమాణాల ప్రకారం పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కార్మికులకు తాగునీరు, నీడ, ప్రాథమిక వైద్య సదుపాయాలు తదితర వసతుల పై ఆరా తీశారు. కార్మికులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలనే దిశగా అధికారులకు సూచనలు ఇచ్చారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పనులు గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల అభివృద్ధికి తోడ్పడటమే కాకుండా, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎతీఎతీశీ సురేందర్, ప్రత్యేక అధికారి సతీష్, ఎశ్రీజూశీ, మండల స్థాయి అధికారులు, సాంకేతిక సిబ్బంది గ్రామ సర్పంచ్ లాల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా

వార్డు ను పరిశుభ్రంగా ఉండేందుకు పరస్పర అవగాహనతో ముందుకు సాగుదాం...

పారిశుద్ధ్య కార్మికులకు దశాదిశా నిర్దేశం చేసిన కౌన్సిలర్ జ్యోతి....





**జనగామ ఫిబ్రవరి 18. (అఖండభూమి న్యూస్):** జనగామ మున్సిపాలిటీలోనే మూడో వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు పారిశుద్ధ్య కార్మికులు, ప్రజలు పరస్పర అవగాహనతో ముందుకు సాగుదామని మున్సిపల్ కౌన్సిలర్ బూడిద జ్యోతి గోపి అన్నారు. బుధవారం నాడు ఆమె బాలాజీ నగర్ రెండవ వీధిలో కూరుకుపోయిన మురుగు కాలువలను పరిశీలించి, మురుగు నీరును తొలగించేందుకు జెసిబి సహాయంతో కృషి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రజల నుండి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డు అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ సహకరించి, పట్టణంలోనే ఆదర్శ వాడుగా తీర్చిదిద్దరుకు కలసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బూడిద గోపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి నజీమా, సిపిఎం కార్యదర్శి గుండు శశిరేఖ, విశ్రాంత ఉపాధ్యాయులు మాసంపల్లి నరసయ్య, నాయకులు సత్తయ్య, గజ్జల నగేష్ రెడ్డి, వార్డు క్షేత్రస్థాయి అధికారి ఎల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## అందరంగా వైభవంగా ఈ యాదగిరిగుట్ట ఆలయ బ్రహ్మోత్సవాలను జరుపుకుందాం

అన్ని శాఖల సమన్వయంతో ముందుకు సాగుదాం....



**భువనగిరి ఫిబ్రవరి 18. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ తిరుపతి గా వేరుగాంచిన శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ బ్రహ్మోత్సవాలను ఫిబ్రవరి 18 నుండి 28 వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హనుమంతరావు చెప్పారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారులకు అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకుండా నిర్వర్తించాలని ఆదేశించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా వీఐపీలను పరిగణలోకి తీసుకొని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ప్రతిరోజు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తు చేశారు. బ్రహ్మోత్సవాలను దిగ్విజయంగా పూర్తి చేసుకుని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలి

## మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి పట్టణంలో తాగునీటి నివారణకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్పర్సన్ ఆదేశించారు, ప్రభుత్వ సలహాదారు గౌ, శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారి సూచన తో బుధవారం పట్టణంలోని బుర్ర మత్తడి ఫిల్టర్ బెడ్లను సందర్శించారు,తగు చర్యల గురించి మున్సిపల్ కమిషనర్,ఏఈ కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది రాబోవు వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని బుర్ర ముత్తడి వద్ద మరో మూడు కొత్త బోర్లతో పాటు ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు చేయాలని ఆదేశించారు బుర్ర మత్తడి వద్ద పరిశుభ్రత పాటించాలని,ప్రతి ఇంటికి తాగునీరు అందించేలా అధికారులు చొరవ చూపాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి ఏఈ వేణు ప్రసాద్ మున్సిపల్ కౌన్సిలర్లు అన్వర్ కాల్ల గణేష్ భాస్కర్ గౌడ్ గడ్డమీద మహేష్ ,అంజద్ ,లడ్డు ,భూపతి ,గంగాధర్ ,వాజిద్, లోలం శ్రీనివాస్ జెర్సీ నర్సింహులు మామిడి లక్ష్మణ్ ఖ లలిత, బబ్లు , మాజీద్ ,జావేద్ యూనుస్, సిద్దిఖ్,గ్యార సాయిలు, మన్సూర్ , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన సర్పంచ్





**రాజపేట ఫిబ్రవరి 18. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని దూది వెంకటాపురం గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణం కోసం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంజూరు చేయించిన భవన నిర్మాణ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నడిమింటి నరేష్ మహిళా సంఘం ప్రతినిధులతో కలిసి భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు గ్రామ మహిళలు, ప్రజల తో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇరగదిండ్ల వెంకటేష్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు రేణుక, జలకొండ రాజమణి, భీమగాని మహేష్, తాడూరి పరమేష్, ఎండి రేష్మ, ఎర్రోళ్ల రవి, గోడిసెల కవిత, భీమగాని విగ్నేష్, వస్పరి మల్లేష్, పంచాయతీ కార్యదర్శి ఎం గాంధీ నాయక్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా విద్యార్థులే ఉపాధ్యాయులై

## పాఠాల బోధన బాధ్యతాభావం పెంపొందించడమే లక్ష్యం



**గండీడ్. ఫిబ్రవరి 18. అఖండ భూమి న్యూస్ :** జిల్లాలోని గండీడ్ మండలం పరిధిలో ఉన్న చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టి విద్యార్థులే ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి తరగతులను నిర్వహించారు. చిన్నారులు ఉపాధ్యాయుల వేషధారణలో బోధన కార్యక్రమాలను చేపట్టడం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల పాత్రలను పోషిస్తూ పాఠశాల నిర్వహణలో భాగస్వాములయ్యారు. జిల్లా విద్యాధికారిగా వంశిక, మండల విద్యాధికారిగా కార్తీక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా మేఘన వ్యవహరించగా, ఇతర విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలను బోధించారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు ఒక్కొక్కరు మాట్లాడుతూ ఉపాధ్యాయ బాధ్యతలు నిర్వర్తించడం ఎంతో సంతోషంగా అనిపించిందని, భవిష్యత్తులో తాము కూడా మంచి గురువులుగా మారాలని సంకల్పించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం పెంపొందించడమే లక్ష్యమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణ దేవి తెలిపారు. ఉపాధ్యాయుల కృషి, బోధనలో ఉన్న సవాళ్లను విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశాన్ని ఈ కార్యక్రమం కల్పిస్తుందని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తరగతులను నిర్వహించడం పాఠశాలలో ఉల్లాసభరిత వాతావరణాన్ని సృష్టించిందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పగిద్యాల్ బోరు కృష్ణయ్య, బి. మల్లేష్, కె. వెంకటయ్య పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాఠశాలలో నిర్వహించిన ఈ వినూత్న కార్యక్రమం విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు విద్య పట్ల ఆసక్తిని మరింతగా పెంచిందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

# కాప్లాపూర్‌లో ప్రథమ శ్రేణి శిక్షణాధికారుల సమగ్ర పరిశీలన







**గండీడ్, ఫిబ్రవరి 18. అఖండ భూమి న్యూస్ :** కాప్లాపూర్ గ్రామంలో ప్రథమ శ్రేణి శిక్షణాధికారులు విస్తృతంగా పర్యటించి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరు గురించి సమగ్రంగా పరిశీలించారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన పథకాల ప్రయోజనాలు ప్రజలకు అందుతున్న విధానాన్ని తెలుసుకునేందుకు అధికారులు వివిధ విభాగాలను సందర్శించి స్థానికులతో నేరుగా మాట్లాడారు. గ్రామంలోని స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశమైన అధికారులు వారి ఆర్థిక స్థితిగతులు, ఉపాధి అవకాశాలు, పొదుపు విధానాలు, ప్రభుత్వ సహాయ పథకాల వల్ల కలిగిన లాభాలపై వివరాలు తెలుసుకున్నారు. సంఘాల ద్వారా మహిళల జీవనోపాధి మెరుగుపడుతున్న తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళలు స్వయం సమృద్ధి సాధించే దిశగా మరింత కృషి చేయాలని సూచించారు. గ్రామ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన అధికారులు విద్యార్థులతో మమేకమై వారి చదువుల పురోగతి, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై ఉపాధ్యాయులను ప్రశ్నించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ చూపాలని సూచించారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రత, మౌలిక సదుపాయాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలు, గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలకు అందిస్తున్న సేవలపై వివరాలు సేకరించారు. చిన్నారుల ఆరోగ్యం, శారీరక-మానసిక అభివృద్ధికి పోషకాహారం అత్యంత అవసరమని అధికారులు పేర్కొన్నారు. గ్రామ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన అధికారులు గ్రామ ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, గర్భిణీ స్త్రీల వైద్య పర్యవేక్షణ, సాధారణ రోగాల నివారణ చర్యలపై ఆరా తీశారు. ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని వైద్య సిబ్బందికి సూచించారు. గ్రామంలో అమలవుతున్న గ్రామీణ ఉపాధి హామీ పనులను పరిశీలించి కార్మికులతో మాట్లాడారు. ఉపాధి పనులు సమయానికి నిర్వహించడంతో పాటు కార్మికులకు న్యాయమైన వేతనాలు అందేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. మిషన్ భగీరథ పథకం ద్వారా గ్రామ ప్రజలకు సరఫరా అవుతున్న తాగునీటి పరిస్థితిని పరిశీలించిన అధికారులు నీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ద్వారా లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణ పురోగతిని కూడా పరిశీలించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా స్థానిక సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో మండల స్థాయి అధికారులు, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామం గండీడ్ మండలం పరిధిలో ఉండగా అధికారుల పర్యటనతో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు మరింత వేగం చేకూరుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మతసామరస్యానికి ప్రతీక నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి..!!

### బైర్లూటి ముర్తుజావలి దర్గాలో ఎం.పీ ప్రత్యేక ప్రార్థనలు,చాదర్ సమర్పణ..!!

### బి.జె.పి జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్.షబానా..!!



**నందికొట్కూరు ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** కులాలు,మతాల కంటే మానవత్వమే మిన్న అని,అందరినీ సమానంగా గౌరవించడమే నిజమైన ప్రజాస్వామ్యమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,లోక్ సభ టీ.డీ.పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి.శబరి మరోసారి చాటిచెప్పారని బీ.జే.పీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు,శ్రీశైలం బీ.జే.పీ అసెంబ్లీ ఇంచార్జి మోమిన్ షబానా అన్నారు.బుధవారం ఆత్మకూరు బి.జె.పి అసెంబ్లీ కార్యాలయంలో షబానా మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి శ్రీశైల పుణ్య క్షేత్రంకు నల్లమల అరణ్యంలో కాలినడకన వెళ్తున్న సందర్భంగా బీ.జే.పీ నాయకులు,కార్యకర్తలు నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి పాదయాత్రకు సంఘీభావం తెలిపాం అన్నారు.ఆత్మకూరు మండలంలోని ప్రసిద్ధిగాంచిన బైర్లూటి ముర్తుజావలి దర్గాను నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి ప్రతి ఏటా కాలినడకన అరణ్యం గుండా వెళ్లుతూ దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి,అత్యంత భక్తిశ్రద్ధలతో చాదర్ సమర్పించడం ప్రత్యేకం అన్నారు.శ్రీశైల నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని బీ.జే.పీ నాయకురాలు షబానా ఆకాంక్షించారు.నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి మతసామరస్యానికి నిలువుటద్దం అని బీ.జే.పీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా కొనియాడారు.హిందూ పండుగైన శివరాత్రి వేళ శ్రీశైల మల్లికార్జునుడి దర్శనానికి వెళ్తూ,మార్గమధ్యలో ఉన్న దర్గాను సందర్శించడం నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి విశాల హృదయానికి నిదర్శనమన్నారు,నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి కేవలం ఒక వర్గానికో,కులానికో పరిమితమైన నాయకురాలు కాదని.హిందూ,ముస్లిం,క్రైస్తవం,ఇలా అందరినీ తన కుటుంబ సభ్యుల్లా భావించే గొప్ప సంస్కారం ఆమెదని,రాజకీయాలకు అతీతంగా,మతాల మధ్య దూరాన్ని తగ్గించి అందరినీ ఏకం చేయడమే లక్ష్యంగా నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి సాగిస్తున్న ఈ పర్యటన నియోజకవర్గంలో ఐక్యతకు కొత్త అర్థాన్ని ఇస్తోందని.ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ,ప్రతి దైవ ప్రార్థనలోనూ ప్రజా క్షేమాన్ని కోరుకునే నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి మతసామరస్యానికి నిలువుటద్దంలా నిలుస్తున్నారని బీ.జే.పీ నాయకురాలు మోమిన్ షబానా అన్నారు.ఒకవైపు నల్లమల అరణ్యం శివనామ స్మరణతో శ్రీశైల యాత్ర చేస్తూనే,మరోవైపు దర్గాలో ప్రార్థనలు నిర్వహించిన నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి తీరుపై స్థానిక ముస్లిం పెద్దలు,ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని,కులమతాల మధ్య చిచ్చు పెట్టే రాజకీయాలకు స్వస్తి పలికి,ఇటువంటి సామరస్య ధోరణి కలిగిన నాయకురాలు తమ నంద్యాల ఎం.పీగా ఉండటం గర్వకారణమని ముస్లిం మత పెద్దలు,బీ.జే.పీ నాయకురాలు మోమిన్ షబానా పేర్కొన్నారు.

# అపోలో ఫార్మసీలో పురుగులున్న 'కంప్లాన్' విక్రయం..!!

### సి.పి.ఐ ఆధ్వర్యంలో నిరసన..!!



**నందికొట్కూరు, ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణంలోని అపోలో ఫార్మసీలో నాణ్యత లేని,పురుగులు పట్టిన ఆహార పదార్థాలను విక్రయించి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని సి.పి.ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.రఘురామ్ మూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం పట్టణంలోని పటేల్ కూడలిలో సి.పి.ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రఘురాం మూర్తి మాట్లాడుతూ పట్టణానికి చెందిన ఒక వినియోగదారుడు సోమవారం సాయంత్రం అపోలో ఫార్మసీలో కొనుగోలు చేసిన 'కంప్లాన్' పౌడర్ ప్యాకెట్‌లో పురుగులు ఉండటాన్ని గమనించి,మంగళవారం సిబ్బందికి చూపించారు.అయితే,సిబ్బంది తమ తప్పును సరిదిద్దుకోకుండా,దీనిని ఇష్యూ చేయవద్దు,రీప్లేస్ చేస్తాము.అంటూ అత్యంత నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం తగదన్నారు.అపోలో వంటి అంతర్జాతీయ సంస్థలు ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి వ్యాపారం చేయడం దుర్మార్గం అని,చిన్న పిల్లలు తాగే పానీయాల్లో పురుగులు రావడం యాజమాన్య వైఫల్యానికి నిదర్శనం.దీనిపై ప్రశ్నించిన వినియోగదారునిపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం వారి అహంకారానికి నిదర్శనం అని మండిపడ్డారు.వెంటనే ఆహార భద్రతా అధికారులు (ఎఫ్.ఎస్.ఓ) సదరు ఫార్మసీపై దాడి చేసి,స్టాక్ మొత్తాన్ని తనిఖీ చేయాలి.అలాంటి ఉత్పత్తి దారుల పై,నిబంధనలు ఉల్లంఘించిన అపోలో ఫార్మసీ లైసెన్స్‌ను రద్దు చేయాలి.బాధ్యతారాహిత్యంగా మాట్లాడిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి.తక్షణమే అధికారులు స్పందించి సదరు సంస్థపై చర్యలు తీసుకోకపోతే,సి పి.ఐ ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ నిరసనలోచేతివృత్తుల సంఘం నాయకులు చంద్ర మౌళి,ఏ.ఐ.టీ.యూ.సీ పట్టణ నాయకులు రాముడు,సుబ్బారాయుడు,ప్రతాప్,మాబాష,జగదీష్ శేక్షావళి,మున్నా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీధర్ శర్మకు ఘన సన్మానం....



**రాజపేట ఫిబ్రవరి 18. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని రఘునాథపురం శ్రీ పాండురంగ ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ యతివర భావానంద భారతి స్వామి అనుగ్రహంతో, శ్రీ విశ్వనాథ గురుదేవుల ఆశీస్సులతో, శ్రీ పాండురంగ స్వామి సంకల్పించిన శతకోటి హరే రామ జప యజ్ఞంలో కీలకంగా వ్యవహరించిన అదరాశి పల్లి శ్రీధర్ శర్మ గ్రామ గ్రామాన భాగవ యత్సేవా సమాజం శాఖలు స్థాపించి, శతకోటి హరే రామ జప యజ్ఞం ఏకాదశి నగర సంకీర్తనలు నేటి వరకు 84 గ్రామాలలో విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించిన రథసారథి ఆదరాసపల్లి శ్రీధర్శర్మను శ్రీ పాండురంగ ఆశ్రమం నామ ప్రచార శిరోమణి పురస్కార బిరుదుతో సత్కరించిన సందర్భాన్ని ప్రశ్నించడం బుధవారం నాడు రఘునాథపురం గ్రామం సతీ సమేతంగా వచ్చిన శ్రీధర్ శర్మ పుణ్య దంపతులకు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో, చేనేత శాలువతో ఘనంగా సన్మానించి, సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఏకాదశి నగర సంకీర్తన భగవత్సేవా సమాజం శాఖ భక్త గుణం సభ్యులను ఉద్దేశించి నామ ప్రచార శిరోమణి శ్రీధర్ శర్మ మాట్లాడుతూ కలి, కల్మష, నాశని, హరే రామ, హరే కృష్ణ మహా తారక మంత్రమని అన్నారు. కలియుగంలో భగవాన్ నామస్మరణ ఒక్కటే ముక్తికి మార్గం అని చెప్పారు. భగవంతున్ని ప్రార్థించండి మూలధనమని, ప్రతి ఒక్కరూ నామ జపం, నామ సంకీర్తన, భజన కార్యక్రమాలు అందర్నీ ఆధ్యాత్మిక చింతనతో పాటు భక్తి భావం పెంపొందిస్తాయని వివరించారు.



గ్రామంలో ప్రతి ఏకాదశికి పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు, నగర సంకీర్తనలు పాల్గొని భగవాన్ నామాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. రఘునాథపురం గ్రామం భగవాన్ నామ ప్రచారంలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన వారందరినీ ఆయన పేరుపేరునా అభినందించి, ఆశీర్వదించారు. అనంతరం శ్రీ పాండురంగ ఆశ్రమ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేసి, భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏకాదశి భగవత్సేవా సమాజం సభ్యులు వల్లకాటి బాబురావు, సామల భాస్కర్, బెజగం ఆత్మలింగం, సామల రమేష్, మాదూరి సునంద, దుడుక బాలమని, చెట్లపల్లి శ్రీధర్, బింగి శివరాజ్, బిజ్జాల నరసింహులు, రేగొండ వెంకటేశం, చేన్న బాల సిద్ధులు, మాదూరి స్వామి, తదితరులు పాల్గొన్నారు....

# అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు పులి ప్రసాద్



**జగ్గంపేట ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** అంబేడ్కర్ భవనానికి ఇచ్చిన స్థలములో సోమవారం అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేసి అంబేడ్కర్ గారి భవన నిర్మాణ పనులు ఆయన విగ్రహంతో ప్రారంభిస్తామని భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు పులి ప్రసాద్ అన్నారు జగ్గంపేటలో అంబేడ్కర్ భవనం కావాలని గత ప్రభుత్వం నుండి కృషి చేయగా 2025 సంవత్సరం డిసెంబర్ 4వ తేదీన జిల్లా కలెక్టర్ అంబేడ్కర్ భవనం కోసం సర్వే నెంబర్ 59 లో 30 సెంట్లు స్థలాన్ని భవనానికి ఇమ్మని ఆదేశాలు ఇచ్చినారు ఆదేశాలు ఇచ్చి రెండు నెలలు గడుస్తున్నా కాలయాపన అవుతున్నది అధికారులు అంబేడ్కర్ భవనం అనేసరికి త్వరగా స్పందించడం లేదు కలెక్టర్ గారు ఇచ్చిన ఆదేశాల మేరకు సోమవారం 30 సెంట్లు స్థలములో అంబేడ్కర్ గారి విగ్రహం ఏర్పాటు చేసి భవన నిర్మాణం కోసం కృషి చేస్తామని నియోజకవర్గంలో ఉన్న దళిత నాయకులను ప్రజల సమక్షంలో విగ్రహం ఏర్పాటు చేస్తామని పులి ప్రసాద్ అన్నారు.

# స్టేట్ రిసోర్స్ పర్సన్ గా అద్దరి శ్రీనివాసరావు ఎంపిక



**ఆలమూరు, ఫిబ్రవరి 18(అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాథమిక విద్యలో భాగంగా ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'గ్యారంటీడ్ ఎఫ్.ఎల్.ఎన్' కార్యక్రమ పర్యవేక్షణకు సంబంధించి, అధికారులకు శిక్షణ ఇచ్చేందుకు రాష్ట్రస్థాయి రిసోర్స్ పర్సన్‌గా అద్దరి శ్రీనివాసరావు ఎంపికయ్యారు. విజయవాడలోని సెయింట్ మేరీస్ స్టెల్లా కాలేజీలో నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమానికి డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా నుండి మొత్తం ఆరుగురు ఎంపికవ్వగా, అందులో ఆలమూరు మండలం కండ్రికపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన అద్దరి శ్రీనివాసరావు కి చోటు దక్కించుకున్నారు. ఈ విషయాన్ని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి పిల్లి రాంబాబు, మండల విద్యాశాఖ అధికారులు బి. అప్పాజీ, నేదునూరి రాజు సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలియజేశారు.

# చింతా వారి రజస్వల వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిర్ల, డాక్టర్ చల్లా



**ఆలమూరు, ఫిబ్రవరి 18(అఖండ భూమి న్యూస్):** ఆత్రేయపురం మహరాజా ప్యాలెస్ నందు బుధవారం జరిగిన చింతా జ్యోతిబాబు,సత్యవేణి దంపతుల ఏకైక కుమార్తె చిరంజీవి హేమశ్రీ లక్ష్మి రజస్వల వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి దీవించిన వైయస్సార్ సిపి డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు.ఈ కార్యక్రమంలో చల్లా నానాజీ,వాసంశెట్టి సాయిబాబా,పంచాయితీ బోర్డు మెంబర్లు ఎలుగుబంటి బూరయ్య, ఎరుకొండ గణేష్, లంకె వెంకటరెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ శ్రీపతి వీర్రాజు,గంటా వీర్రాజు,కోలా నాని,చల్లా సత్తిబాబు,సామంతుల నాని,తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ సూచన....



**భువనగిరి ఫిబ్రవరి 18. (అఖండభూమి న్యూస్):** రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో అన్ని శాఖల అధికారులు, ముస్లిం మైనార్టీ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఎటువంటి ఆటంకాలు ఎదురుగా కాకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు....

# సెంటర్ కమిటి, దీక్ష భూమి కమిటీ నిర్లక్ష్యం

### గేట్లు బద్దలు కొట్టి లోనికి పోతున్నా పశువులు.



**ఆసిఫాబాద్ ఫిబ్రవరి 18 అఖండ భూమి న్యూస్ :** కొమురంభీం జిల్లా, ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లోనే అతిపెద్ద బౌద్ధుల పవిత్ర స్థలం లుంభిని దీక్ష భూమి. ఈ దీక్ష భూమి సంరక్షణ కై కమిటీ కూడా చేయడం జరిగింది కొన్ని అనివార్య కారణాల వలన దీక్ష భూమి పరిస్థితి ఇదిగో ఇలా అయింది చూస్తుంటే బాధగా ఉంది. ఇంతకు ముందు సుధాకర్ దుర్గే. అతను కూడా బాద్యులు అయి ఉండి బర్లు తిరుగుతున్నా వీడియో పెట్టడం చూశాము. మన సమాజం చేసిన చిన్న తప్పు ఈ రోజు దీక్ష భూమి పరిస్థితి. సమాజం చేసిన తప్పు అంటే వేరే అనుకోవద్దు. 5 గురు పెద్దమనుషులు గా చలామణి అవుతున్న వారి తప్పుడు మాటలు విని ఈ దారికి తీసుకొచ్చినారు. ఇప్పుడు ఇది పరిస్థితి.మన సమాజం బాగుపడాలంటే ఈ ఐదుగురుని పక్కన పెట్టి నప్పుడే అవుతుంది. దీనికి సెంటర్ కమిటి, దీక్ష భూమి కమిటి సభ్యులు బాద్యులే. కావున ఇకనైనా నైతికంగా బౌద్ధ పవిత్ర స్థలాన్ని సంరక్షించుకోవాలని కోరుకుంటున్నాను. ఇది మన సామాజిక బాధ్యత.

# బిక్షపతి మరణం ఎర్రజెండాకు తీరని లోటు

### సిపిఐ జిల్లా నాయకులు వెంకటేష్...



**ఆలేరు ఫిబ్రవరి 18. (అఖండభూమి న్యూస్):** తాను నమ్మిన సిద్ధాంతం కోసం కొద్దివరకు కట్టుబడి, దోపిడి రహిత సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా పనిచేసిన బిక్షపతి మరణం ప్రజా ఉద్యమాలకు, ఎర్ర జెండాకు తీరని లోటు అని సిపిఐ జిల్లా నాయకులు చెక్కా వెంకటేష్ అన్నారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన చౌడబోయిన బిక్షపతి (74) మరణించిన విషయం తెలుసుకున్న ఆయన పార్టీ నాయకులతో కలిసి బిక్షపతి నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహం పై ఎర్రజెండాను కప్పి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజా పోరాటాలే ఊపిరిగా జీవించిన బిక్షపతి పోరాటాలు నేటితనం యువతరానికి ఆదర్శనీయమని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, నాయకులు పరుశురాములు, నాయకులు గొట్టిపాముల శ్రీనివాసరాజు, గిరిబోయిన స్వామి, నమిల స్వామి, బిక్షపతి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కౌన్సిలర్ నీరజ



**ఆలేరు ఫిబ్రవరి 18. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను బుధవారం నాడు కౌన్సిలర్ జెట్ట నీరజ సిద్ధులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. వాటిలోని పారిశుధ్య పనులపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.

## కొంరెడ్డిపల్లిలో విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం పంపిణీ



**గండీడ్. ఫిబ్రవరి 18 అఖండ భూమి న్యూస్ :** విద్యార్థుల విద్యాభివృద్ధి, ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడే సేవా కార్యక్రమాల భాగంగా ఎన్‌జీవీఎంఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సార్థక కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొంరెడ్డిపల్లిలో నిర్వహిస్తున్న సాయంత్రం అధ్యయన సమయాల్లో పాల్గొంటున్న విద్యార్థులకు పోషకాహారంతో కూడిన సాయంత్రం అల్పాహారం అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు చదువుపై మరింత దృష్టి సారించేలా, పాఠశాలలోనే అదనపు అధ్యయనానికి ప్రోత్సాహం కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. పాఠశాల అనంతరం విద్యార్థులు అలసట లేకుండా చదువుపై దృష్టి పెట్టేందుకు తగిన ఆహారం అందించడం అవసరమని వారు పేర్కొన్నారు. సాయంత్రం అధ్యయన సమయాల్లో విద్యార్థులు పాఠ్యాంశాలను పునశ్చరణ చేసుకోవడంతో పాటు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో సందేహాలను నివృత్తి చేసుకుంటున్నారని తెలిపారు. అల్పాహారం అందించడంతో విద్యార్థుల్లో ఉత్సాహం పెరిగిందని, చదువుపై ఆసక్తి మరింతగా పెరిగిందని ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సేవా కార్యక్రమం వల్ల విద్యార్థులకు శారీరకంగా, మానసికంగా తోడ్పాటు లభిస్తోందని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలోని విద్యాభివృద్ధికి తోడ్పడుతూ విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపరచడానికి చేపడుతున్న ఇలాంటి సేవా కార్యక్రమాలు అభినందనీయమని గ్రామ పెద్దలు తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.

## యుక్తవయసు బాలబాలికల దినచర్యపై సర్పంచ్‌ల విస్తృత చర్చలు

### గ్రామీణాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని అభిప్రాయం



**గండీడ్. ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** గ్రామీణాభివృద్ధి దిశగా సర్పంచ్‌లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా యుక్తవయసు బాలురు, బాలికల దినచర్య, వారి అభివృద్ధి, సామాజిక పరిస్థితులపై సర్పంచ్‌లు విస్తృతంగా గ్రూప్ చర్చలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో యువత ఎదుర్కొంటున్న సమస్యలు, వారి భవిష్యత్ లక్ష్యాలు, విద్యా పురోగతి వంటి అంశాలపై సర్పంచ్‌లు పరస్పరం అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా యుక్తవయసులో ఉన్న బాలబాలికలు ఉదయం నుండి రాత్రి వరకు అనుసరించాల్సిన సరైన దినచర్యపై చర్చించారు. విద్యాభ్యాసం, క్రీడలు, వ్యాయామం, సాంస్కృతిక కార్యక్రమాలు, పుస్తక పఠనం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని సర్పంచ్‌లు సూచించారు. ప్రస్తుతం మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాల అధిక వినియోగం వల్ల విద్యా ప్రమాణాలు, ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. యువతలో మంచి అలవాట్లు పెంపొందించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. బాలబాలికల్లో వ్యక్తిత్వ వికాసం, శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం పెంపొందించేందుకు గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు, క్రీడా పోటీలు, సాంస్కృతిక వేడుకలు నిర్వహించాలని సూచించారు. గ్రూప్ చర్చ అనంతరం సర్పంచ్‌లు తమ అభిప్రాయాలను ప్రదర్శన రూపంలో వివరించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి యువతే భవిష్యత్ బలమని, వారి సక్రమ దిశలో అభివృద్ధి కోసం గ్రామ పంచాయతీలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమం సర్పంచ్‌లకు గ్రామాల్లో యువత సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు.

## అబ్దుల్ కలాం కుటుంబాన్ని పరామర్శించిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి.



**జాడి దిలీప్ కుమార్ జిల్లా ఇంచార్జి ప్రతినిధి. ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** కొమురంభీం జిల్లా, ఆసిఫాబాద్ నియోజకవర్గం, కెరమేరి మండల మాజీ వైస్ ఎంపీపీ అబ్దుల్ కలాం మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఈరోజు వారి నివాసానికి చేరుకుని,అబ్దుల్ కలాం తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మెంగ్రె ఆకాష్, బిఆర్ఎస్ నాయకురాలు మర్సకోల సరస్వతి, కౌన్సిలర్ చిలువేరు వెంకన్న, దూడల అశోక్, తుకారాం, సందీప్ మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ అభివృద్ధి ధ్యేయంగా పనిచేసిన కేసిఆర్



**ఆలేరు ఫిబ్రవరి 18. (అఖండభూమి న్యూస్):** యావత్ తెలంగాణ సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం పరితపించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారని ఆలేరు మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. మంగళవారం రాత్రి బిఆర్ఎస్ నాయకులు పాశికంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కేసీఆర్ జన్మదిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ చేసిన పోరాటాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బేతి రాములు, మాజీ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్, ఎనిమిదవ వార్డు అధ్యక్షులు నారాయణ సిద్ధిరాములు, నాయకులు బీజని మధు, చిన్నారులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పెంచికల్పేట్ మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో 108 అంబులెన్స్ ఏర్పాటు చేయండి

### ఎమ్మెల్యే డా పాల్వాయి హరీష్ బాబు కి వినతి పత్రం అందించిన సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్



**కాగజ్ నగర్ ఫిబ్రవరి 18అఖండ భూమి న్యూస్ :** కొమురం భీమ్ జిల్లా,పెంచికల్పేట్ మండల కేంద్రం లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెంచికల్పేట్ యందు 108 అబులెన్స్ లేని కారణంగా అత్యవసర పరిస్థితులల్లో ప్రజల ప్రాణాలు రక్షించుటలో తీవ్రమైన ఇబ్బందులు కలుగుతున్నాయని, వర్ష కాలంలో అయితే గతంలో గర్భిణీ మహిళా లకు వైద్యం కోసం తీవ్ర ఇబ్బందులు కలిగిన వి, వైద్యం అందక ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు కి సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించడం జరిగింది. చప్పిడి ప్రకాష్ గత కొన్ని సంవత్సరాలనుండి తన సొంత ఖర్చులతో ప్రజల కు అనేక సేవా కార్యక్రమాలు చేశారు. వృద్ధులకు దుప్పట్లు, అనాథ లకు, నిత్యావసర వస్తువులు, కరోనా సమయంలో బియ్యం, పప్పులతో పాటు మరెన్నో సరుకులు అందజేశారు, అనారోగ్యం తో ఉన్నవారి ఆర్థిక సహాయం చేయడం, పేదవాళ్ళు మరణిస్తే వారి కుటుంబానికి, ఆర్థిక సహాయం చేయడం, ఎలా ఎన్నెన్నో సేవకార్యక్రమాలు చేయడం జరిగింది. ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు తన సేవకార్యక్రమాలను గురించి, వెంటనే స్పందించి, ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనుకూలంగా స్పందించి పెంచికల్పేట్ మండలము కేంద్రం యందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108 అంబులెన్స్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

## మీడియేషన్‌తో పెండింగ్ కేసులకు పరిష్కారం సాధ్యం

### శిక్షణ పొందిన న్యాయవాదులు సమర్థంగా సేవలందించాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత సూచన




**మహబూబ్ నగర్. ఫిబ్రవరి 18. అఖండ భూమి న్యూస్ :** జిల్లా కేంద్రం కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను మీడియేషన్ ద్వారా వేగంగా పరిష్కరించేందుకు శిక్షణ పొందిన న్యాయవాదులు చొరవ చూపాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత సూచించారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఎంపికైన న్యాయవాదులకు నిర్వహించిన 40 గంటల ప్రత్యేక మీడియేషన్ శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. ఈ కార్యక్రమం ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె శిక్షణ పొందిన న్యాయవాదులను ఉద్దేశించి ప్రసంగించారు. న్యాయ వ్యవస్థలో పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడంలో మీడియేషన్ కీలక పాత్ర పోషిస్తుందని ఆమె పేర్కొన్నారు. కోర్టు ద్వారా కేటాయించబడే కేసుల్లో న్యాయవాదులు పరస్పర చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలని సూచించారు. వివాదాల్లో ఉన్న పక్షాల మధ్య అవగాహన పెంపొందించడం ద్వారా దీర్ఘకాలిక పరిష్కారాలు సాధ్యమవుతాయని తెలిపారు. జిల్లాలోని పలు కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను ఇప్పటికే గుర్తించినట్లు వెల్లడించారు. రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ నుంచి ఆదేశాలు అందిన వెంటనే ఆయా కేసులను శిక్షణ పొందిన న్యాయవాదులకు అప్పగించనున్నట్లు తెలిపారు. మీడియేషన్ ప్రక్రియలో సహనం, చర్చా నైపుణ్యం, న్యాయపరమైన అవగాహన ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. ఈ శిక్షణలో భాగంగా తమిళనాడుకు చెందిన ప్రత్యేక శిక్షకులు మీడియేషన్ విధానాలు, వివాద పరిష్కార మెలకువలు, చర్చా పద్ధతులపై సమగ్ర శిక్షణ అందించినట్లు తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రాయోగికంగా అమలు చేసి ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా కృషి చేయాలని న్యాయవాదులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి ఇందిరా ఆధ్వర్యంలో నిర్వహించారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన న్యాయవాదులకు సర్టిఫికెట్లు అందజేయగా, శిక్షణ అందించిన ప్రత్యేక ట్రైనర్లను జిల్లా జడ్జి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, న్యాయ సేవా సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. మీడియేషన్ శిక్షణ కార్యక్రమం ద్వారా న్యాయవాదుల్లో నైపుణ్యం పెంపొందించడమే కాకుండా ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించేందుకు ఇది దోహదపడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. జిల్లాలో న్యాయ వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేయడానికి ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు.

## కాగజ్ నగర్ మున్సిపాలిటీకి బిఆర్ఎస్ కబంధహస్తాల నుండి విముక్తి కల్పించాం

### డా.పాల్వాయి హరీష్ బాబు. సిర్పూర్.టీ. శాసనసభ్యులు



**కాగజ్ నగర్ ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** కొమురంభీం జిల్లా సిర్పూర్ నియోజకవర్గం,కాగజ్ నగర్ : పట్టణంలోని ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు నివాసంలో విలేకరుల సమావేశంలో పాల్గొని ప్రసంగించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న జరిగిన మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ పరోక్ష ఎన్నిక సందర్భంగా ఒకే విషయంపై తాను దృష్టి పెట్టినట్లు తెలిపారు. కేవలం బిఆర్ఎస్ కబంధహస్తాల నుండి కాగజ్ నగర్ మున్సిపాలిటీని విడిపించడానికి చేసిన ప్రయత్నంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థికి తాను ఓటు వేయడం జరిగిందని తెలిపారు. తాను అడ్డుగోడలా నిలబడకపోతే బిఆర్ఎస్ చేతికి కాగజ్ నగర్ మున్సిపాలిటీ వెళ్లేదని, గతంలో జరిగిన అరాచకాలు కబ్జాలు మళ్లీ మళ్లీ పునరావృతం అయ్యేవి అని తెలిపారు. కేవలం ఇదే లక్ష్యంతో తాను పనిచేసినట్లు తెలిపారు. పార్టీని గాని, వ్యక్తిని గాని , మతాన్ని గాని తాను చూడలేదని, చైర్మన్ గా కాంగ్రెస్ అభ్యర్థి మరియు వైస్ చైర్మన్ గా బిజెపి అభ్యర్థి గెలవడంతో బిఆర్ఎస్ కు పూర్తిగా మున్సిపాలిటీలో అవకాశం లేకుండా చేశామని తెలిపారు.ఎన్ని కుట్రలు కుటంత్రాలు పన్నినా , తాయిలాలిచ్చినా వాటిని జయించి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ అరాచకం లేకుండా చేశామని తెలిపారు. తాను మున్సిపల్ ఎన్నికల సందర్భంగా హిందూ మహిళను చైర్మన్ చేస్తామని హామీ ఇచ్చామని, కానీ బిజెపికి వచ్చిన ఐదు సీట్లతో అది సాధ్యం కాలేదని తెలిపారు. గత ఎన్నికల్లో 22 సీట్లు వచ్చిన బీఆర్ఎస్ కు ఈసారి 11 సీట్లకే పరిమితం చేసి ప్రజలు తిరస్కరించారని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప వైస్ చైర్మన్ విషయంలో పార్టీని చూడలేదని చెప్పారని, తాను అదే ఒరవడిలో భాగంగా చైర్మన్ అభ్యర్థి విషయంలో పార్టీని చూడలేదని అన్నారు. భాజప్త తాను చెయ్యి ఎత్తి ఓటు వేసిన విషయాన్ని ప్రజలందరూ గమనించారని, లోపాయికారి ఒప్పందం చేసుకోవాల్సిన అవసరం తనకు ఏమాత్రం లేదని తెలిపారు.కాగజ్ నగర్ మున్సిపాలిటీ కోసం కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుంటే నష్టం ఏం వచ్చింది.రాష్ట్ర ములో కాంగ్రెస్ బిఆర్ఎస్ ల పొత్తుతో ఎన్నో మున్సిపాలిటీలను చేజెక్కించుకున్నారని అలాగే బిఆర్ఎస్ ఎంఐఎం పొత్తుతో కూడా చాలా మున్సిపాలిటీలను గెలిచారని తెలిపారు.ఇప్పుడు కాగజ్ నగర్ మున్సిపాలిటీ లో ఎంఐఎం మద్దతుతో వైస్ చైర్మన్ గా ఎన్నికైన డా.అనిత చేసిన ఆరోపణలను ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నానని తెలిపారు. హిందువులపై సవతి తల్లి ప్రేమ ఒలక బోస్తున్న కోనేరు కోనప్ప గతంలో ఎన్నడూ హిందువులకు అవకాశం ఇవ్వలేదని, ఇప్పుడు ఓడిపోయే పరిస్థితుల్లో ఒక హిందూ మహిళను చైర్మన్ గా ప్రోజెక్టు చేసి వారిని కూడా మోసం చేశారని తెలిపారు. ప్రజలకు తానేంటో తెలుసని, కోనప్ప లాగా డబుల్ గేమ్ నాటకాలు ఆడాల్సిన అవసరం లేదని, అభివృద్ధి విషయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటామని తెలిపారు. కేవలం అంశాల వారీగా తాను మద్దతు తెలిపానని, తాను పక్కకు తొలిగితే టిఆర్ఎస్ అరాచకాలతో కాగజ్ నగర్ పట్టణం మళ్లీ అల్లకల్లోలం అవుతుందనే ఉద్దేశంతో ముందుకు వెళ్లామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు విశ్వేశ్వరరావు,గజ్జల లావణ్య - లక్ష్మణ్,మిట్టపల్లి కమల, మాజీ కౌన్సిలర్లు సిందం శ్రీనివాస్, దెబ్బటి శ్రీనివాస్, బాల్కశ్యామ్, దెబ్బటి శ్రీనివాస్ (బాలాజినగర్ ), కోంద్ర మనోహర్ గౌడ్, ఎలముల్ మల్లన్న, నాయకులు చిలువేరు ప్రవీణ్, అరుణ్ లోయా, గొల్లపల్లి వీరభద్ర చారి, చిప్పకుర్తి శ్రీనివాస్, ఒడ్డేటి నాని, రాచర్ల మహేష్ యాదవ్, డోంగ్రే కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు




**మహబూబ్ నగర్. ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** శాంతియుతంగా నిర్వహించాలి నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : జిల్లా ఎస్పీ వేడుకలు, ర్యాలీల నిర్వహణలో శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా ఎస్పీ డి. జానకి నిర్వాహకులకు స్పష్టం చేశారు. జిల్లాలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా నిర్వహించబడే కార్యక్రమాలు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, శాంతియుత వాతావరణంలో జరగాలని ఆమె సూచించారు. ఈ నేపథ్యంలో ఉత్సవాల నిర్వహణకు సంబంధించి కఠిన నిబంధనలు జారీ చేశారు. జిల్లాలో ర్యాలీలు, సమావేశాలు నిర్వహించాలనుకునే నిర్వాహకులు ముందుగా పోలీసుల అనుమతి తప్పనిసరిగా పొందాలని ఎస్పీ తెలిపారు. పోలీసు శాఖ సూచించిన మార్గాల్లోనే ర్యాలీలు నిర్వహించాల్సి ఉంటుందని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా సమయపాలన పాటించాలని సూచించారు. ముఖ్య రహదారులను దిగ్బంధం చేయకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. డీజేలు, అధిక శబ్ద పరికరాల వినియోగం పూర్తిగా నిషేధమని, శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ స్పష్టం చేశారు. అశాంతి లేదా ఉద్రిక్తతలకు దారితీసే నినాదాలు, ప్రవర్తన పూర్తిగా నివారించాలని హెచ్చరించారు. ర్యాలీల భద్రత కోసం నిర్వాహకులు స్వచ్ఛంద సేవకులను నియమించాలని సూచించారు. మహిళలు, పిల్లలు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ర్యాలీలో పాల్గొనే వాహనాలు నియంత్రిత వేగంతో నడపాలని పేర్కొన్నారు. ప్రజా ఆస్తులకు నష్టం జరిగితే నిర్వాహకులే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మద్యం సేవించి ర్యాలీలలో పాల్గొనడం పూర్తిగా నిషేధమని, అత్యవసర వాహనాల రాకపోకలకు మార్గం ఖాళీగా ఉంచాలని ఎస్పీ ఆదేశించారు. పోలీసు సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాల్సిందేనని పేర్కొన్నారు. అనుమతి నిబంధనలు ఉల్లంఘించినా, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీజేలు లేదా నిషేధిత శబ్ద పరికరాలు వినియోగించినట్లయితే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చట్టవ్యతిరేక చర్యలు, శాంతిభద్రతలకు భంగం కలిగించే కార్యక్రమాలపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు నిర్వాహకులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని ఎస్పీ కోరారు. నిబంధనలు పాటిస్తూ వేడుకలు నిర్వహించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు.

## అంబేద్కర్ భవనానికి స్థలం ఇవ్వండి

**జగ్గంపేట ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** అంబేద్కర్ భవనానికి స్థలం ఇవ్వాలని బహుజన సమాజ్ పార్టీ జగ్గంపేట ఇంచార్జ్ జుత్తుక నాగేశ్వరరావు డిమాండ్ చేశారు జగ్గంపేట నియోజకవర్గంలో సుమారుగా 10 వేల మంది దళితులు ఏవైనా ఫంక్షన్లు చేసుకోవాలంటే స్థలము లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు అని గత వైసిపి ప్రభుత్వం ఉన్నప్పుడు అప్పటి ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబుని కోరగా అంబేద్కర్ భవనం కోసం సర్వేనెంబర్ 59 లో 30 సెంట్లు స్థలాన్ని చూపించి సర్వే చేయిపించి కలెక్టర్ కు ప్రపోజల్ పంపినారు సి ఎస్ ఆర్ ఫండ్ నుండి కోటి రూపాయలు కావాలని ప్రపోజల్ చేసినారు ఫైల్ అంతా రెడీ అయ్యే సమయానికి ఎన్నికలు వచ్చి ప్రభుత్వం మారడంతో దగ్గరగా వచ్చిన ఫైలు ఆగిపోయినది తరువాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానిక శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ గారిని అలాగే కలెక్టర్ గారికి కాపు కళ్యాణమండపంలో మొట్ట మొదటిగా ఏర్పాటు చేసిన మీటింగ్ కు అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ వారు దళిత నాయకులు అందరూ కలిసి జరిగిందంతా వివరించగా ఆ మీటింగ్ కి ముఖ్య అతిథులుగా వచ్చిన సీనియర్ టిడిపి నాయకులు ఎమ్మెల్సీ యనమల రామకృష్ణుడు గారికి నెహ్రూ గారే దగ్గరుండి మెమోరాండం అందించినారు ఇది జరిగి రెండు సంవత్సరములు అవుతున్న అంబేద్కర్ భవన స్థలానికి నిధులు రాలేదని శాసనసభ్యులు వారిని అడగగా అంబేద్కర్ మీకే కాదు మాకు అంబేద్కర్ అని చెప్పి ఇండస్ట్రియల్ పార్కు కి శంకుస్థాపన చేశారు నిధులు కేటాయించి వర్క్ మొదలుపెట్టి ఉన్నారు. అదే అంబేద్కర్ భవనానికి స్థలం ఇంతవరకు స్థలం గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు అయితే నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో పీజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేయగా ఎక్కడ ఫైల్ అక్కడే ఆగిపోయినాయి అని లెటర్ పూర్వకంగా సమాచారం అందించినారు దీనిపై జిల్లా కలెక్టర్ గారిని కలవగా ఎక్కడైతే ఆగిందో ఆ రికార్డు అంత తెప్పించుకుని 4/12/2025వ తేదీన సర్వేనెంబర్ 59, 30 సెంట్లు స్థలం స్థానిక తహశీల్దార్ గారికి ఆర్డర్స్ ఇచ్చినారు రెండు నెలలు గడుస్తున్నా తహశీల్దారు గారు కాలయాపన చేస్తున్నారు తప్పించి స్థలాన్ని అప్పగించడానికి ఇష్టపడడం లేదు . ఆయన వద్దకు రోజుకి రెండుసార్లు వెళుతున్నాము ఇదిగో అదిగో అంటున్నారు తప్పించి స్థలం అయితే ఇవ్వడం లేదు రోజు సమయం కాలేయాపన అవుతుంది అదే ఎమ్మెల్యే గారికి స్థలం కావాలి అంటే క్షణాల పైన వెళ్లి మరీ అప్పగిస్తున్నారు అంబేద్కర్ భవనం అనేసరికి ఎటువంటి చలనం కనిపించడం లేదు కలెక్టర్ గారు ఇచ్చిన ఆదేశాల ప్రకారం



సర్వేనెంబర్ 59 లో 30 సెంట్లు స్థలాన్ని అంబేద్కర్ భవనానికి మేమే స్వాధీనం చేసుకుని అంబేద్కర్ భవనం నిర్మించుకుంటామని బహుజన్ సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అడ్వైజర్ మరియు జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి జుత్తుక నాగేశ్వరావు ఆగ్రహం వ్యక్తం చేశారు

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి, జ్యోతుల నవీన్ కి వస్తున్న ప్రజాభిమానం చూసి ఓర్వలేకే పాఠం శెట్టి సూర్యచంద్ర అసత్య ఆరోపణలు

### మతిభ్రమించి మాట్లాడుతున్న సూర్యచంద్ర నోరు అదుపులో పెట్టుకో ఖబర్దార్..... గండేపల్లి మండల టిడిపి, జనసేన నాయకులు



**కాకినాడ జిల్లా గండేపల్లి ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం తాళ్లూరు శ్రీ సాయి రైస్ ఇండస్ట్రీస్ ఆవరణలో గండేపల్లి మండలం తెలుగుదేశం, జనసేన నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కందుల చిట్టిబాబు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి కోర్పు సాయి తేజ, పుష్కర ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు, నాయకంపల్లి, మల్లేపల్లి, గండేపల్లి సొసైటీ చైర్మన్ లు పాలకుర్తి ఆదినారాయణ, దిడ్డి చిన్న శ్రీను, కంటిపూడి సత్యనారాయణ, మురారి, ఉప్పలపాడు, తాళ్లూరు సర్పంచులు జాస్తి వసంత్, అడబాల రామాంజనేయులు, ఎస్ వీరబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనసేన నాయకులు సింగులూరి రామ్దీప్, గండేపల్లి, తాళ్లూరు గ్రామ టిడిపి అధ్యక్షులు బొల్లం రెడ్డి రామకృష్ణ, కోంద్రు అప్పలరాజు మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గం 318 కోట్ల రూపాయలతో మా నాయకుడు జ్యోతుల నెహ్రూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తుంటే వార్వలేక ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పాఠంశెట్టి సూర్యచంద్ర అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండలంలోని ప్రతి గ్రామంలోని జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను టిడిపి నాయకులు గ్రాంట్లుతో సహా వివరించారు. జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పాఠశాలకు మౌలిక వసతులు, పేద ఆడబిడ్డలకు పెళ్ళికానుక రెండు కోట్ల రూపాయలు, 500 మందికి 80 లక్షల ఖర్చుపెట్టి మెగా డీఎస్సీ ఉచిత కోచింగ్ ఇప్పించి దాదాపు 30 మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు రావడానికి కృషి చేశారని జగ్గంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు ప్రజల్లో విపరీతమైన ప్రజా అభిమానం రావడంతో మొన్న జిల్లా టిడిపి అధ్యక్షుడిగా జ్యోతుల నవీన్ ప్రమాణ స్వీకార మహోత్సవం 20,000 మంది బైకులతో ర్యాలీగా రావడం, ఫిబ్రవరి 7, 8 ,9 తేదీల్లో ఇర్రిపాకలో జరిగిన శ్రీనివాస కళ్యాణం, సత్యదేవ కళ్యాణం, శివపార్వతుల కళ్యాణం లకు వేలాదిగా వచ్చి విజయవంతం చేయడం ఇవన్నీ చూసిన సూర్యచంద్ర డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నాడని నీవు జనసేనలో ఉండగా దేశ విదేశాల్లో జన సైనికులు నుండి కోట్లాది రూపాయలు డొనేషన్ స్వీకరించి ఇండిపెండెంట్ అభ్యర్థిగా కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టావని ఇప్పుడు కూటమి పార్టీలను విమర్శిస్తున్నామని ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకుని ఉంటే మంచిదని లేదంటే కూటమి కార్యకర్తలు నీకు తగిన బుద్ధి చెబుతారని వారు తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కురుకూరి చౌదరి, కంటిపూడి రామారావు, పాలచర్ల సత్యనారాయణ, పైన్నీ వెంకటేశ్వరరావు, బొండా శీను బాబు, ఎంపీటీసీ శివ గోవిందు, నక్క వెంకటేష్, కట్టు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# బే షరతుగా షబ్బీర్అలీ కి క్షమాపణ చెప్పాలి

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంతరెడ్డి..**

**షబ్బీర్ అలీ రాజకీయాల్లో మచ్చలేని మనిషి..**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్);** షబ్బీర్ అలీకిని విమర్శించే స్థాయి ఎమ్మెల్యే రమణారెడ్డికి లేదు?. నిజాయితీ పరుడువు అయితే నీవు ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. కామారెడ్డి అభివృద్ధి కోసం పాటుపడాలి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు హితవు పలికారు. ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అని విమర్శించే సాయి కామారెడ్డి ఎమ్మెల్యే రమణారెడ్డికి లేదని దోమకొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండల పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు అనంతరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామీలు మాట్లాదారు. రాజకీయ భిక్ష పెట్టింది షబ్బీర్లే అని మర్చిపోయిన సంగతి గుర్తు చేశారు. గతంలో షబ్బీర్ అలీ నీకు కౌన్సిలర్ గా, జడ్పిటిసిగా టికెట్లు ఇచ్చిన షబ్బీర్ అలీ నీ ఈ రోజున నాయకుడిని తయారు చేసింది మర్చిపోయావా అని హేళన చేశారు. షబ్బీర్ అలీ రాజకీయాల్లో మచ్చలేని పేజీ అని అన్నారు. అలాంటి నాయకుడిపై విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కామారెడ్డి అభివృద్ధి పై మాట్లాడాలని అవినీతిపై మాట్లాడితే నిరూపించే శక్తి ఉండాలని సాక్షాదారాలు ఉంటే బయటపెట్టి నిందితులుగా ప్రజల ముందు నిలబెట్టాలని హితువు పలికారు. ప్రజలకు అందుబాటులో ఉండక అభివృద్ధిని మరిచి సినిమా యాక్టర్ లాగా డైలాగులు కొట్టడం కాదన్నారు. రమణారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు చేసిందేమీ లేదని తన ధ్యాస అంత ప్రోటోకాల్ అంటూ పబ్బం గడపడమే అని ఆయన పనితీరుని గుర్తు చేశారు. రాజకీయ కుటుంబం నుండి వచ్చి అసభ్యకర పదజాలం మాట్లాడడం సమంజసం కాదన్నారు. జెడ్పి చైర్మన్ పదవి కోసం వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి వద్దకి తీసుకెళ్లింది షబ్బీర్ అలీ అని అలాంటి నాయకుడిపై బురద చల్లడం సరైన పద్ధతి కాదన్నారు. షబ్బీర్ అలీ రాజకీయ నాయకులతో పరిచయాలు చేయడం వల్లనే రాజకీయాల్లో పదవులను అనుభవించిన సంగతి మర్చిపోయావా అని నాయకులు రమణారెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మచ్చ లేనటువంటి నాయకుడు షబ్బీర్ అలీ అని, అలాంటి నాయకుడిని మరొకసారి మాట అంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రమణారెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని మరొకసారి షబ్బీర్ అలీ పై విమర్శలు చేస్తే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సైతం ఎమ్మెల్యే అని చూడకుండా అసమర్థతను ఎండ గడతామన్నారు. రాజకీయాల్లో ఎక్కువ కాలం ఉండాలంటే ఇలాంటి పదజాలం ఉపయోగించడం సరికాదని హితుబోధ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, తాటిపల్లి శ్రీకాంత్, గోపాల్ రెడ్డి, నల్లపు శ్రీనివాస్, నర్సారెడ్డి, గోటిముకుల సర్పంచ్ సంజీవ్, నాయకులు ఎండీ నయీమ్, నరేష్, సుధాకర్ మల్లేశం, ఎండి కలీం, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ప్రాంతానికి గంధ మల్ల రిజర్వాయర్ నిర్మాణమే మార్గం

**ముఖ్యమంత్రి, నేటి పారుదల శాఖల మంత్రికి**

**వివరించిన ప్రభుత్వ విప్....**

**ఆలేరు ఫిబ్రవరి 18. (అఖండభూమి న్యూస్):** ఆలేరు ప్రాంతానికి గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణమే ఏకైక లక్ష్యం అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు లను వేరువేరుగా కలిసి కలిసి, గంధ మల్ల రిజర్వాయర్ నిర్మాణం పనులతో ఆలేరు నియోజకవర్గంలోని ఆలేరు, రాజపేట, తుర్కపల్లి మండలంలోని గ్రామాలు గుండాల, మోట కొండూరు, ఆత్మకూరు, మండలాలలోని గ్రామాలతో పాటు మోత్కూర్ ప్రాంతంలోని గ్రామాలలో సైతం నీటి ఎద్దడి తొలగనుందని చెప్పారు. త్వరలోనే పనులు ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారీ నీటిపారుదల శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావులు అడుగులు వేస్తున్నారని అన్నారు. రిజర్వాయర్ నిర్మాణ విషయంలో నిపుణులను సంప్రదించి, గ్రామాలకు ముప్పు కలగకుండా, 4.28 టిఎంసీలు ఉన్న సామర్థ్యాన్ని 1, 41 టీఎంసీలకి తగ్గిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. రిజర్వాయర్ నిర్మాణ పనులకు 555, 55 కోట్లతో అనుమతులు మంజూరు చేశారని అన్నారు. గంధమల్ల రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన రైతులకు చెక్కులని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చైతన్య మహేందర్ రెడ్డి తో కలిసి గంధమల్ల రిజర్వాయర్లో భూములు కోల్పోయిన రైతులకు, జిల్లా సమీకృత కలెక్టరేట్లో,భూ నిర్వాసితులకు జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆర్డీవో కృష్ణారెడ్డి సమక్షంలో చెక్కులు పంపిణీ చేశారు. 2017 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం మొదటగా 9.36 టీఎంసీల సామర్థ్యంతో, భూసేకరణ, నిర్మాణ పనుల ప్రక్రియను ప్రారంభించిందని తెలిపారు. పెద్ద ఎత్తున భూసేకరణ చేయాల్సి వచ్చిందని చెప్పారు. భూసేకరణలో వచ్చిన సమస్యల దృష్ట్యా 4, 28 టీఎంసీలకు కుదించారని వివరించారు. రైతుల నుండి వ్యతిరేకత వచ్చిన దృష్ట్యా ప్రభుత్వ మారడంతో గ్రామాల ప్రజల, బాధితుల సూచన, కోరిక మేరకు రిజర్వాయర్ సామర్థ్యాన్ని తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని అన్నారు. పనులు ప్రారంభించేందుకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి దఫాలుగా సమావేశాలు నిర్వహించి, పనులు తొందరగా ప్రారంభించేందుకు కసరత్తు ప్రారంభిస్తున్నామని తెలిపారు.



భూములు కోల్పోతున్న బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లింపుల ప్రక్రియ పూర్తిస్థాయిలో ప్రభుత్వం సిద్ధం అవ్వడంతో త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయని ఆశా భావం వ్యక్తం చేశారు. రిజర్వాయర్ నిర్మాణ పనులు పూర్తి చేసి ఆలేర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు సాగు, త్రాగునీరు అందించి నియోజకవర్గన్ని పచ్చటి పంట పొలాలతో సస్యశ్యామలం చేయడమే జా ప్రభుత్వ కర్తవ్యం అని అన్నారు.

# ఉపవాస దీక్షాపరులకు పవిత్ర రంజాన్ మాస ప్రారంభ శుభాకాంక్షలు: ప్రత్తిపాటి

**ప్రతి ముస్లింకు అంతులేని శాంతి, ఆనందం,**

**ఆరోగ్యం అల్లా అందించాలి.**

**ముస్లింల కుటుంబాల్లో దయ, కరుణ.**

**సహనం, ప్రేమ దీపాలు వెలగాలి.**




**చిలకలూరిపేట ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్ );** ముస్లింలకు అత్యంత పవిత్రమైన మాసం రంజాన్. ఈ మాసం యొక్క ఉపవాస దీక్షలు నేటి నుంచి ప్రారంభం అవుతున్నందున అత్యంత నియమనిష్టలతో ఉపవాస దీక్షలు చేపట్టే ముస్లిం సోదర, సోదరీమణులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. ఈ రంజాన్ పవిత్ర మాసం ప్రతి ముస్లిం కుటుంబంలో దయ, కరుణ, సహనం, ప్రేమ అనే దీపాలను వెలిగించాలని, ప్రతి ముస్లింకు అంతులేని శాంతి. ఆనందం, ఆరోగ్యం అందించాలని అల్లాహ్ ను వేడుకుంటున్నాను. రంజాన్ ఉపవాస దీక్షలు 31 ఏళ్ల తర్వాత ఫిబ్రవరిలో ప్రారంభం కానుండటం విశేషమనే చెప్పాలి. 1995లో ఫిబ్రవరి 1న రంజాన్ మాసం ప్రారంభమైంది. మరలా ఇన్నేళ్ల తర్వాత 2026 ఫిబ్రవరిలో నేటి (19వ తేదీ) నుంచి రంజాన్ దీక్షలు ప్రారంభం కానున్నాయి. నెలవంక దర్శనం తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలు రంజాన్ ఉపవాస దీక్షలకు సిద్ధమవుతారు. ముస్లిం మత విశ్వాసాల ప్రకారం రంజాన్ మాసంలో విధిగా ఉపవాస దీక్షలు పాటించాలి. ఈ దీక్షా సమయంలో సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు వారు పచ్చి మంచినీరు కూడా తీసుకోకుండా, ఎంతో కఠినంగా దీక్షను ఆచరిస్తారు. ఉపవాస ప్రారంభానికి ముందు తెల్లవారుజామున తీసుకునే ఆహారాన్ని సెహ్రీ అని, సూర్యాస్తమయం తర్వాత భుజించే ఆహారాన్ని ఇఫ్తార్ గా పరిగణిస్తారు. ఇస్లాం ధర్మం ప్రకారం ఉపవాసం ఉండాలనే నిబంధన ఉన్నప్పటికీ అనారోగ్య సమస్యలతో బాధపడేవారికి ఇందులో మినహాయింపు ఉంది.

**దాన ధర్మాలకు పెట్టింది పేరు రంజాన్ మాసం..**

రంజాన్ పుణ్య మాసం దాన ధర్మాలకు పెట్టింది పేరనే చెప్పాలి. ముస్లింలు తమ సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు దానమివ్వాలనే నిబంధన ఇస్లాంలో ఉంది. దీన్నే జకాత్ అంటారు. ఈ పవిత్ర మాసంలో ముస్లింలు ఖురాన్ పఠనానికి, సామూహిక ప్రార్థనలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. నెలరోజుల ఉపవాస దీక్ష అనంతరం జరుపుకునే 'ఈద్ ఉల్ ఫితర్' పండుగనే రంజాన్ గా ఘనంగా, మిక్కిలి సంతోషంతో జరుపుకుంటారు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలియచేశారు.

# శ్రీ గౌతమి జూనియర్ కళాశాలలో ఘనంగా వీడ్కోలు వేడుకలు

**కార్పోరేటు స్థాయిలో వచ్చే విజయాలకు ధీటుగా**

**యర్రగొండపాలెంలో విద్యనూ అందిస్తునటువంటి విద్య**

**సంస్థ శ్రీ గౌతమీ జూనియర్ కాలేజ్ ఫలితాలు**

**యర్రగొండపాలెం అఖండ భూమి:యర్రగొండపాలెం**

**పట్టణంలోని శ్రీ గౌతమి జూనియర్ కళాశాలలో**

**బుధవారం ప్రిన్సిపాల్ గుంటక త్రిపురారెడ్డి అధ్యక్షతన**

**ఘనంగా వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు.**

**ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** ఈ కార్యక్రమానికి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి పి ఆంజనేయులు,హాజరై విద్యార్థులకు చదువు యొక్క ఆవశ్యకతను, చదువులో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా ప్రతి ఒక్క విద్యార్థి అడుగులు వేయాలి అదే విధంగా గత సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యలో మెరిట్ సాధించిన విద్యార్థులకు ఎంఈఓ చేతుల మీదుగా బహుమతులు ప్రచారం చేయడం జరిగింది. అదేవిధంగా మరో అతిధిగా ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్ హాజరై విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగిస్తూ మనమందరము కూడా పేద కుటుంబం నుంచి వచ్చినటువంటి వారాం కావున మన జీవితాలు బాగుండాలంటే చదువు ఒక్కటే ఆయుధమని అన్నారు. విద్యను ఎవరు విస్మరించకుండా ఎక్కువ శ్రద్ధతో చదవాలని అప్పుడే ఉన్నత ఫలితాలు సాధించవచ్చు అని చెప్పారు. అదే విధంగా శ్రీ గౌతమి విద్యా సంస్థల డైరెక్టర్ ఏ నాగేంద్రబాబు మాట్లాడుతూ ఏ నాగేంద్రబాబు మాట్లాడుతూ కళాశాల యొక్క ప్రాధాన్యతను కళాశాలలో ఏర్పాటు చేసినటువంటి గురించి వనరుల గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఇదేవిధంగా ఈ కార్యక్రమం నందు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ టీచర్ భాదరయ్య గొల్లవిడిపి హై స్కూల్ హెడ్ మాస్టర్ బాలునాయక్ గాయత్రి స్కూల్ చైర్మన్ పున్నారావు గౌతమి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ రవిబాబు పాల్గొన్నారు. అదే విధంగా మండల విద్యాశాఖ అధికారి మందు నాయక్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు మంచి స్నేహితుని అలవర్చుకోవాలి అదేవిధంగా కళాశాల నందు ఏర్పాటు చేసినటువంటి క్రీడలలో విజేతలు అతిధుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది ఇంకా ఈ కార్యక్రమం నందు కళాశాల అధ్యాపక బృందం విద్యార్థుల




విద్యార్థులు కేరింతల కొడుతూ ఫేర్వెల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. మార్కాపురం జిల్లా ఉత్తమ విద్యాశాఖ అధికారిగా ఆంజనేయులు అవార్డు తీసుకున్నందుకు వారిని కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించడం జరిగింది. విద్యార్థుల విద్యార్థులు కేరింతలు కొడుతూ ఫేర్వెల్ డే వేడుకలను విజయవంతం చేసారు.

## విశ్వనాధపురం వెల్లంపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది



**త్రిపురాంతకం ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలం వెల్లంపల్లి మరియు విశ్వనాథపురం గ్రామం లో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో భాగంగా మండల వ్యవసాయ అధికారి బి. సంగమేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 20 వ తారీకు పంట నమోదు కు చివరి తేదీ అని తెలిపారు కావున రైతులు అందరు రబీ సీజన్ లో పంటనమోదు చేయించుకోవాలి ని తెలిపారు ఈ సారి రైతులే ఏపీ ఏఐ ఎం ఎస్ 2.0 యాప్ ను ప్లే స్టోర్ నందు డౌన్లోడ్ చేసుకొని రైతు లాగిన్ లో లాగిన్ అయ్యి రైతులే స్వయంగా పంట నమోదు చేసుకోవాలి అని సూచించారు మరియు రైతులందరు కూడా రైతు ఐడి, (భూ ఆధార్ ) తప్పకుండా చేయించుకోవాలని తెలిపారు. సంక్షేమ పథకాల జీవనాడి -రైతు ఐడి, అని తెలియచేసారు, అదే విధంగా గ్రామంలోని వరి, మరియు పత్తి పంటలను సందర్శించి, పంటలోని తెగుళ్లు, పురుగులు వాటి ప్రభావం పై ఎటువంటి చర్యలు, జాగర్తలు తీసుకోవాలో రైతులకు తెలియచేసారు. అదే విధముగా వరిలో కాండం తొలుచు పురుగు ఉధృతి కనిపించంచటం జరిగింది, కాండం తొలుచు పురుగు నివారణకు 3 జి గుళికలను 10 కేజీలు ఎకరానికి చల్లు కోవాలి అని సూచించరు. ఈ కార్యక్రమం లో రైతులు, గ్రామం పెద్దలు అదేవిధంగా గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ. కార్యక్రమం లో రైతులు, గ్రామం పెద్దలు అదేవిధంగా గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ మాసం ప్రారంభోత్సవం సందర్భంగా అధికారులకు పత్తిపాటి కీలక ఆదేశాలు

**హర్షం వ్యక్తం చేసిన ముస్లిం మైనారిటీ**



**చిలకలూరిపేట ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** పవిత్ర రంజాన్ మాసంలో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు,ప్రార్థనలు, ఖురాన్ పఠనంతో గడిపే ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ నెల ప్రారంభోత్సవ శుభాకాంక్షలను తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ కరీం తెలిపారు,బుధవారం మగరిబ్ నవాజ్ పూర్తి చేసుకొని నెలవంకను చూసిన అనంతరం షేక్ కరీం మాట్లాడుతూ మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు పత్తిపాటి పుల్లారావు పవిత్రమైన రంజాన్ మాస ఆరంభోత్సవం సందర్భంగా ముస్లింల ప్రార్ధనలయాల తో పాటు ముస్లిం మైనారిటీ ప్రాంతాలలో ప్రత్యేకమైన పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తాగునీరు సరఫరా లో కచ్చితంగా సమయ పాలన పాటించాలని ఆదేశాలు ఇవ్వటం పట్ల ముస్లిం మైనారిటీ సోదరులు హర్షం వ్యక్తం చేస్తున్నారని పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ కరీం తెలియజేశారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు పాటించే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, బోర్డులు, కార్పొరేషన్లు మరియు పబ్లిక్ సెక్టార్ యూనిట్లలో పనిచేసే ముస్లిం ఉద్యోగులు (రెగ్యులర్, కాంట్రాక్ట్ మరియు అవుట్ సోర్సింగ్ సిబ్బంది) విద్యార్థులకు ఇప్పటికే ఏపీ ప్రభుత్వం ఫిబ్రవరి 19 నుండి మార్చి 20,వరకు సాయంత్రం 4:00 గంటలకే ఇంటికి వెళ్లేందుకు అనుమతినిస్తూ జీవో విడుదల చేశారని గుర్తుచేశారు,చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ముస్లిం మైనార్టీల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, చిలకలూరిపేట నియోజకవర్గంలో మన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు గురించి ఇంకా ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదని ముస్లిం ప్రాంతాల్లో ఆయన హయంలో జరిగిన అభివృద్దే సజీవ సాక్షి అని అన్నారు.

## ఖాతాదారుల ప్రయోజనాలే బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన లక్ష్యం



**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి ,ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** ఖాతాదారులు కోసం బ్యాంక్ ఆఫ్ ఇండియా వాళ్ళు పథకాలను ప్రవేశపెట్టిందని ఖాతాదారులు అవగాహనతొ వాటిని సద్వినియోగం చేసుకోవాలని బ్రాంచ్ మేనేజర్ సుజీవ రాణి అన్నారు. బుధవారం బ్యాంకులో ఖాతాదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఖాతాదారుల నగదు డిపాజిట్లపై లాభసాటి వడ్డీ, వారికి బ్యాంకు కల్పిస్తున్న రుణ సదుపాయాలు, పీఎం జె జె బి వై, ఎస్బివై ప్రమాద బీమా పాలసీలు వలన కుటుంబ సభ్యులకు కలిగే ప్రయోజనాలను క్రెడిట్ ఇంచార్జి మాధవి ఖాతాదారులకు వివరించారు. ఖాతాదారులకు రుణాలు మంజూరులో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రథమ స్థానంలో నిలిచిందని అడ్మిన్ ఇంచార్జ్ నర్మదా తెలిపారు. సమావేశంలో క్యాషియర్ గోగినేని సురేంద్ర ,అడ్మిన్ క్లర్క్ కాసింఖాన్, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కుండలేశ్వరుని హుండీలు లెక్కింపు



కాట్రేనికోన, జ కుండలేశ్వరం గ్రామంలో వేంచేసి వున్న శ్రీ కుండలేశ్వర స్వామి వారి దేవస్థానం నందు హుండీలను బుధవారం లెక్కించారు. 13/02/2026నుండి 18/02/2026 వరకు భక్తులు సమర్పించిన కానుకలు బుధవారం తనిఖీదారు జంపా రామలింగేశ్వర రావు, కార్యనిర్వాహనధికారి కుమార్ శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానం అమలాపురం వార్ల పర్యవేక్షణలో, గ్రామ పెద్దలు సమక్షంలో లెక్కించగా దేవాలయంలో మూడు హుండీల ద్వారా వచ్చిన ఆదాయం194189 ( ఒక లక్ష తొంబై నాలుగు వేల నూట ఎనభై తొమ్మిది)/- రూపాయలు వచ్చినట్లు ఈవో సూర్య కనకదుర్గ వివరించారు.

## భద్రాద్రి జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన పోతిరెడ్డి

**- మండలంలోని పలు సమస్యలపై వినతులు...**



**కొత్తగూడెం, ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ అధికారి,జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ని లక్ష్మీపురం మాజీ ఉప సర్పంచ్ శ్రీ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి నేడు జిల్లా పోలీస్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్బంగా బూర్గంపహాడ్ మండలంలోని పలు సాంకేతిక,ప్రజాసమస్యలపట్ల ప్రత్యేకంగా దృష్టిసారించాలని,అలాగే, 3 రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలుగా, పారిశ్రామిక వాడలుగా పేరుగాంచిన ప్రముఖ సారపాక,లక్ష్మీపురం ప్రాంతాలలో పెరుగుతున్న వ్యాపార,వాణిజ్య,రవాణా,అధిక జనాభా దృష్ట్యా ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని,మినీ భారతదేశంగా మిలితమై ఉన్నటువంటి సారపాక, గాంధీనగర్,పరిసర ప్రాంతాలలో ఎటువంటి ఆవాంచనీయ, అసాంఘిక ఘటనలు చోటుచేసుకోకుండా సమస్యాత్మాక ప్రాంతాలలో సీసీకెమెరాల నిఘా ఏర్పాటుకు కృషి చేయాలని, అందుకుగానూ సమాజ బాధ్యతగా,స్థానికులుగా మా వంతు తోడ్పాటు అందిస్తామని, ప్రజాశ్రేయస్సుకై నిత్యం ముందుంటామని తెలియజేసిన మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి. ఈ సందర్భంగా నాయకుల విజ్ఞపముల మేరకు ఎస్పీ స్పందిస్తూ త్వరలోనే నేనే వచ్చి స్వయంగా పరిశీలిస్తానని, తప్పకుండా జిల్లా పోలీస్ వ్యవస్థ నుండి ప్రజావసరాలకు అనుగుణంగా పటిష్టమైన చర్యలు చేపడతామని,అందుకు మన అందరి సమిష్టి కృషినే ముఖ్యమైనవసరమని తెలియజేశారు. అనంతరం లక్ష్మీపురం ప్రాంతంలో ఆర్గానిక్ పంటలను సాగుచేస్తూ ఆదర్శ రైతుగా నిలుస్తున్న యారం లక్ష్మీరెడ్డిని ఎస్పీకి పరిచయం చేసి, పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇంగువ రమేష్, ఆదర్శ రైతులు యారం లక్ష్మీరెడ్డి,మేడిపల్లి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.ది

## రంజాన్ కు ముస్తాబైన అశ్వాపురం జామా మసీద్

**రంగురంగుల విద్యుత్ కాంతులతో మసీదుకు శోభాయానం**



**అశ్వాపురం, ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండల కేంద్రంలోని జామా మసీదును గురువారం ప్రారంభమయ్యే రంజాన్ మాసంను పురస్కరించుకొని ముందస్తుగా రంగురంగుల విద్యుత్ కాంతులతో జామా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ముస్తాబు చేశారు. అత్యంత పవిత్రమైన ఈ రంజాన్ మాసంలో కఠోరమైన ఉపవాస దీక్ష చేపడుతూ ముస్లిం సోదరులు ప్రతిరోజు ఉదయాన్నే లేచి సహరి చేసి సాయంత్రం ఇఫ్తార్ వరకు కనీసం మంచినీరు కూడా ముట్టుకోకుండా,ఉమ్మి కూడా మింగకుండా అత్యంత కఠోరంగా ఉపవాస దీక్షను చేపడతారు. రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు విరివిరిగా దానధర్మాలు తోటి వారికి సహాయ సహకారాలు చేస్తూ అత్యంత భక్తి శ్రద్ధలతో 5 పూటల నమాజ్ చేస్తూ దేవుని సన్నిధిలో( మసీదులో) ఎక్కువ సమయం గడిపి ఆ అల్లాను స్మరించుకుంటారు. తమ కోరికలను తీర్చాలంటూ వేడుకుంటారు. తాము చేసిన తప్పులను మన్నించి తమను సద్ మార్గంలో నడపాలని ప్రార్థిస్తారు. రంజాన్ మాస ప్రారంభం సందర్భంగా ముస్లింలందరూ ఒకరినొకరు ఆ లింగనం చేసుకుంటూ శు భాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం జామా మసీద్ కమిటీ సభ్యులు,ముస్లిం మత పెద్దలు మరియు మత గురువులు పాల్గొన్నారు.

## చింతలూరు ఆయుర్వేద గోడౌన్ చోరీ కేసు నిందితుడికి ఏడాది కఠిన కారాగార శిక్ష

**-సీఐ విద్యాసాగర్,ఎస్సై నరేష్.**



**ఆలమూరు, ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజక వర్గం ఆలమూరు మండలం చింతలూరులోని శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేదం గోడౌన్లో జరిగిన భారీ చోరీ కేసులో నిందితుడికి కోర్టు కఠిన శిక్ష విధించింది. 2022 జనవరి 12 అర్ధరాత్రి సమయంలో గోడౌన్లోకి చొరబడిన సంగడి శ్రీనివాస్ (58) విలువైన ఆయుర్వేద వస్తువులను అపహరించినట్లు నిర్ధారణ కావడంతో, ఆలమూరు జె.ఎఫ్.సి.ఎం కోర్టు న్యాయమూర్తి ఐ. ప్రవీణ్ కుమార్ నిందితుడికి ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,000/లు జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు వెలువరించారు. ఈ కేసులో అప్పటి ఆలమూరు ఎస్.ఐ. ఎస్. శివప్రసాద్ సిఆర్. నెం.35/2022 ఐపిసి 380,411 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేశారు. దర్యాప్తులో గోడౌన్ నుండి 10 కిలోల లవంగాలు, 15 కిలోల కొబ్బరి నూనె, 250 కిలోల పంచదార, 15 కిలోల నువ్వుల నూనె, 12 కిలోల జీలకర్ర దొంగిలించినట్లు పోలీసులు గుర్తించారు. ప్రభుత్వ తరపున ఏ.పి.పి శ్రీరాములు వాదనలు వినిపించగా, కోర్టు కానిస్టేబుల్ (పిసి 3374) కె. దుర్గా ఈశ్వర్ కీలకంగా సహకరించారు. కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడేలా చేసిన అధికారులను ఆలమూరు ఎస్.ఐ. జి. నరేష్ మరియు రావులపాలెం రూరల్ సి.ఐ. విద్యాసాగర్ అభినందించారు.

## 5 లక్షల నిధులతో బస్ షెల్టర్ శంకుస్థాపన

శంకుస్థాపన చేసిన కొయ్యూరు ఎంపీపీ



**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం రాజేంద్రపాలెం అరకు ఎంపీ నిధులతో నూతన బస్సు షెల్టర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ బాబు. బుధవారం రాజేంద్రపాలెం లోని అరకు ఎంపీ తనుజారాణి 5 లక్షల నిధులతో బస్ షెల్టర్ నిర్మాణానికి మంజూరు చేయగా, స్థానిక ఎంపీపీ బడుగు రమేష్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సింహాచలం, వైసిపి మండల ఉపాధ్యక్షులు నర్సి కృష్ణ, ఖాన్, సుమర్ల సూరిబాబు, లోవరాజు, కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించండి సార్...!

జిల్లా కలెక్టర్ ను కోరిన రావణా పల్లి ఎంపీటీసీ సత్యవేణి



**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** ప్రజా సమస్యలు పరిష్కరించాలని అల్లూరి జిల్లా కలెక్టర్ గారిని కోరిన రావణ పల్లి ఎంపీటీసీ, ఇరువాడ సత్యవాణి. కొయ్యూరు మండలం రవణా పల్లి సెగ్మెంట్ లో నాలుగు పంచాయతీలు ప్రధానమైన మౌలిక వసతులు కల్పించాలని ఈనెల 7వ అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి కలిసిన ఎంపీటీసీ. ఆగిపోయిన పాత రోడ్లు, క్రొత్త రోడ్లు, అంగన్వాడి భవనం, చెక్ డాములు మంజూరు చేయాలని కలెక్టర్ వారికి విజ్ఞప్తి చేశాను. ఎన్ హెచ్ 516 హైవే నుండి రేవడిది మీదుగా కొప్పుకొండ వరకు తారు రోడ్డు. నల్లగొండ పంచాయతీ, కొప్పుకొండ గ్రామం నుండి మంగళ పాలెం పాలెం గ్రామం గ్రామము వరకు తారు రోడ్డు. పారికెలా గ్రామం నుండి బోయ ఊట గ్రామం వరకు మట్టి రోడ్డు. బంగారంపేట గ్రామం నుండి క్రొత్త బంగారం పేట గ్రామం వరకు తారు రోడ్డు. అలాగే పరదేశి పాకలు గ్రామంలో అంగన్వాడి భవనం నిర్మాణం చేపట్టుట. అంతాడ పంచాయతీ, మునసాల గ్రామము నుండి దోమల గొంది గ్రామం వరకు తారు రోడ్డు అలాగే పోడు భూములకు సర్వే చేయించి పట్టాలు ఇవ్వాలని కోరడమైనది. అలాగే దేకురాయి గ్రామము నుండి గరుడ గ్రామం వరకు మట్టి రోడ్డు వేయాలని కలెక్టర్ ని కోరగా సానుకూలంగా స్పందించినట్లు ఆమె పత్రికా ముఖంగా తెలిపారు.

## రిపోర్టర్ కుంచె శివలింగేశ్వరరావు (శివ) మృతి పట్ల సంతాపం



**జి.మాడుగుల, ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండలంలో రిపోర్టర్‌గా, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడిగా సేవలందించిన కుంచె శివలింగేశ్వరరావు (శివ) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఆయన ఆకస్మిక మరణం జర్నలిస్టు వర్గాలు, రాజకీయ నాయకుల్లో తీవ్ర దిగ్భ్రాంతి, విషాదాన్ని నింపింది. విలేకరిగా పని చేస్తూ స్థానిక సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, అలాగే తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేసిన వ్యక్తిగా శివకు మంచి గుర్తింపు ఉంది. ఆయన మరణం పార్టీకి, మీడియా రంగానికి తీరని లోటని, లు,తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జి.మాడుగుల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి అమీర్ మాట్లాడుతూ, శివ మరణం అత్యంత బాధాకరమని, విలేకరి వర్గానికి ఇది తీరని నష్టమని అన్నారు. బుధవారం ఆయన స్వగ్రామమైన సోలభం గ్రామంలో జరిగిన అంత్యక్రియలకు కూటమి నాయకులు, జి.మాడుగుల--పాడేరు విలేకరుల సంఘం నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కుటుంబ సభ్యులను ఓదార్చిన వారు, శివ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. శివలింగేశ్వరరావు సేవలను స్మరించుకుంటూ పలువురు నాయకులు, జర్నలిస్టులు నివాళులు అర్పించారు.

## బాల్యవివాహాల నిర్మూలనకు ప్రచార రథం.



**ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** కె .కొడపల్లి, నిట్ట మామిడి బందవీధి, జన్నూరు ,మరియు గాంధీనగర్ లో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ మరియు సొసైటి ఫర్ ఎడ్యుకేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ (సీడ్) ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలన లక్ష్యంగా ప్రచార రథం ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులకు బాల్యవివాహాల దుష్పరిణామాలు, చట్టపరమైన నిబంధనలు వివరించారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గల బాలికలకు వివాహం జరిపితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. ప్రభుత్వం జారీ చేసిన జి.ఒ.నెం.31, 39 ప్రకారం బాల్యవివాహాలకు మద్దతు ఇచ్చిన వారిపై కూడా తక్షణమే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటారని అధికారులు హెచ్చరించారు. బాల్యవివాహం ఒక సామాజిక అనర్థమని, ఇది బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో బాల్యవివాహాల నిరోధానికి గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, యువత కలసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీడ్ ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్ నాగమణి మాట్లాడుతూ, బాలల హక్కుల పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని అన్నారు. సి.ఎస్.డబ్ల్యూ ఈశ్వరి, రావణకుమారి, ప్రసాద్, బాల్యవివాహాల సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో సీడీపీఓ శ్రీమతి బాల మణి దేవి, వన్ స్టాప్సెంటర్ జితేంద్ర కుమారి,గ్రామపెద్దలు సచివాలయం సిబ్బంది మరియు అంగనవాడి వర్కర్స్ ఈ అవగాహన ర్యాలీలో పాల్గొని గ్రామస్తులకు సమాచార పత్రాలు పంపిణీ చేశారు. గ్రామాల్లో ప్రచార రథం ద్వారా నినాదాలు చేస్తూ బాల్యవివాహాలకు వ్యతిరేకంగా సంకల్పం తీసుకోవాలని ప్రజలను చైతన్యపరిచారు. బాల్యవివాహం నిర్మూలనతోనే బాలికల విద్యాభివృద్ధి, సురక్షిత భవిష్యత్తు సాధ్యమవుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## ఎంపీపి పర్వత రాజబాబుకు మాతృ వియోగం

సీతారత్నం భౌతికకాయం వద్ద నివాళి అర్పించిన వరుపుల, ముద్రగడ



**శంఖవరం ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కీ.శే. పర్వత చిట్టిబాబు, శంఖవరం మండల పరిషత్ అధ్యక్షుడు పర్వత రాజబాబు (గుర్రాజు) మాతృమూర్తి పర్వత సీతారత్నం బుధవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. శంఖవరం లోని వారి స్వగృహంలో చిన్న కుమార్డు రాజబాబు చెంతే ఉంటున్న సీతారత్నం గడిచిన రెండు నెలలుగా అనారోగ్యానికి గురై, ఇంటి వద్దే ఉంటున్నారు. సీతారత్నం మరణ వార్త తెలుసుకుని, శంఖవరం చేరుకుని ఆమె భౌతికకాయాన్ని మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, ప్రత్తిపాడు నియోజకవర్గం వైసిపి ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు, టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్, మాజీ జెడ్పీటిసి ఈగల అప్పారావు, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు మేకల కృష్ణ, ఎంపీటిసిలు పిర్ల నాగేశ్వరరావు, చల్లా సత్యప్రసాద్, వైసిపి నేతలు ఎస్ కుమార్ రాజా, బొట్టా చైతన్య శ్రీను, అడపా సోమేష్, సకురు గుర్రాజు, కొండపల్లి అప్పారావు, రామిశెట్టి ఏసుబాబు తదితరులు సందర్శించి, నివాళులర్పించారు. అనంతరం మాతృ వియోగంతో బాధపడుచున్న పర్వత రాజబాబును పరామర్శించారు.

## సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి

మఠం భీమవరం ఆశ్రమ బాలికల పాఠశాలలో వైద్య శిబిరం.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** వాతావరణంలో మార్పులు, వేసవి ఎండలు ప్రారంభం కానున్నందున ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినీలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని యూ. చిడీపాలెం వైద్యాధికారి హేమంత్ కుమార్ తెలిపారు. కొయ్యూరు మండలం మఠం భీమవరం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో బుదవారం వైద్యాధికారి హేమంత్, హెచ్ ఎం కృష్ణారావు ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక వైద్య శిభిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 80 మంది బాలికలకు వైద్య పరీక్షలు జరిపి ఉచిత మందులు పంపిణీ చేశారు. పిల్లలకు రక్త పరీక్షలు చేసి చికిత్స అందించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి హేమంత్ మాట్లాడుతూ రానున్న వేసవి కాలం దృష్ట్యా వాతావరణంలో మార్పులు నేపథ్యంలో ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థినీలు వ్యక్తిగత శుభ్రత పాటించడం ద్వారా వ్యాధులను దూరం చేసుకోవచ్చునని చూసించరు. అలాగే వేసవి ఎండలు ముదురుతున్న తరుణంలో జలుబు, దగ్గు, సాధారణ జ్వరాల ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి విద్యార్థినీ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు.ఈ వైద్య శిభిరంలో లెబ్ టెక్నీషియన్ జలుమురి ఆనంద్, హాస్టర్ వెల్ఫేర్ అధికారి వనం చిన్నాబ్బాయి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయ-ధర్మాదయ శాఖ దౌర్జన్యాన్ని అరికట్టాలి
# రాష్ట్ర రైతు కూలీ సంఘం ప్రధాన కార్యదర్శి కర్నాకుల డిమాండ్

**కిర్లంపూడి, ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** సుమారు 85 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములకు నోటీసులు ఇచ్చి రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ దౌర్జన్యాన్ని తక్షణమే అరికట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్ చేశారు.బుధవారం బూరుగుపూడి గ్రామ పొలాల్లో రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి మీడియాతో మాట్లాడారు.85 ఏళ్లుగా నిద్రపోయిన దేవాదాయ అధికారులు ఇప్పుడు అకస్మాత్తుగా లేచి ఈ భూములు తాళ్లూరు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంకు చెందినవని చెప్పి ఖాళీ చేయాలని బెదిరించడం అంగీకారయోగ్యం కాదన్నారు. సుమారు 72 ఎకరాల ఈ భూములపై 100 కుటుంబాల చిన్న, సన్నకారు,పేద రైతులు ఆధారపడి జీవిస్తున్నారని, వారికి సొంతంగా ఒక్క ఎకరం భూమి కూడా లేదన్నారు. తాతముత్తాతల కాలం నుంచి సాగు చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారని స్పష్టం చేశారు.ఈ భూములను రైతులు సొంత ఆస్తిగా భావించి తమ పిల్లలకు పసుపు




కుంకుమలుగా ఇవ్వడం,రిజిస్ట్రేషన్ల ద్వారా అమ్మకాలు, కొనుగోళ్లు జరపడం, రెవెన్యూ వారు ఇచ్చిన పట్టాదారు పాసుబుక్కులపై బ్యాంకు రుణాలు కూడా తీసుకోవడం జరిగిందన్నారు.2015లో కోర్టుకు వెళ్లిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇవన్నీ తెలిసినా దేవాదాయ శాఖ వారు ఇప్పుడొచ్చి దౌర్జన్యంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండించారు.దౌర్జన్యంగా తమ భూములను లాక్కుంటే దీనిపై ఆధారపడి జీవిస్తున్న రైతుల బతుకులు రోడ్డున




పడతాయన్నారు.కొత్త చట్టాల పేరుతో రైతులను తొక్కే ప్రయత్నాలు చేస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని స్పష్టం చేశారు.ఈ విషయాన్ని స్థానిక శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తోట వెంకన్న,పాలకుల సుబ్బారావు,చక్ర మంత్ బాబ్జి,కర్రి అగ్గిరాముడు, నాగమల్లి అన్నారం,అడపా అప్పారావు తదితర రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదేశాల మేరకే గనుల తవ్వకాలకు అనుమతి

బకులూరు గ్రామ సభ లో ఆర్ డి ఓ లోకేశ్వరరావు ప్రకటన.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** ఏజెన్సీ ప్రాంతాల్లో గనుల తవ్వకాలపై ప్రభుత్వమే పూర్తి అనుమతులతో మంజూరు చేశారని దీనిపై స్థానికులు అడ్డుపెట్టరాధని అల్లూరి జిల్లా పాడేరు ఆర్ డి ఓ లోకేశ్వరరావు అన్నారు. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం లో ఉన్న బకులూరు శివారు మైనింగ్ తవ్వకాలపై పొందిన అనుమతులపై స్థానికులు అడ్డు చెబుతున్న చెబుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు బుదవారం ఆర్ డి ఓ లోకేశ్వరరావు స్థానిక తహసీల్దార్ మురళీబాబు తదితర రెవెన్యూ అధికారులు బకులూరు లో గ్రామ సభ నిర్వహించారు. స్థానిక సర్పంచ్ పొట్టిక శ్రీను తదితర పెద్దలతో కూడిన ఈ గ్రామ సభ లో గనుల తవ్వకాలపై మీకు ఉన్న అభ్యంతరాలను తెలపాలని ఆర్ డి ఓ సభ లో కోరగా పలువురు గిరి రైతులు, మహిళలు పలు అభిప్రాయాలను తెలుపుతూ గిరిజన ప్రాంతంలో గనుల తవ్వకాల వలన తమ వ్యవసాయ ఉత్పత్తుల లేకుండా పోవటం, ఇతర అభివృద్ధి లేకుండా పోతుందని పలువురు సభ లో వ్యక్తిగత అభిప్రాయాలను వ్యక్తం చేశారు. దీనిపై ఆర్ డి ఓ సభలో మాట్లాడుతూ ఇది ఏ ఒక్క అధికారో, లేక స్వయం గా తీసుకున్న నిర్ణయం కాదని నేరుగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కు చెందిన కొండలు, అటవీ ప్రాంతం కావటంతో ఆ స్థాయిలో ఇక్కడ మైనింగ్ లీజు అనుమతులు మంజూరు చేసిందని ఆయన ప్రకటించారు. ఎవరికైతే ఈ గనుల లీజు అనుమతులు మంజూరు అయ్యిందో వారు కేంద్ర ప్రభుత్వ గనుల శాఖకు కొన్ని కోట్లు ముందస్తు చెల్లింపులు చేసిన నేపథ్యంలోనే ఇక్కడ ఈ తవ్వకాలకు అనుమతి వచ్చినట్టు ఆర్ డి ఓ తెలిపారు. అనుమతులు చెల్లించిన సొమ్ము లో 30 శాతం తిరిగి ఈ ప్రాంతంలోనే రోడ్లు, తాగునీటి సౌకర్యం, ఇతర ఈ ప్రాంత ప్రజలు కోరిన ప్రజోపకరమైన అవసరాలకు ఆ నిధులను ఖర్చు చేస్తుందని ఆర్ డి ఓ లోకేశ్వరరావు గ్రామ సభలో ప్రకటించారు. ఆ మేరకే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మేం అంతా ఇక్కడ మీతో మాట్లాడతున్నట్టు తెలిపారు. అవే కాకుండా మీకెలాంటి ఇబ్బంది కలిగిన, ఉన్నా జిల్లా కలెక్టర్ మరియు ఐటిడిఏ ప్రాజెక్టు అధికార్లు గ్రామాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటుందని ఆర్ డి ఓ ప్రకటిస్తూ ఇక్కడే ఉన్న డి ఎల్ పి ఓ తో చెబుతూ ఇక్కడ గ్రామాల ప్రజలకు అత్యవరసమైన తాగునీరు, రోడ్లు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్ డి ఓ లోకేశ్వరరావు ఆదేశించినట్టు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇక్కడ తవ్వకాలను ప్రభుత్వమే అనుమతులు మంజూరు చేసినందున ఈ ప్రాంత ప్రజలు సహకరించాలని ఈ సభలో ఆర్ డి ఓ అన్నారు.

# ప్రజా సమస్యల కంటే.. జగన్ ఎజెండానే
# వైసీపీ సభ్యులకు ముఖ్యమైపోయింది : ప్రత్తిపాటి

వైసీపీ ఎమ్మెల్సీల ధోరణిపై సొంతపార్టీ శ్రేణులే తలలు పట్టుకుంటున్నారు

జగన్ కుంభకోణాలు, దోపిడీలపై ప్రజల్లో చర్చ జరగకూడదన్నదే వైసీపీ సభ్యుల అంతిమ లక్ష్యం

టీటీడీకి నెయ్యి సరఫరా చేయడం లేదని హెరిటేజ్ స్పష్టంగా చెప్పినా.. వైసీపీ సభ్యులు కుక్కతోక పట్టుకొని గోదారి ఈదే ప్రయత్నం చేస్తున్నారు.

తన కొలంబో పర్యటనపై వైసీపీ అవినీతి మీడియా దుష్ప్రచారానికి లోకేశ్ సమాధానం కుక్కకాటుకు చెప్పుదెబ్బలా ఉంది.

**చిలకలూరిపేట ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** మంత్రి నారా లోకేశ్ కొలంబో పర్యటనపై పనిగట్టుకొని మరీ దుష్ప్రచారం చేయడం సాక్షి మీడియా బరి తెగింపునకు పరాకాష్ట. సొంత ఖర్చులతో క్రికెట్ మ్యాచ్ చూడటానికి వెళ్లడాన్ని తప్పుపడుతూ.. అవినీతి మీడియా తన అవాస్తవాలను ప్రజలపై రుద్దే ప్రయత్నం చేసింది. జగన్ సంతోషం కోసం... జనం మనసుల్లో విషబీజాలు నాటే దినచర్యలో వైసీపీ నేతలు.. సాక్షి మీడియా బరితెగించి ప్రవర్తిస్తున్నారు. కుక్కకాటుకు చెప్పుదెబ్బలా ... సాక్షి దుష్ప్రచారాన్ని లోకేశ్ తనదైన శైలిలో తిప్పికొట్టారు. అవినీతి మీడియా విషపురాతల సృష్టికర్తలకు.. లోకేశ్ సమాధానం కుక్కకాటుకు చెప్పుదెబ్బలా గట్టిగా తగిలిందనే చెప్పాలి. గతంలో లోకేశ్ పై హద్దులు మీరి చేసిన దుష్ప్రచారానికి, కోర్టుల్లో క్షమాపణలు చెప్పుకునే దుస్థితి కల్పించినా.. సాక్షి రాతల్లో మార్పురాలేదు.



**రచ్చ చేయడానికే సభకు వస్తున్నారు..**

వైసీపీ ఎమ్మెల్సీలు మండలికి వస్తున్నది ప్రజాసమస్యలపై చర్చకు.. రాష్ట్రానికి మేలు చేసే అంశాలపై ప్రభుత్వానికి సలహాలు..సూచనలు ఇవ్వడానికి కాదని వారి వైఖరిని బట్టే అర్థమవుతోంది. కేవలం ఒక ఎజెండా ప్రకారం..సభను అడ్డుకోవాలి.. రచ్చ చేయాలి అన్నదే వారి లక్ష్యంగా కనిపిస్తోంది. టీటీడీకి నెయ్యి సరఫరా చేయడం లేదని హెరిటేజ్ సంస్థ స్పష్టంగా ఆధారాలు బహిర్గతం చేసినా కూడా.. వైసీపీనేతలు ఆ సంస్థను బదనాం చేయడం కుక్కతోక పట్టుకొని గోదారి ఈదడమే అవుతుంది. జగన్ సాగించిన కుంభకోణాలు. దోపిడీలపై కూటమిప్రభుత్వం చేపట్టిన విచారణ.. రోజురోజుకీ బయటకొస్తున్న నాటి వైసీపీ ప్రభుత్వ అవినీతి వ్యవహారాలపై ప్రజల్లో చర్చ జరగకూడదు.. వారి మనసుల్లో ఎక్కడా జగన్ దుర్మార్గాలు ఎస్టాబ్లిష్ అవకూడదన్న ఏకైక లక్ష్యంతోనే వైసీపీ సభ్యులు అడుగడుగునా సభా నిర్వహణకు అడ్డు తగులుతున్నారు. కల్తీ నెయ్యి స్కామ్ లో జగన్ సహా నాటి టీటీడీ పెద్దల పాత్ర ప్రజలకు తెలియకూడదన్న దురుద్దేశంతోనే, వైసీపీ సభ్యులు హెరిటేజ్ డెయిరీపై బురదజల్లుతున్నారు

**సొంతపార్టీ శ్రేణులే తలలు పట్టుకుంటున్నారు...**

పెద్దలసభను వైసీపీ సభ్యులు కావాలనే పెడదారి పట్టిస్తున్నారు. ఎవరికి వారే యమునా తీరే అంటున్న వైసీపీసభ్యుల ప్రవర్తనపై సొంత కార్యకర్తలే తలలు పట్టుకుంటున్నారు. ఆధిపత్య భావజాలంతో తమలే తాము కలహించుకుంటూ.. పెద్దల సభ గౌరవప్రతిష్టల్ని బజారుకీడుస్తున్నారు. ప్రజలకు ఉపయోగపడే అంశాల కంటే.. తమ నాయకుడి ఆదేశాలే తమకు మిన్న అన్నట్టు ప్రవర్తిస్తున్నారు. మండలి మర్యాదను మంటగలపాలన్న ఆరాటం తప్ప... ప్రభుత్వ విధానాలపై చర్చించాలన్న ఆలోచన వైసీపీసభ్యులకు లేకపోవడం విచారకరం.” అని మాజీమంత్రి ప్రత్తిపాటి బుధవారం ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు.

# వ్యక్తి మర్డర్ కేసుకు
# సీసీ ఫుటేజ్ కీలకం... సీఐ యుగంధర్



**వెల్దుర్తి ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్) :** డోన్ పట్టణానికి చెందిన సురేష్ అనే వ్యక్తిని ఓ పథకం ప్రకారం డోన్ పట్టణానికి చెందిన వ్యక్తుల చేతులలో హతమార్చినట్లు సిఐ యుగంధర్, ఎస్ఐ నరేష్ లు తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డోన్ కు చెందిన ఫైటర్నెట్ లో పనిచేసే గొల్ల సురేశ్, కోళ్ల పారంలో పనిచేసే అల్లాజిరప్, ప్రైవేట్ డ్రైవర్గా పనిచేసే అమ్రేష్ నాయర్లు కలిసి తిరుగుతుంటారు. ఒక పంచాయతీలో తన సోదరుడు క్షమాపణలు. చెయితుంటే సురేష్ ఎగతాళిగా నవ్వాడని అల్లాబకష్, అలాగే తన భార్యతో అనుచితంగా ప్రవర్తించాడని. అమ్రేష్ నాయర్ సురేశ్ పై కక్ష పెంచుకున్నారు ఈనెల 11వ తేదీ రాత్రి అల్లాబుకష్ పని చేస్తున్న శివారెడ్డికి చెందిన మదారపురం సమీపంలోని కోళ్ల ఫారంలో మద్యం తాగేందుకు కలిశారు తాము తాగుతూ సుదేశు బాగా తాపారు. కోళ్లఫారం ఆదరణలో చెట్టు క్రింద మత్తులో ఉన్న సురేశ్ పై కట్టె, కొడవలి, రాళ్లు, రాయి తదితరాలతో విచక్షణా రహితంగా దాడి చేసి చంపారు. మృతదేహాన్ని మాయం చేయాలని చూశారు. చేతకాక రాత్రంతా అక్కడే ఉండి 12వ తేదీ ఉదయం నిందితులే 108కు ఫోన్ చేసి సురేశ్ మద్యం తాగి పడిపోయాడని నాటకమాడారు. ఆనక సురేశ్ చనిపోయడని స్థానిక పోలీస్ స్టేషన్ వెళ్లి సమాచారమిచ్చారు. సీఐ ఎస్సలు సంఘటనాస్థలికి చేరుకుని విచారణ చేసే దశలో హైవేపై అమ్రేష్ నాయక్ అటుగా వస్తున్న కారు డీకొని గాయాలపాలయ్యాడు. మృతుని తల్లి ఎల్లవేణమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్తంకు తరలించి విచారించారు. కోళ్లపారంలో ఉన్న సీసీ టీవీ ఫుటేజీ, పోస్టుమార్టం ప్రాథమిక నివేదిక ఆధారంగా హత్య అని తేల్చారు. నిందితులిద్దరిపై జోన్ పోలీస్ స్టేషన్లో పలు క్రిమినల్ కేసులు రౌడీ షీన్ ఉన్నట్లు. అమ్రేష్ నాయక్పై పోక్సో కేసు సైతం ఉన్నట్లు తేలింది. ఈ దశలో హత్య జరిగిన అనంతరం పోలీసుల విచారణ సందర్భంగా పారిపోయేందుకు ప్రయత్నించి అమ్రేష్ నాయక క్కు కారు ఢీకొని గాయాలపాలైనట్లు తెలుసుకున్నారు అమ్రేష్ నాయక్ చికిత్స పొంది వచ్చి అల్లా బరష్ తో కలిసి హత్య రోజుటి తమ దుస్తులు తీసుకునిపోయేందుకు బుధవారం కోళ్లఫారం వద్దకు వచ్చారు. ఈ దశలో నిఘా ఉంచిన పోలీసులు నిందితులిద్దరిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులు ఉపయోగించిన ఆయుధాలు చూపి, సీపీ ఫుటేజ్ దృశ్యాలు విడుదల లేసి, అరెస్ట్ చూపిన సీఐ, ఎస్ఐలు నిందితులను డోన్ కోర్టులో హాజరు పరుచనున్నట్లు తెలిపారు

# నందికొట్కూరు పట్టణంలో జనసేన పార్టీలోకి భారీ చేరికలు..!!

**నందికొట్కూరు ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** నందికొట్కూరు పట్టణంలో నియోజకవర్గ సమన్వయకర్త నల్లమల్ల.రవి కుమార్ యొక్క ఆధ్వర్యంలో కర్నూలు రోడ్ మార్కెట్ యార్డ్ నుండి భారీ బైకు ర్యాలీతో పటేల్ సెంటర్ వరకు వచ్చారు.అక్కడ జనసేన పార్టీ జెండా ఎగరవేశారు.అక్కడి నుండి బైకు ర్యాలీతో కే.జి.ఎన్ ఫంక్షన్ హాల్ వరకు బయలుదేరారు.కే.జీ.ఎం ఫంక్షన్ హాల్లో భారీ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు చింత.సురేష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆయన సమక్షంలో సివిల్ కాంట్రాక్టర్ ఎస్.వలి భాష మరియు అయన అనుచరులుతో కలిసి జనసేన పార్టీ కండువలు కప్పుకొని జనసేన పార్టీలోకి చేరడం జరిగింది.అనంతరం నందికొట్కూరు జనసేన పార్టీ సమన్వయకర్త నల్లమల్ల.రవి కుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత,డిప్యూటీ సీ.ఎం కొణిదెల.పవన్ కళ్యాణ్ ఎంతో కష్టపడి సామాన్య కార్యకర్తలను నాయకులుగా చేసిన ఘనత మన పవన్ కళ్యాణ్ అన్నారు.ఎందుకంటే జనసేన పార్టీ స్థాపించిన కొద్దికాలంలోనే పార్టీని ఒక్కరు పైకి తీసుకొచ్చారు అన్నారు.2024 ఎలక్షన్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉంటూ పంచాయతీరాజ్ శాఖలో ఎటువంటి అవినీతి లేకుండా పరిపాలన చేస్తున్నారు అని అన్నారు.అంతే కాకుండా సొంత నిధులతో కూడ గ్రామాలను దత్తత తీసుకొని రోడ్లను వేయించడం జరిగిందని అన్నారు.మన నియోజకవర్గంలో కొణిదెల గ్రామానికి కూడా ఆర్థిక సహాయము ఇచ్చారు.అంతే కాకుండా రైతులకు కూడా ఆర్థిక సహాయం అందించారు.కావున ప్రతి కార్యకర్త జనసేన పార్టీకి కష్టపడి పని చేయాలి అని పిలుపునిచ్చారు.ప్రతి



ఒక్కరూ జనసేన పార్టీ సభ్యత్వము తీసుకోవాలి అని అన్నారు.ఎందుకు అనగా కార్యకర్త మరణిస్తే వారి కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉండి వారికీ ఆర్థిక సహాయము అందిస్తుంది అని అన్నారు.అనంతరం కర్నూలు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు చింత.సురేష్ బాబు మాట్లాడుతూ జనసేన పార్టీ అంచలంచెలుగా ఎదుగుతున్నపార్టీ జనసేన పార్టీ అన్నారు.రాబోయే స్థానిక సంస్థలు,మున్సిపాలిటీ ఎన్నికలలో కూడా అత్యధిక మెజార్టీ తీసుకురావాలని పిలుపు ఇచ్చారు.ప్రతి ఒక్క కార్యకర్త జనసేన సభ్యత్వాలు తీసు కోవాలి అని పిలుపునిచ్చారు.సభ్యత్వం తీసుకున్న కార్యకర్త మరణిస్తే కుటుంబానికి జనసేన పార్టీ ఆర్థిక సహాయము అందజేస్తుందని అన్నారు.జనసేన పార్టీ కార్యకర్తకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని అన్నారు.ఎందుకు అనగా రబ్బర్ చెప్పులు వేసుకునే వారితో రాజకీయం చేయించిన చరిత్ర జనసేన పార్టీ నాయకుడు డిప్యూటీ సీ.ఎం పవన్ కళ్యాణ్ కు కలదు అని అన్నారు.ఎందుకంటే తన సొంత నిధులతో రోడ్లను వేయించడం జరిగింది.అనేకమైనటువంటి సామాజిక రంగాలను కూడా ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు.కావున మనమందరం కలిసి జనసేన పార్టీ కోసం కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు.జనసేన పార్టీ కార్యకర్తకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది.ఈ రోజు నందికొట్కూరు పట్టణంలో జనసేన పార్టీలోకి నాయకులు చేరడం అనేది ఒక శుభ సూచకం అని అన్నారు.రాబోయే రోజుల్లో మరింతగా కష్టపడి జనసేన పార్టీ కోసం పనిచేయాలి అని అన్నారు.కావున ప్రతి ఒక్క కార్యకర్త జనసేన సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు.సభ్యత్వ నమోదు చేసుకున్న కార్యకర్త మరణిస్తే వారి కుటుంబానికి పార్టీ ఆర్థిక సహాయం చేస్తుంది అని అన్నారు.అనంతరం జనసేన పార్టీ నాయకుడు ఎస్.వలి భాష మాట్లాడుతూ జనసేన పార్టీ అంటే ప్రతి కార్యకర్తకు ఇష్టమని,ఎందుకు అనగా పార్టీలో సమాన న్యాయం ఉంటుంది అన్నారు.అలాగే ప్రజలకు జనసేన అధినేత,డిప్యూటీ సీ.ఎం పవన్ కళ్యాణ్ చేసే ఆర్థిక సహాయ సహకారాలు ఎంతో బాగా ఉన్నావి.కావున నేను జనసేన పార్టీలోకి చేరడం జరిగింది అని అన్నారు.నేను కూడా జనసేన పార్టీ కోసం కష్టపడి పని చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో దాదాపు 500 మంది కార్యకర్తలు జనసేన పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన నాయకులు,వివిధ మండలాల నాయకులు,గ్రామాల నాయకులు,వీరమహిళలు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,నవీన్లకు వస్తున్న ప్రజాదారణ చూసి ఓర్వలేకే అసత్య ఆరోపణలు చేస్తున్న పాఠంశెట్టి సూర్యచంద్ర

### గండేపల్లి మండల కూటమి నాయకులు

**గండేపల్లి, ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా గండేపల్లి మండలం తాళ్లూరు శ్రీ సాయి రైస్ ఇండస్ట్రీస్ ఆవరణలో గండేపల్లి మండలం తెలుగుదేశం,జనసేన నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కందుల చిట్టిబాబు,రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి కోర్పు సాయి తేజ పుష్కర ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు,నాయకంపల్లి, మల్లేపల్లి,గండేపల్లి సొసైటీ చైర్మన్లు పాలకుర్తి ఆదినారాయణ,దిడ్డి చిన్న శ్రీను,కంటిపూడి సత్యనారాయణ, మురారి,ఉప్పలపాడు,తాళ్లూరు సర్పంచులు జాస్తి వసంత్,అడబాల రామాంజనేయులు,ఎస్ వీరబాబు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనసేన నాయకులు సింగులూరి రామ్ దీప్,గండేపల్లి, తాళ్లూరు గ్రామ టిడిపి అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ, కొండ్రు అప్పలరాజు మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గం 318 కోట్ల రూపాయలతో మా నాయకుడు జ్యోతుల నెహ్రూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేకనే ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పాఠంశెట్టి సూర్యచంద్ర అసత్య ఆరోపణలు చేస్తున్నారని సూర్యచంద్రపై ఫైరయ్యారు.మండలంలోని ప్రతి గ్రామంలోని జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను టిడిపి నాయకులు గ్రాంట్లుతో సహా వివరించారు.జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పాఠశాలకు మౌలిక వసతులు,పేద ఆడబిడ్డలకు పెళ్లికానుక రెండు కోట్ల రూపాయలు, 500 మందికి 80 లక్షల ఖర్చుపెట్టి మెగా డీఎస్సీ ఉచిత కోచింగ్ ఇప్పించి దాదాపు 30 మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు రావడానికి కృషి చేశారని జగ్గంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు,జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు ప్రజల్లో విపరీతమైన ప్రజా అభిమానం రావడంతో మొన్న జిల్లా టిడిపి అధ్యక్షుడిగా జ్యోతుల నవీన్ ప్రమాణ స్వీకార మహోత్సవం 20,000 మంది బైకులతో ర్యాలీగా రావడం,ఫిబ్రవరి 7, 8 ,9 తేదీల్లో ఇర్రిపాకలో జరిగిన శ్రీనివాస కళ్యాణం, సత్యదేవ కళ్యాణం, శివపార్వతుల కళ్యాణం లకు వేలాదిగా వచ్చి విజయవంతం చేయడం ఇవన్నీ చూసిన సూర్యచంద్ర డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నాడని దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో కురుకూరి చౌదరి,కంటిపూడి రామారావు, పాలచర్ల సత్యనారాయణ,పైన్నీ వెంకటేశ్వరరావు,బొండా శీను బాబు,ఎంపీటీసీ శివ గోవిందు, నక్కా వెంకటేష్,కట్టు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



# ముస్లీంల సంక్షేమానికి బడ్జెట్లో..రూ.6,090 కోట్లు కేటాయించడం హర్షణీయం

### తెలుగు యువత జిల్లా నాయకులు షేక్ వలి



**యర్రగొండపాలెం అఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** ముస్లీం, మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలుగు యువత జిల్లా నాయకులు షేక్ వలి ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 బడ్జెట్లో ముస్లీంల సంక్షేమానికి రూ.3,766 కోట్లు ఖర్చు చేయగా 2026-27 బడ్జెట్లో రూ. 6,090 కోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వక్స్ బోర్డును పునరుద్దరిం చడం జరిగిందని, ఇమామ్లకు రూ. 10వేలు, మౌజన్లకు రూ.5వేలు గౌరవ వేతనంగా ఇస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముస్లీం లకు పెద్దపీట వేస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ముస్లీంలకు మాయమాటలు చెప్పి మోసగించిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ముస్లీంలకు అన్నివిధాల మేలు జరుగుతుందని తెలిపారు.ముఖ్యంగా బడ్జెట్ లో సాగునీటి రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ రూ.18,224 కోట్లు కేటాయించడం శుభ పరిణామమని, వెలుగొండ ప్రాజెక్టు కలత్వరలోనే సాకారమవుతుందని అన్నారు.

**వైపాలెంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఎరిక్షన్ బాబు**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్ లా ప్రత్యేక చొరవతో యర్రగొండపాలెం నియోజకవర్గంలో చరిత్రలో మునుపెన్నడు జరగని అభివృద్ధిని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు చేస్తున్నారని అన్నారు.

# శరవేగంగా సిమెంట్ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం

**యర్రగొండపాలెం ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని జామియా మసీదు ఈద్గాలో ముస్లిం ఖబరస్తాన్ లో సీసీ రోడ్డు నిర్మించాలని ముస్లిం పెద్దలు,నాయకులు ఈనెల 14వ తేదీన ప్రజా దర్బార్ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుకు వినతిపత్రం అందజేశారు.దింతో ఎరిక్షన్ బాబు ఆదేశాలతో పంచాయతీ రాజ్ ఏఈ రవీంద్రరెడ్డి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. సీసీ రోడ్డుకి 10 లక్షల వ్యయం అవుతున్నట్లు చెప్పారు.టిడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు సీసీ రోడ్డు నిర్మాణం బాగా చేపట్టాలని ఆదేశించడంతో బుధవారం శరవేగంగా పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ జామియా మజీద్ ఈద్గా ప్రాంగణంలో ఉన్న ముస్లిం ఖబరస్తాన్ లో రోడ్డు సమస్యను ఎరిక్షన్ బాబు దృష్టికి తీసుకు వెళ్లిన వెంటనే స్పందించి శరవేగంగా రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించినందుకు ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# శ్రీ భట్టి విక్రమార్కేశ్వర స్వామి వారి త్రిశూల స్నాన మహోత్సవం





**ఆలమూరు, ఫిబ్రవరి 18(అఖండ భూమి న్యూస్):** దక్షిణ భారతదేశంలో నే ఏకైక ఆలయంగా ప్రసిద్ధి చెందిన ఆలమూరు శ్రీ భట్టి విక్రమార్కేశ్వర స్వామి వారి ఆలయం నందు దివ్య కళ్యాణోత్సవంలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు టిటిడి వార్షిక సత్కార పండిత బ్రహ్మశ్రీ కాళ్లకూరి సూరిపండు శివచర్య వారి సారధ్యంలో త్రిశూల స్నానం అత్యంత వైభవంగా నిర్వహించారు.బ్రహ్మ విష్ణు శివ లోకాలను సైతం పావనం చేయగల పవిత్రత విష్ణు కళ్యాణంలో చక్రవారికి, శివ కళ్యాణంలో త్రిశూల స్నానం కి మాత్రమే కలదని అలాంటి త్రిశూల స్నానం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి అనుగ్రహాని పొందారని ఆలయ ప్రధాన అర్చకులు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి నరేంద్ర కుమార్, కళ్యాణ బ్రహ్మ బ్రహ్మశ్రీ వెలవలపల్లి కృష్ణ చైతన్య శర్మ, అర్చకులు పెద్దపళ్ళ సీతారామ శాస్త్రి, మహిళ భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాచవరంలో గుడ్ ఫ్రైడే ఉపవాస దీక్షలు ప్రార్థనలు ప్రారంభం



**మాచవరం ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలోని పలుచర్చిల్లో బుధవారం గుడ్ ఫ్రైడే ఉపవాస ప్రార్థనలు దీక్షలు ప్రారంభించారు.భస్మ బుధవారం ప్రారంభం అయ్యాయని రోమన్ క్యాథలిక్ మిషన్ ఫాదర్ కిషోర్, ఏబిఎల్ సి పాస్టర్ రెవరెండ్ వై. ప్రభాకరావు అన్నారు. రోమన్ క్యాథలిక్ మిషన్ చర్చిలో మాలధారణ ధరించారు. ఈ సందర్భంగా ఫాదర్ కిషోర్ మాట్లాడుతూ విశ్వాస యాత్రలో ఉపవాసం లాగా ఉండాలని, ఉపవాసం వలన ఇతరుల ఆకలి తీర్చే విధంగా ఉండాలని ఆయన అన్నారు. ఉపవాస ప్రార్థనలు చర్చిలలో జరుగు సమయంలో ప్రతిరోజు క్రైస్తవులు ప్రార్థనకు వచ్చే విధంగా ఉండాలని పాస్టర్ వై ప్రభాకర్ రావు అన్నారు. బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ డాక్టర్ జీవిత ప్రకాష్ మాట్లాడుతూ బాప్టిస్ట్ అన్ని చర్చిల్లో ఉపవాస ప్రార్థనలు జరుగుతాయని ఆయన తెలిపారు. అన్ని చర్చిల్లో ప్రార్థనలు ఆయా పాస్టర్ల ఆధ్వర్యంలో నిర్వహిస్తారు.

# బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకండి. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి



**మాచవరం ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ వెంకట స్వామి అన్నారు. బుధవారం మాచవరం మండలం మల్లవోలు గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాలను పారిశుధ్య కార్మికులచే తొలగించారు. సందర్భంగా వెంకట స్వామి మాట్లాడుతూ ప్రజలు చెత్తాచెదారాలను నీ వద్దకు వచ్చే మా చెత్త బండిలో మాత్రమే వేయాలని రోడ్ల పైన వేయరాదని అలా వేయటం వలన అవి కుళ్లిపోయి దోమలు ప్రబలి అనారోగ్య పాలయ్యే అవకాశం ఉందని ఇది ప్రజలు గుర్తించి తడి పొడి చెత్తను వేరువేరుగా మా పారిశుధ్య కార్మికులకు అందజేయాలని ఆయన సూచించారు అలాగే గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని కూడా నిర్వహించామన్నారు.

# రైతులు 11 అంకెల విశిష్ట సంఖ్య కలిగి ఉండాలి ఏవో రామమ్మ



**మాచవరం ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** రైతులు 11 అంకెల విశిష్ట సంఖ్య తప్పనిసరిగా కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి కే రామమ్మ సూచించారు. బుధవారం మాచవరం మండలం మల్లవోలు కొత్త గణేష్ ని పాడు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో రైతులతో ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అయినా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ రాయితీలు అందించే వ్యవసాయ పనిముట్లు మట్టి పరీక్షలు ఇతర కేంద్ర పథకాలు వర్తించాలంటే రైతులు తప్పనిసరిగా ఈ విశిష్ట సంఖ్య కలిగి ఉండాలన్నారు రైతులు ఎన్ని సర్వే నెంబర్లు ఉన్న వాటన్నిటికీ ఒకే ఫార్మర్ ఐడిని జారీ చేయమన్నారు. రైతులు పట్టాదారు పాస్ పుస్తకం ఆధార్ కార్డు భూమి హక్కు పత్రం ఆధార్ నెంబర్కు అనుసంధానమైన ఫోన్ నెంబర్ను తీసుకొని మీకు దగ్గరలోని రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సహాయకులు కలవాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు రైతులుపాల్గొన్నారు

# కనిపించిన నెలవంక, రంజాన్ మాసం ప్రారంభం ముస్తాబైన మసీదులు



**మాచవరం ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసం ప్రారంభమైంది. బుధవారం నెలవంక కనిపించగా, గురువారం వారం నుంచి ఉపవాసాలు ప్రారంభంకానున్నాయి. నెలరోజుల అనంతరం షవ్వాల్ నెలవంక కనిపిస్తే రంజాన్ పండుగ జరుపుకుంటారు. ఈ మాసంలోనే దివ్య ఖురాన్ అవతరించిందని ముస్లింల విశ్వాసం. ఖురాన్లోని 30 అధ్యయాలు ఈ మాసంలోనే పూర్తి చేస్తారు. దీనినే తరావీహ్ నమాజ్ అంటారు. తరావీహ్ నమాజ్ కోసం మసీదుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నెలరోజులపాటు ఉపవాస దీక్షలు రంజాన్ మాసంలో ముస్లింలు 30 రోజులపాటు ఉపవాస దీక్షలు పాటిస్తారు. దైనిక పనులు చేస్తూ కఠోర ఉపవాసం (రోజా) చేస్తూ అల్లాహ్ ను స్మరిస్తారు. నిరుపేదలు పడే ఆకలి బాధ ఎలా ఉంటుందో ఉపవాసాల మూలంగా అనుభవంలోకి వస్తుంది. ఉపవాసం అంటే కేవలం నీరు, ఆహారం తీసుకోవడమే కాదు. అన్ని రకాల చెడు కార్యాలు, అన్యాయం, అధర్మం, కామ కోరికలు మనసులోకి రానివ్వకుండా పాపక్రియల నుంచి దూరంగా ఉంటూ అల్లాహ్ స్మరణ చేస్తూ తనకు తాను అంతర్గతంగా ఆత్మ ప్రక్షాళన చేసుకోవడం. రంజాన్ ఉపవాస దీక్షలో సహరీ, ఇఫ్తార్ ముఖ్యమైనవి. తెల్లవారుజామునే నిర్దేశిత సమయంలో అన్న పానీయాలు తీసుకోవాలి. దీనినే సహరీ అంటారు. ప్రతి రోజు కొన్ని నిమిషాల తేడాతో సూర్యాస్తమయం లో ఉపవాస దీక్ష విరమించడమే ఇఫ్తార్. తెల్లవారుజామున ఉపవాస దీక్షా సమయం ప్రారంభమైన నాటి నుంచి సాయంత్రం వరకు ఎలాంటి ఆహార పానీయాలు తీసుకోరాదు. నోటిలో ఊరే లాలాజలం కూడా మింగకుండా ముస్లింలు కఠోర ఉపవాస దీక్ష పాటిస్తారు.

## నాతవరంలో సీఎం రమేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన బిజెపి మండల అధ్యక్షులు సబి కుమార్ స్వామి



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మరియు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ జన్మదిన వేడుకలు నాతవరం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సబి కుమారస్వామి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు మండలంలో గల బిజెపి నాయకులతో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పాలు రొట్టెలు పంపిణీ చేసి అనంతరం సీఎం రమేష్ జన్మదిన వేడుకలు గురించి ప్రజలకు వివరించారు అనంతరం వివిధ గ్రామపంచాయతీలో సీఎం జన్మదిన వేడుకలు నిర్వహించి ఆయన గురించి కొనియాడారు ఈ కార్యక్రమంలో మురళి అన్నం రెడ్డి శ్రీరామమూర్తి బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నడింపల్లిలో మహిళపై కత్తితో దాడి

### నిందితుడిని కఠినంగా శిక్షించాలని రజక సంఘ సోదరుల డిమాండ్.







**(రేపల్లె నియోజకవర్గ ఇంచార్జ్: సిహెచ్ రాంబాబు.చెరుకుపల్లి ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని నిన్న నడింపల్లి గ్రామంలో చందోలు సామ్రాజ్యం అని రజక మహిళపై నిర్దాక్షిణ్యంగా కత్తితో దాడి చేసిన వాక సత్యనారాయణ పై చట్టప్రకారం వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాలని చెరుకుపల్లి పోలీస్ శాఖ వారిని చెరుకుపల్లి మండల రజక సోదరులు తరపున డిమాండ్ చేస్తున్నాము. తన అక్క కూతురు పట్ల అనుచితంగా అసభ్యంగా ప్రవర్తించినవెందుకని ప్రశ్నించగా చాకలి దానివి బట్టలుతుకునేదానివి నువ్వు నన్ను అడిగే మాత్రపదానివా అవసరమైతే ఏదైనా చేస్తాను అంటూ సామ్రాజ్యంపై కత్తి తీసుకొని మెడ నరక పోగా సామ్రాజ్యం తన ఎడమ చేయి అడ్డుపెట్టడంతో చేతికి నాలుగు వేళ్ళు తెగి తీవ్రంగా రక్త గాయాలయ్యాయి. అంతేకాకుండా నిందితుడు సత్యం నారాయణ సామ్రాజ్యం పట్ల నువ్వు బట్టలుతుక్కునే చాకలి దానివి నువ్వేం చేస్తావు నువ్వు ఏమి చేస్తావు ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో, నీకు చేతమైంది చేసుకో అంటూ దుర్భాషలాడాడు. నిందితుడు వాకా సత్యనారాయణ పట్ల గతంలో కూడా మహిళను బెదిరించాడని ఫిర్యాదులు ఉన్నాయని గ్రామంలో వినికిడి ఎంతటి అహంకారపూరితంగా ఒక మహిళ పట్ల అనుచితంగా కత్తితో దాడి చేసిన వాకా సత్యనారాయణ పై వెంటనే చట్టప్రకారం క్రిమినల్ కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా చెరుకుపల్లి మండలం రజక సోదరులుగా ప్రభుత్వ ఉన్నత స్థాయి పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నాము. మునుమును అతను మరో ఆడపిల్ల పట్ల ఈ విధంగా ప్రవర్తించకుండా మరియు నిందితుడు నుండి బాధితురాలు కు ప్రాణహాని ఏర్పడటంతో చెరుకుపల్లి పోలీసు వారి నుండి రక్షణ కూడా కల్పించాలని ఉన్నతాధికారులకు మనవి చేస్తున్నాము.

## నేడు శంఖవరంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ వేదిక



**శంఖవరం ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** శంఖవరం మండలంలోని 14 పంచాయతీల్లోనూ 2024 నుండి 2025 సంవత్సరంలో 15కోట్ల 67లక్షల 18వేల 883 రూపాయిలతో చేపట్టిన 858 పనులపై సామాజిక తనిఖీ వేదికను నేడు (గురువారం) నిర్వహించనున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ కిశోర్, ఏపిఓ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... వజ్రకూటంలో చేపట్టిన 12 పనులకు గానూ 15లక్షల 67 వేల443 రూపాయిలకు, కత్తిపూడిలో 111 పనులకు 90లక్షల 26వేల 418 రూపాయిలకు, మండపంలో 43 పనులకు గానూ 1కోటి 3లక్షల 77 వేల 570 రూపాయిలకు, శంఖవరంలో 77 పనులకు 1కోటి 77 లక్షల 40వేల 716 రూపాయిలకు, సీతయ్యమ్మపేటలో 60 పనులకు 63లక్షల 9వేల 339 రూపాయిలకు, అన్నవరంలో 48 పనులకు 31లక్షల 74వేల 561 రూపాయిలకు, ఎస్ జగ్గంపేటలో 48 పనులకు 32లక్షల 198 రూపాయిలకు, అచ్చంపేటలో 71 పనులకు 52లక్షల 13వేల 390 రూపాయిలకు, జి కొత్తపల్లిలో 48 పనులకు 66లక్షల 15వేల 613 రూపాయిలకు, నెల్లిపూడిలో 63 పనులకు 99లక్షల 76 వేల 90 రూపాయిలకు, గౌరంపేటలో 61 పనులకు 1కోటి 7లక్షల 87వేల 655 రూపాయిలకు, కొంతంగిలో 79 పనులకు 1కోటి 2లక్షల 63వేల 92 రూపాయిలకు, వేళంగిలో 84 పనులకు 5కోట్ల 85లక్షల 52వేల 398 రూపాయిలకు, పెదమల్లాపురంలో 53 పనులకు 39లక్షల 14వేల 400 రూపాయిలకు ఖర్చు చేయడం జరిగిందన్నారు. వీటిపై సామాజిక బృంధం ఆయా గ్రామాల్లో క్షేత్రస్థాయిలో నిర్వహించిన తనిఖీలు, గ్రామసభల ద్వారా సేకరించిన వివరాలతో నేడు జరుగనున్న సామాజిక తనిఖీ వేదికలో పనుల పారదర్శకతను వెల్లడిస్తారని అధికారులు వెల్లడించారు.

# తిరుమాలి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించండి మహా ప్రభో

### మండల సర్వ సభ్య సమావేశంలో సర్పంచ్ సూతి వీరకృష్ణ ప్రసాద్



**ఏలేశ్వరం, ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని మండల సర్వసభ్య సమావేశంలో తిరుమాలి సర్పంచ్ సూతి వీర కృష్ణ ప్రసాద్ కోరారు.ఈ సందర్భంగా సూతి వీరకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ తిరుమాలి గ్రామం నుండి నిత్యం అనేక మంది విద్యార్థులు,ఉద్యోగులు ఇతర ప్రాంతాలకు వెళ్తుంటారు.గ్రామానికి చెందిన సుమారు 20 మంది విద్యార్థులు ఇంటర్ చదువుతున్న వారు,ఇంజనీరింగ్ చదువుతున్న వారు రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే సత్యప్రభ ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసికెళ్లి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.బస్సు సౌకర్యం సరిగ్గా లేకపోవడం వల్ల మహిళలు, విద్యార్థులు పడుతున్న ఈ కష్టాలను దృష్టిలో ఉంచుకుని, వెంటనే బస్సు సర్వీస్ ఏర్పాటు చేయాలని సర్పంచ్ సూతి వీర కృష్ణ ప్రసాద్ కోరారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

## రైస్ మిల్లుకు వెళ్తున్న రూ.10.80 లక్షల విలువైన 30 టన్నుల రేషన్ బియ్యం లారీ పట్టివేత.



**ఆలమూరు, ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న సమాచారం రావడంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడ వద్ద ఆలమూరు ఎస్సై జి నరేష్ పట్టుకున్నారు. 30 టన్నుల బియ్యాన్ని లారీలో తరలిస్తున్నారు. వాటిని పట్టుకుని ఆరా తీయగా రేషన్ బియ్యంగా వెల్లడయింది.విజయవాడ సమీపం నుంచి ఈ బియ్యాన్ని తీసుకొస్తున్నారు.ఈ బియ్యం విలువ సుమారు రూ. 10.80 లక్షలు ఉంటుంది. దీనిపై ఎస్ఐ నరేష్ బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. లారీ డ్రైవర్ ఆకుల శివకృష్ణ మణికంఠ ను అరెస్టు చేశారు.కాకినాడకు చెందిన కె.చంద్రశేఖర్‌కు చెందిన లారీ గా గుర్తించారు. అయితే ఈ బియ్యం కాకినాడ వెళుతున్నట్లు వారు చెబుతున్నారు. కాని కోస్తా జిల్లాలోనే రేషన్ బియ్యం కొనుగోలు కేంద్రంగా ఉన్న ఆలమూరు మండలం మోదుకూరు రైస్ మిల్లులకు ఈ బియ్యం వస్తున్నట్లు సమాచారం.ఈ బియ్యాన్ని మండపేట మండలం వేములపల్లి గొడౌన్ లో దిగుమతి చేసి లారీని ఆలమూరు పోలీసు స్టేషన్ కు తరలిస్తామని మండల సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు.

## ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి న. సీఐ.జయన్న



**పత్తికొండ ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండ కర్నూల్ సుస్వాగతం బోర్డు వద్ద అధిక జనాభాతో ప్రయాణి స్తున్న ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ బుధ వారం పత్తికొండ సిఐ జయన్న నిర్వహిం చడం జరిగింది.డ్రైవర్లు ట్రాఫిక్ నియ మాలను తప్పనిసరిగా పాటించాలి, అ నుమతించిన సంఖ్యకు మించి ప్రయా ణికులను ఎక్కించకూడదు,వాహనం నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి మరియు రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు ఇవ్వడమైనది.అలాగే సైబర్ క్రైమ్ మరియు మహిళలపై జరిగే నేరా ల గురించి అవగాహన కల్పించబడింది. అనుమానాస్పద కాల్స్,మెసేజ్‌లు, ఆన్ లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండా లని,అత్యవసర పరిస్థితుల్లో 1930 సైబ ర్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని వివరిం చడమైనది.ఈ కార్యక్రమంలో ఆటో డ్రై వర్లు ప్రయాణికులు పోలీస్ సిబ్బంది త దితరులు పాల్గొన్నారు

## భూపాలపట్నంలో వైభవంగా శ్రీ రామలింగేశ్వర స్వామి వారి త్రిశూల స్నానం



**కిర్లంపూడి, ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కిర్లంపూడి మండలం భూపాలపట్నం గ్రామంలో వేంచేసియున్న శ్రీ పర్వతవర్ధనీ సమేత పంచాయతన రామలింగేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి.ఈ ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజైన బుధవారం ఆఖరి ఘట్టంగా త్రిశూల స్నానం కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.స్థానిక జలాశయం వద్ద అర్చకులు వేదమంత్రాల మధ్య త్రిశూలానికి పవిత్ర స్నానమాచరింపజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు,మండల పార్టీ టీడీపి అధ్యక్షులు,భూపాలపట్నం గ్రామ సర్పంచ్ వీరంరెడ్డి కాశీబాబుతో పాటు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి త్రిశూల స్నానమాచరించి,స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

## ఈ నేల 25న వెలుగొండను సందర్శించనున్న సీఎం






**యర్రగొండపాలెం ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** దోర్నాల మండలంలో ఈనెల 25వ తేదీన ముఖ్యమంత్రి పర్యటన ఖరారైనట్లు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు వెల్లడించారు. బుధవారం ఆయన అధికారులతో కలిసి మండలంలోని కొత్తూరు, గంటవానిపల్లి గ్రామాల్లో పర్యటించి ప్రాజెక్టు ఫీడర్, కెనాల్, ముఖ్యమంత్రి హెలిప్యాడ్, సభా ప్రాంగణ స్థలాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. సీఎం పర్యటన కన్వాయ్ వెళ్లే గ్రామాల్లో రోడ్లు, విద్యుత్ లైన్లు చెట్లు సీఎం కాన్వాయ్ కి అడ్డంకు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఫీడర్ కెనాల్ వద్ద ముఖ్యమంత్రి భద్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు వివరించారు. ఈ పర్యటనపై మరోసారి జిల్లా ఎస్పీతో తాను పరిశీలిస్తానని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెదేపా ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, ఇన్చార్జి సబ్ కలెక్టర్ శివరామి రెడ్డి, వెలిగొండ ప్రాజెక్టు ఎస్సీ అబూద్ అలీ, పంచాయతీరాజ్ ఈఈ సుబ్బారెడ్డి, డీఎస్పీ నాగరాజు, మండలంలోని రెవెన్యూ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, వెలుగొండ ప్రాజెక్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు ను సస్యశ్యామలం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

నిర్వాసితులకు చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల...






**భువనగిరి ఫిబ్రవరి 18.(అఖండభూమి న్యూస్):** ఆలేరు నియోజకవర్గానికి సాగు, త్రాగు నీరు అందించే గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం కోసం ప్రజా ప్రభుత్వం కృతనిచ్చేయంతో ఉందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం నాడు భూములు కోల్పోయిన రైతులకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ భాస్కరరావులతో కలిసి నష్టపరిహారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 412 మంది రైతులకు ఎకరానికి 24 లక్షల 50 వేల చొప్పున 87 ఎకరాలకు 22 కోట్ల 80 లక్షల 58 వేల రూపాయలను గంధమల్ల బండ్ పోర్షన్ చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. గంధమల్ల రిజర్వాయర్ కోసం రైతులు భూములు ఇవ్వడం వలన ఎనిమిది మండలాలలో50 వేల ఎకరాలకు నీరు అందుతుందని అన్నారు. భూములు కోల్పోయిన రైతులు బాధపడకుండా ఉండేందుకు రిజర్వాయర్ నిర్మించిన అనంతరం ఉపాధి కోసం, వారి కుటుంబాలకు మాత్రమే ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చారు. భూసేకరణ విషయంలో రైతుకు ఇంత పెద్ద మొత్తాన్ని ఇప్పించిన ఘనత కలెక్టర్, అదనపు కలెక్టర్ లదే నని అన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లడుతూ గంధమల్ల రిజర్వాయర్ కోసం భూములు ఇచ్చిన రైతుల కోసం చెక్ లను పంపిణి చేయడం జరిగిందని చెప్పారు, ఈ పరిహారంతో రైతులకు ఆర్థిక భరోసా కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, ఇరిగేషన్ యస్ ఈ రవీందర్, ఈ ఈ రఘునాథ్, ప్రత్యేక అదనపు కలెక్టర్ జయశ్రీ, తుర్కపల్లి తహసిల్దార్ జలకుమారి, వివిధ శాఖల అధికారులు, నిర్వహసితులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అరుంధతి జన్మదిన వేడుకలు



**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 18. (అఖండభూమి న్యూస్):** ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య అనిత దంపతుల ప్రథమ పుత్రిక అరుంధతి పుట్టిన రోజు సందర్భంగా బుధవారం నాడు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనం అందజేసి, ఆలయ అధికారులు లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా బీర్ల స్వగృహంలో కేక్ కట్ చేసి, ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.

# ఉపవాస దీక్షాపరులకు పవిత్ర రంజాన్ మాస ప్రారంభ శుభాకాంక్షలు: ప్రత్తిపాటి

ప్రతి ముస్లింకు అంతులేని శాంతి, ఆనందం, ఆరోగ్యం అల్లా అందించాలి.

ముస్లింల కుటుంబాల్లో దయ, కరుణ. సహనం, ప్రేమ దీపాలు వెలగాలి.



**చిలకలూరిపేట ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** ముస్లింలకు అత్యంత పవిత్రమైన మాసం రంజాన్. ఈ మాసం యొక్క ఉపవాస దీక్షలు నేటి నుంచి ప్రారంభం అవుతున్నందున అత్యంత నియమనిష్టలతో ఉపవాస దీక్షలు చేపట్టే ముస్లిం సోదర, సోదరీమణులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. ఈ రంజాన్ పవిత్ర మాసం ప్రతి ముస్లిం కుటుంబంలో దయ, కరుణ, సహనం, ప్రేమ అనే దీపాలను వెలిగించాలని, ప్రతి ముస్లింకు అంతులేని శాంతి. ఆనందం, ఆరోగ్యం అందించాలని అల్లాహ్ ను వేడుకుంటున్నాను. రంజాన్ ఉపవాస దీక్షలు 31 ఏళ్ల తర్వాత ఫిబ్రవరిలో ప్రారంభం కానుండటం విశేషమనే చెప్పాలి. 1995లో ఫిబ్రవరి 1న రంజాన్ మాసం ప్రారంభమైంది. మరలా ఇన్నేళ్ల తర్వాత 2026 ఫిబ్రవరిలో నేటి (19వ తేదీ) నుంచి రంజాన్ దీక్షలు ప్రారంభం కానున్నాయి. నెలవంక దర్శనం తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలు రంజాన్ ఉపవాస దీక్షలకు సిద్ధమవుతారు. ముస్లిం మత విశ్వాసాల ప్రకారం రంజాన్ మాసంలో విధిగా ఉపవాస దీక్షలు పాటించాలి. ఈ దీక్షా సమయంలో సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు వారు పచ్చి మంచినీరు కూడా తీసుకోకుండా, ఎంతో కఠినంగా దీక్షను ఆచరిస్తారు. ఉపవాస ప్రారంభానికి ముందు తెల్లవారుజామున తీసుకునే ఆహారాన్ని సెహ్రీ అని, సూర్యాస్తమయం తర్వాత భుజించే ఆహారాన్ని ఇఫ్తార్ గా పరిగణిస్తారు. ఇస్లాం ధర్మం ప్రకారం ఉపవాసం ఉండాలనే నిబంధన ఉన్నప్పటికీ అనారోగ్య సమస్యలతో బాధపడేవారికి ఇందులో మినహాయింపు ఉంది.

**దాన ధర్మాలకు పెట్టింది పేరు రంజాన్ మాసం..**

రంజాన్ పుణ్య మాసం దాన ధర్మాలకు పెట్టింది పేరనే చెప్పాలి. ముస్లింలు తమ సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు దానమివ్వాలనే నిబంధన ఇస్లాంలో ఉంది. దీన్నే జకాత్ అంటారు. ఈ పవిత్ర మాసంలో ముస్లింలు ఖురాన్ పఠనానికి, సామూహిక ప్రార్థనలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. నెలరోజుల ఉపవాస దీక్ష అనంతరం జరుపుకునే 'ఈద్ ఉల్ ఫితర్' పండుగనే రంజాన్ గా ఘనంగా, మిక్కిలి సంతోషంతో జరుపుకుంటారు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలియచేశారు.

# చెముడులంక అప్రోచ్ రోడ్డుకు రూ.30 లక్షలు, "సెల్ఫీ ఛాలెంజ్" సాధించిన ఎమ్మెల్యే బండారు



**ఆలమూరు, ఫిబ్రవరి 18(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం లంక గ్రామాలకు ఎంతో ప్రయోజనకరమైన చెముడులంక వంతెన అప్రోచ్ రోడ్డుకు రూ.30 లక్షలు మంజూరయ్యాయి. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఈ నిధులను మంజూరు చేయించారు.ఏటిగట్టు అవతల ఉన్న బడుగువానిలంక గ్రామ ప్రజలతో పాటు, చెముడులంక, మడికి, పొట్టిలంక తదితర గ్రామాల రైతులకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. కేవలం వంతెన అప్రోచ్ రోడ్డు మాత్రమే కాకుండా ఆ వంతెన నుంచి బడుగువానిలంక సిమెంట్ రోడ్డు వరకు సుమారు 350 మీటర్ల బీటీ(తారు) రోడ్డును నిర్మించనున్నారు.ఈ వంతెన నిర్మాణానికి లంక గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్ల నుంచి ఎదురు చూశారు. చివరికి గోదావరి డెల్టా ఆధునీకరణలో భాగంగా ఈ వంతెన నిర్మాణం బండారు సత్యానందరావు ఎమ్మెల్యే ఉండగా నిర్మించారు. 2014 ఫిబ్రవరి 17న ప్రారంభోత్సవం జరిగింది. అయితే అప్పటినుంచి ఇప్పటి వరకూ అప్రోచ్ రోడ్డుకు నోచుకోలేదు. దీంతో చిన్నపాటి వర్షం వచ్చినా వెళ్ళడానికి భయపడాల్సిన పరిస్థితి వచ్చింది. నడిచి వెళ్ళడానికి కూడా వీలు లేకుండా పెద్ద పెద్ద గోతులతో అధ్వానంగా ఉంది. గత ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ వినూత్నంగా ఏర్పాటు చేసిన "సెల్ఫీ ఛాలెంజ్" కార్యక్రమం లో భాగంగా ఈ అప్రోచ్ రోడ్డు వద్ద బండారు సత్యానందరావు సెల్ఫీ ఫోటో దిగి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చి ఇన్ని నెలలు గడుస్తున్నా ఇంకా ఈ అప్రోచ్ రోడ్డు నిర్మించలేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానికంగా విమర్శలు కూడా చేస్తున్నారు. అయితే కేవలం ఆ వంతెన వద్ద అప్రోచ్ రోడ్డు ఒక పనే కాకుండా మొత్తం ఏటి గట్టు,ర్యాంపు లకు బీటీ రోడ్ వేయాలని పట్టుదలతో ఎమ్మెల్యే బండారు ఈ మొత్తం నిధులను మంజూరు చేయించారు. దీంతో లంక గ్రామాల ప్రజలు, రైతులు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఈనెల 23 నుండి అంగన్వాడీల రిలే నిరాహార దీక్షలు

ఐసిడిఎస్.సిడిపిఓ.లలితమ్మకు వినతి పత్రం అందించిన. సిఐటియునాయకు లు



**పత్తికొండ ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 23 నుండి 27వ తారీకు వరకు అంగన్వాడీల సమస్యలపై పత్తి కొండ పట్టణంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరుగుతుందని సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర పేర్కొ న్నారు.బుధవారం పత్తికొండ పట్టణంలో ని స్థానిక సిడిపిఓ లలితకు సిఐటియు అంగన్వాడి వర్కర్ అండ్ హెల్పర్ యూ నియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు చిట్టెమ్మ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలు గత ప్రభుత్వంలో కూడా 42 రోజులు రిలే దీక్షలు చేపట్టిన ప్రభు త్వం కనికరించలేదని అప్పుడున్న ప్రతి పక్షం తెలుగుదేశం పార్టీ నాయకులు ఎ మ్మెల్యేలు మంత్రులు అత్యధిక సంఖ్య లో సిఐటియు అంగన్వాడీ వర్కర్ అం డ్ హెల్పర్స్ కు పెద్ద ఎత్తున మద్దతు తె లపడం జరిగిందని టిడిపి ప్రభుత్వం ఏ ర్పడే రెండు సంవత్సరాలు పూర్తి చేసు కున్న సమయంలో కూడా నేటి వరకు అంగన్వాడీల సమస్యలను తెలుగుదే శం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమం త్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర బడ్జెట్లో వారికి నిధులు కేటాయించకపోవడం వి ద్దూరంగా ఉందన్నారు.ఈనెల 23 నుం డి 27 వరకు రిలే దీక్షలకు సిఐటియు అంగన్వాడీ వర్కర్ అండ్ హెల్పర్స పూ నుకోవడం జరుగుతుందని జిల్లా కేంద్రం లో కూడా రెండు రోజులు ఈ దీక్షలు కొ నసాగుతాయని అనంతరం ప్రభుత్వం దిగరాకుంటే రాష్ట్రవ్యాప్తంగా కూడా ని రవధిక సమ్మెలో ఉద్ధృతం చేస్తామని ఆ యన అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐ టియు మండల అధ్యక్షులు గోపాల్ బు రుజుల మండల అధ్యక్షులు రాముడు సిఐటియు టైలర్ అసోసియేషన్ నాయ కులు డి అలిపిర రాజుల కరప అంగన వాడి మండల నాయకురాలు సావిత్రి అంగన్వాడి ఆయాల నాయకురాలు అంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ కార్యక్రమానికి హాజరైన డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి




**పరిగి. ఫిబ్రవరి 18. అఖండ భూమి న్యూస్ :** పరిగి పట్టణంలోని శారద గార్డెన్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్ పదవి విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి విజయ్ కుమార్ అందించిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఆయన చూపిన అంకితభావం ఇతర ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. సేవాభావంతో విద్యార్థులను తీర్చిదిద్దుతూ విద్యా ప్రమాణాల పెంపుదలకు కృషి చేసిన ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. పదవి విరమణ అనంతరం కూడా సమాజ సేవలో కొనసాగాలని, యువతకు మార్గదర్శకత్వం వహించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయ్ కుమార్‌కు ఘన సన్మానం చేశారు.

## 37 మందికి ఇందిరమ్మ గృహ ప్రొసీడింగ్స్ 13 మందికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ







**మహబూబ్ నగర్. ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** దేవరకద్ర నియోజకవర్గ ప్రజలకు సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం భూత్పూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 37 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు గృహ నిర్మాణ ప్రొసీడింగ్స్‌ను ఆయన అందజేశారు. అదేవిధంగా 13 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి నివాస సౌకర్యం కల్పించడం లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించేందుకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయుక్తంగా మారుతున్నాయని పేర్కొన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకుని కుటుంబ అభివృద్ధికి ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం భూత్పూర్ మున్సిపాలిటీ 10వ వార్డులో నిర్మించిన కళావతమ్మ ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## 6వ వార్డు నూతన కౌన్సిలర్ ను సన్మానించిన ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు



**బెల్లంపల్లి ఫిబ్రవరి 18 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పురపాలక సంఘం మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన బీ ఆర్ ఎస్ అభ్యర్థి సల్ల కృష్ణవేణి (రజిత)వార్డు కౌన్సిలర్ గా బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన సల్ల కృష్ణవేణి(రజిత) కు ప్రత్యేకమైన శు భాకాంక్షలు,తెలిపిన ప్రజా స్వామ్య హక్కుల పరిరక్షణ ఎస్ హక్కుల సంస్థ ఓపిడీఆర్ రాష్ట్ర కమిటీ సభ్యులు సంబాల మహేందర్ శుభాకాంక్షలు తెలుపుతూ.. మీరు రాజకీయలకతీతంగా ప్రభుత్వ సహాయ సహకారాలతో ఆరవ వార్డు ను అభివృద్ధికి మీ పాలకవర్గం సహకరించాలని అలాగే ఆరవ వార్డు అభివృద్ధిలో మీయొక్క పాత్ర అద్భుతంగా ఉండాలని కోరుకుంటు మర్యాదపూర్వకంగా సన్మానించడం జరిగినది...

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మిత్రులు



**రామన్నపేట ఫిబ్రవరి 18. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట ప్రభుత్వ పాఠశాలలో 2006, 07 సంవత్సరంలో పదవ తరగతి చదివిన శివప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న మిత్రులు తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించి, స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచారు. అసలు ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ స్నేహితుని కుటుంబానికి నిరంతరం అండదండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా సమస్యలను పరిష్కరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు



**రాజపేట ఫిబ్రవరి 18. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని మల్ల గూడెంకు 25 కే.వి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేసిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్లా ఐలయ్యకు గ్రామ ప్రజల తరఫున సర్పంచ్ జన్నపల్లి బాలరాజు రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్ లో ఓల్టేజి సమస్యతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే సానుకూలంగా స్పందించి, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసిన ఎమ్మెల్యేకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రెడ్డబోయిన కవిత రాజు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు నీల కనకమ్మ రాములు, గొడుగు బ్రహ్మయ్య, నీల జహంగీర్, గొడుగు కల్పన, కనకయ్య, బోయిని నాగరాజు, మాజీ సర్పంచ్ గొడుగు రాజు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ లక్ష్మారెడ్డి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....